*Issued on 19—11—1956*

# THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

## DEBATES

# OFFICIAL REPORT

*MONDAY, 5th DECEMBER, 1955.*

VOLUME XII — No. 4.

CONTENTS


| | | Pages. |
|---|---|---|
| I. | Questions and Answers ... | 375 — 416 |
| II. | Adjournment motions :— | |
| | (1) Retrenchment of 500 elementary school teachers in Srikakulam district (disallowed). | |
| | (2) Remarks of the Andhra Public Service Commission on the performance of the candidates sat for the A.P.S.C. Examination (disallowed). | |
| III. | Motion under Rule 11 of the Assembly rules ... | 416 |
| IV. | Felicitation to the Chief Minister on the conferment of Doctor of Literature on him by the Andhra University ... | 416 |
| V. | Government Bills :— | |
| | (1) The Madras Estates Land (Andhra Amendment) Bill, 1955 ... | 416 — 501 |
| | (2) The Madras Village Panchayats (Andhra Second Amendment) Bill, 1955 ... | 501 — 507 |


PRINTED BY DALTON & COMPANY, KURNOOL
FOR THE SUPERINTENDENT, GOVERNMENT PRESS,
ANDHRA STATE, KURNOOL.

1956

# THE ANDHRA LEGISLATIVE ASSEMBLY.

*Monday, 5th December* 1955.

The House met in the Assembly Hall, Kurnool, at eleven of the clock. MR. SPEAKER: (THE HON. SRI R. Lakshmi Narasimha Dora) in the Chair.

*Grant of pattas to ryots of lands covered by wells in porambokes.*

140-B.

* 365-A. Q.—SRI R. B. RAMAKRISHNA RAJU:—Will the Hon. the Minister for Revenue be pleased to state the stage at which the question relating to the grant of pattas to ryots of lands covered by wells in porambokes in Chittoor and other districts stands?

THE HON. SRI K. CHANDRAMOULI :—The matter is under the consideration of the Government and orders are likely to issue very soon.

SRI S. RANGANATHA MUDALIAR :—It is nearly a year this question was mooted. How long will it take to decide Sir?

THE HON. SRI K. CHANDRAMOULI :—I have already answered the question Sir.

SRI S. RANGANATHA MUDALIAR: Will the Government promise that in the meantime possession of the ryots in the lands will not be interfered with?

THE HON. SRI K. CHANDRAMOULI :—When I say that orders will be issued very early it is only not to cause inconvenience to the ryots. If there are any inconveniences, the specific instances may be brought to the notice of the Government.

[5th December 1955

Sri G. YELLAMANDA REDDI :—అధ్యక్షా, ఎస్టేటు గ్రామాలలో వున్న పొరంబోకు బావులవిషయములో యిది రాష్ట్రవ్యాప్తముగా వున్నటువంటి సమస్య మొత్తముమీద ప్రభుత్వముయొక్క పాలసీనిబట్టి, యీపట్టాలు యివ్వడము రాష్ట్రవ్యాప్తముగా యివ్వాలని నిర్ణయించిందా, లేకపోతే ఒక్క చిత్తూరు జిల్లామట్టుకే యివ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఇంకా యేమీ నిర్ణయము చేయలేదు.

*Fixing up of the sugarcane price.*

140-A.

*366-B. Q.— SRI V. VISWESWARA RAO :—Will the Hon. the Chief Minister be pleased to state :

(a) whether the Government had sent the opinion of the Government to the Centre in fixing the sugarcane price for 1956-57 1957-58 ;

(b) If so, the price suggested by the Government ; and

(c) If the answer is in the affirmative, whether the Government consulted the Sugarcane Advisory Committee Andhra while sending its opinion ?

THE HON. DR. B. GOPALA REDDI :—

(a) The Government have recently sent their recommendations to the Union Government for fixing the sugarcane price for the crushing season of 1956-57 only, and not for 1957-58 also.

(b) Rs. 1-7-0 and 1-5-0 per maund for gate deliveries and rail heads respectively.

(c) The question of consultation with the Advisory Committee arises only when prices are fixed by the State Government under section 12 of the Madras Sugar Factories Control Act.

5th December 1955]

SRI V. VISWESWARA RAO :—అధ్యక్షా, sugarcane priceను నిర్ణయించే సందర్భములో మణుగు ఒకటింటికి రు. 1-7-0, 1-5-0 ప్రకారము నిర్ణయించామని మంత్రిగారు చెబుతున్నారు. అయితే, యిది రు. 1-7-0 ల ప్రకారము యిదివరకే నిర్ణయించినప్పటికీగూడా, సిస్మాఫార్ములా అనేపేరుతో రైతులకు యివ్వవలసినడబ్బు మిల్లుయజమానులు చాలావరకు యివ్వవలసిఉంటుందని యిదివరకే మంత్రిగారిదృష్టికి తెచ్చాము.

తరువాత రైతులందరు రు. 1-10-0 ప్రకారము నిర్ణయిస్తేతప్ప, సరిపోదని యిదివరకు చాలాపర్యాయములు ప్రభుత్వముయొక్క దృష్టికి తీర్మానాలద్వారా తేబడింది. ధర నిర్ణయించేటప్పుడు, ఆ సంగతులుఅన్నీ దృష్టిలోపెట్టుకుని నిర్ణయించారా ?

THE HON. DR. B. GOPALA REDDI :—మొదట్లో ధరనిర్ణయించి తరువాత లాభాలు లెక్కకట్టి, ఆ తరువాత sisma formula ప్రకారము ఇంకా కొంత బోనసు యివ్వాలనే ఏర్పాటు ఉన్నది. Sisma formula వారు యీ ఏర్పాటు ఒప్పుకున్నారు. అయితే దానికి legal గా binding యేమీలేదు. ఇప్పటికి మూడుసార్లు sugar factories యజమానులతో conferences పెట్టాము. Waltair లో ఒకసారి, పెట్టాము. కొంతమంది మిల్లుయజమానులు అంగీకరించారు. కొందరు యిచ్చారు. ఇంకొక conference గూడ పెట్టుకోవలసిన అవసరంగూడ కనబడుతున్నది. ఆవిధముగ conference పెట్టి, యింకా కొంతమందిని ప్రోత్సహించి, యీ bonus వగైరాలు యిప్పించటానికి ప్రయత్నము చేస్తాము.

SRI M. SATYANARAYANA RAJU :—Advisory Committee కొన్ని State Councils ను యీ ధరవిషయమై సంప్రదించారా ?

THE HON. DR. B. GOPALA REDDI :—అసలు Government of India వారు ధరతగ్గించటానికి అవుసరం వుంటుందేమో, ఆలోచించమని సూచించారు. అంటే, ధాన్యాదులు వగైరాలవిషయంలో ధరతగ్గింది కాబట్టి దీనికిగూడ ధరతగ్గించడం అవసరమేమోనని, ఆలోచించమని ఈ ప్రభుత్వాన్ని కోరారు. ఇదివరకు వఛ్ఛధర తగ్గినప్పటికిన్నీ, యిప్పుడు కొంచెం పెరిగింది కాబట్టి sugar caneకు ధరతగ్గించటం న్యాయం కాదని యీ ప్రభుత్వం ఆలోచించి యీ ధరనే ఉంచవలసిందిగాను, పోయిన సంవత్సరముగాక, అంతకు ముందువున్న సంవత్సరం ధర వున్నప్రకారమే ఏర్పాటు చేయవలసిందిగ చెప్పాము. Advisory Councils ను

consult చేయడానికి వ్యవధిగూడ లేకుండపోయింది. అందువల్ల వారి సలహాగూడ పొందండి అని, యీ ప్రభుత్వాన్ని Government of India వారు కోరారు. అందువల్ల యీధర యీ ప్రభుత్వమువారు నిర్ణయించినదిగాదు. Government of India వారే 1950 సంవత్సరంనుంచి, వున్నధరనుబట్టి నిర్ణయించారు.

SRI P. RAJAGOPAL NAIDU :—ఖర్చులు, ధరలు తగ్గినవని మంత్రిగారు అనుకుంటున్నారా ?

THE HON. DR. B. GOPALA REDDI :—అదికాదు. ఇతర ధాన్యాదులధరలు తగ్గినవి కొబట్టి sugarcane కు గూడ ధరతగ్గించడము అవసరమేమో ఆలోచించండి అని కేంద్ర ప్రభుత్వంవారు యీ ప్రభుత్వాన్ని కోరరు. అంటే sugarcane కు acreage పెరిగింది కొబట్టి, యితర ధాన్యాదులధరలు తగ్గినవి కొబట్టి, sugarcane కు గూడ ధరతగ్గించడము అవసరమేమో ఆలోచించమని కేంద్రమువారు యీ ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పుడు sugarcane కు ధరతగ్గించడమునకు వీలులేదు. పోయినసంవత్సరముగాక, ఆముందు సంవత్సరములో ఉన్న ధరనే వుంచవలసిందిగా మేము కేంద్రప్రభుత్వానికి వ్రాశాము.

SRI P. RAJAGOPAL NAIDU:—Sugarcane కు అవసరముఅయిన ఖర్చులు హెచ్చినవి అనేది మంత్రిగారికి తెలుసునా ?

THE HON. DR. B. GOPALA REDDI :—Sugarcane విషయములో ఖర్చులు పెరిగినవనే సంగతి నాకు తెలియదు.

SRI V. VISWESWARA RAO :—అధ్యక్షా, Sugarcane కు ఖర్చులు తగ్గలేదు కొబట్టి పూర్వమువున్నధర, అంటే రు 1-7-0 లే వుంచవలసిందిగా వ్రాశామని మంత్రిగారు చెబుతున్నారే, యీ రు. 1-7-0 నిర్ణయించినప్పటికినీ, మిల్లు యజమానులు రైతులకు యివ్వ లేలినది లక్షలకొలది చేరిపోయింది. ఈ విషయము ప్రభుత్వము దృష్టిలో పెట్టుకొని, బోనసుఅనేదిగూడ లేకుండా పోయినను, రైతు సంఘాలద్వారా ప్రభుత్వానికి తెలియపరచుకున్నను, పూర్వము రేటునే నిర్ణయించమనీ వ్రాసినప్పుడు, యీ విషయాలన్నీ గూడ ప్రభుత్వము consider చేశారా ?

THE HON. DR. B. GOPALA REDDI.—ఈ విషయాలన్ని దృష్టిలో పెట్టుకొనే Government of India వారే Sugarcane కు ధరను నిర్ణయించారు. ఈ ప్రభుత్వంయొక్క అధికారము సిఫార్సు చేయడమువరకే. ధరను నిర్ణయించే అధికారము మాత్రము లేదు. విశ్వేశ్వరరావుగారు చెప్పిన విషయములో

బెజవాడలో ఒకసారి, కర్నూలులో ఒకసారి, విశాఖపట్టణములో మరొకసారి Conferences పెట్టి మిల్లు యజమానులను ప్రోత్సహించటానికి ఎంతవరకు వీలు అయిందో, అంతవరకూ ప్రయత్నము చేశాము.

SRI G. YELLAMANDA REDDI :— అధ్యక్షా, విశ్వేశ్వరరావు గారు వేసినప్రశ్నకు మంత్రిగారు సమాధానము చెప్ప లేదు. ఎందుకంటే, Government of India వారు చెరుకు ధర నిర్ణయించేముందు, Sisma formula ప్రకారము వచ్చిన లాభాలను దృష్టిలో పెట్టుకుని యింతమటుకు రేటునిర్ణయించవచ్చునని కేంద్రప్రభుత్వానికి recommend చేశారా ?

MR. SPEAKER : The Minister says that the Government have recommended that the price should not be reduced.

SRI G. YELLAMANDA REDDI :—"That it should not be reduced" is not the point here. అసలు వేసినప్రశ్న ఏమిటంటే, sisma formula ప్రకారము అధికంగా లాభాలు వచ్చినవి. అవి దృష్టిలో పెట్టుకుని కేంద్రప్రభుత్వం చెరకు ధర నిర్ణయించాలని recommend చేశామని చెప్పారు. నిజంగా అది దృష్టిలో పెట్టుకొని recommend చేశారాలేదా అనేదే పాయింటు యిక్కడ. దీనికి మంత్రిగారు direct గా సమాధానము చెప్ప లేదు. దానికి సమాధానము చెప్పమని అంటున్నాను.

THE HON. DR. B. GOPALA REDDI :— నేను చెప్పేది కొంచెము దయచేసి వినండి. కేంద్రప్రభుత్వంవారు అసలు చెరుకుధర తగ్గించటానికి వీలుంటుందో, లేదో, అది చేయడము అవసరము అవునోకాదో ఆలోచించండి అని యీ ప్రభుత్వాన్ని కోరారు. Sugarcane కు acreage ఎక్కువ అయింది కాబట్టి, ధాన్యాదులకు ధరలుతగ్గినవి కాబట్టి, 1-7-55 నుంచి ధర తగ్గించడము అవసరాన్నిగురించి వ్రాయమని యీ ప్రభుత్వంను కేంద్రమువారు కోరారు. ధర తగ్గించటానికి వీలులేదు, ఇదివరకువున్నధరనే వుంచవలసిందిగా సిఫార్సుచేస్తూ వ్రాశాము.

తరువాత లాభాలను గురించి వచ్చినప్పుడు Government of India వారు, sisma formula వారు, యిద్దరూ ఒప్పుకోవటంలేదు. "మేము ఒకటి, రెండు సంవత్సరాలవరకే ఒప్పుకున్నాము. దానికికూడా Legal గా binding యేమీలేదు. మేము ఒప్పుకున్నది ఏదో Gentleman agreement గాని, Legalగా binding యేమీలేదు. అయినప్పటికిని Government of India వారు ఏమి చెబితే, అది

మేము యివ్వటానికి సిద్ధంగావున్నాము" అని Sisma వారు అంటున్నారు Sisma formula కున్నూ, Government of India వారికిన్నీ కొంత తేడా వున్నది. Government of India వారు చెప్పేది mill owners కు కొంత అనుకూలంగావున్నది. ఇప్పుడు యీ Sisma formula రద్దు అయినది. Government of India వారు చెప్పేదాన్ని మేము యివ్వబోతున్నాము అని వారు చెప్పారు.

*Expenditure on the new plantations made in the forest of Kangudi Zamin.*

81—

*34 Q.—Sri D. RAMABRAHMAM : Will the Hon. the Chief Minister be pleased to state the expenditure incurred on the new plantations made in the forest of Kangudi Zamin ?

The Hon. Dr. B. GOPALA REDDI :—Rs. 6,926.

*Kangudi Zamin area.*

& 82 —

* 36 Q.—Sri D. RAMABRAHMAM : Will the Hon. the Chief Minister be pleased to state whether in the Kangudi Zamin area, memoranda were submitted by the ryots to push the forest unreserves at least a mile beyond the village limits ?

The Hon. Dr. B. GOPALA REDDI :—No. Sir.

Sri D. RAMABRAHMAM :—అధ్యక్షా, ఈ కంగుండి అడవులలో కొత్తగా యీ చెట్లు నాటే విషయములో, Department వారు రైతులను అదుపాజ్ఞలలో పెట్టుకోనే ఉద్దేశ్యముతో, సరిహద్దులలోకి పశువులు మేతకుపోతే రహదార్లలో యీ plantations వేస్తున్నారు. వీటిని అడవుల మధ్యభాగంలో వేసేందుకు ప్రభుత్వము ఏమైనా ఉత్తర్వులు జారీచేస్తుందా ?

The Hon. Dr. B. GOPALA REDDI :—ఇది కేవలం కంగుండి జమీందారీ ప్రాంతానికి సంబంధించిన విషయముమాత్రమే కాదు. ఈ taken over estates అన్నింటిలో కూడా యీ ఇబ్బంది కొంతవరకు వున్నది. ఆ ఇబ్బం

దులను తొలగించమని ఇంతకుముందు కొన్ని తాకీదులు ఇచ్చినారు. ఇంకా ఇబ్బందులు వున్నాయని చెబుతున్నారు. కాబట్టి దానికి special గా ఒక సర్కిల్‌ను వేసి, Special officer ను వేసి దానికి తగినట్టి సిబ్బందిని వేసి దానిని అంతా democrate చేయవలసిందని ఉత్తర్వులు చేస్తున్నాము.

SRI V. VISWESWARA RAO :—అధ్యక్షా, 6926 రూపాయలు ఖర్చు పెట్టామన్నారు. ఎన్ని చెట్లు నాటారు. ఎన్ని ఎకరాలలో వేయడము జరిగింది. అవి ఇప్పటికి ఎన్ని మొలచినవి. ఇటువంటిది నామకః జరుగుతున్నాయని మంత్రి గారికి తెలుసునా ?

THE HON. DR. B. GOPALA REDDI :—ఇకముందు ఇటువంటి plantations అవసరములేదని విశ్వేశ్వరరావు గారియొక్క అభిప్రాయమా ? చాలా వేశాము, చాలా బ్రతికాయి. చాలా బ్రతుకబోతున్నాయి.

SRI M. SATYANARAYANA RAJU :—శ్రీ కూర్మముదగ్గర, ఇది అడవుల తాలూకాలజాగా అనిచెప్పి, చేపలవాళ్లను అల్లరి పెట్టి వారిమీద కేసులు పెడుతున్నారు. తమరు enquiry కమిటీ వేసేవరకు వాటిని ఆపుచేస్తారా ?

MR. SPEAKER :—వేరే ప్రశ్న వేయండి. అసలు ప్రశ్నకు దీనికి సంబంధములేదు.

SRI G. YELLAMANDA REDDI :—అధ్యక్షా, forest lines ఏర్పాటుచేసే విషయములో ఇదివరకు ముఖ్యమంత్రిగారు ఒక సమావేశముకూడా ఏర్పాటు చేశారు. దాని ప్రకారం ఏమీ ఆక్షేపణలు రాలేదు. ఇప్పుడు indicate గా lines కడుతున్నాము కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వము ఈ taken over estates లో ఎంత percentage of cultivation land నిర్ణయించింది ? ఇదివరకు మద్రాసులో 30% ఉన్నది. ఆ రకంగా ప్రభుత్వము ఏమైనా పాలసీ నిర్ణయము చేసిందా ?

THE HON. DR. B. GOPALA REDDI :—ఇంతకుముందు మన M.L.A. లను అందరిని పిలచి ఇక్కడ మాట్లాడుతున్నప్పుడు కొంతవరకు సిబ్బంది లేకుండా ఇబ్బంది పడుతున్నారు, వాళ్లు చేయడానికి వీలులేకపోయింది. అంటే అనేక గ్రామాల్లో, అనేక తాలూకాలలో, అనేక జిల్లాలలో చేయవలసిన పని కాదు. అందువల్ల మేము special సిబ్బందినికూడా ఏర్పాటు చేస్తున్నాము. వాళ్లు దానిని దర్యాప్తుచేసి గ్రామాలలో అటువంటి పరిస్థితులల్లో ఎన్ని పశువులు

ఉన్నదో, ఇవన్నీ చూచి, మైలా, ½ మైలా, 2 ఫర్లాంగులా అనే విషయము కొంత వరకు వాళ్లు నిర్ణయిస్తారు. Percentage అన్ని గ్రామాలకు ఒకేరీతిగా నిర్ణయించడము చాలా కష్టము అవుతుంది.

*Mercy Petitions.*

142 --

* 91 Q.— SRI S. VEMAYYA : Will the Hon. the Deputy Chief Minister be pleased to state :—

(a) the number of mercy petitions so far received and disposed of for the half-year ending 1935 ; and

(b) the number favourably disposed of and the number dismissed now ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) 7 Mercy Petitions were received during the half year ended 30—6—1955 and six of them have been disposed of.

(b) In one case the petition was favourably disposed of commuting the death sentence to transportation for life and in the remaining 5 cases the petitions were dismissed.

Sri PILLALAMARRI VENKATESWARLU:—అధ్యక్షా, ఒక కేసులో death sentence commute చేయడానికి కారణము ఏమిటి ? మిగిలిన cases లో mercy petitions dismiss చేయడానికి grounds ఏమిటి ?

THE HON. SRI N. SANJEEVA REDDI:—గవర్నరు గారి time లో హరివరం బుడ్డోడు అనే ఒక హరిజనుని mercy petition ఒకటి వచ్చింది. హైకోర్టులో death sentence వేసినారు. ఒక్కొక్క పర్యాయము కోర్టువారు సరిగా లేదని suspicion ఉన్నప్పుడు according to law వారు convict చేస్తూ 'here is a fit case for mercy' అని చెప్తారు. అది కూడా గవర్నరుగారి time లో వారు consider చేసి ఒక mercy petition ను allow చేశారు.

Sri PILLALAMARRI VENKATESWARLU :—మిగిలిన అయిదు ఏ grounds మీద dismiss చేశారు ?

THE HON. Sri N. SANJEEVA REDDI :—అంటే అవి deserv cases కావని గవర్నరుగారి ఉద్దేశ్యము.

Sri PILLALAMARRI VENKATESWARLU :—Death sentence లు తీసివేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా ?

THE HON. SRI N. SANJEEVA REDDI .—అది మనము consider చేయాలిసినదికాదు. పార్లమెంటువారు consider చేసి death sentence abolish చేయడమా లేదా అని ఆలోచించాలి. అది మన State ? Government తీసుకోవాల్సిన చర్యకాదు. చట్టాన్ని amend చేయడానికి గాని, ఇక్కడ opinion గురించి వ్యక్తిగతంగా ప్రభుత్వ మంత్రులుగాని, ఢిల్లీ ప్రభుత్వానికి అంప జేయడము మంచిదికాదు. Commit చేయడానికికూడా కొన్ని circumstances ఉన్నాయి. Preventive things, preplanned ఇవన్ని ఎన్నో వున్నాయి. అవన్ని చూచి సాధారణంగా convict చేయడము తరచు, అసలు ఏమైనా peculiar circumstances ఉన్నప్పుడు convict చేయడము సాధారణముగా జరుగుతూ ఉంటుంది. అదికూడా చాలా rare కేసులలో జరుగుతూ ఉంటుంది. ఇక్కడ convict చేసినా reject చేసినాకూడా ఈ appeal petition ప్రెసిడెంటు గారికి పంపుతారు. ఆయన reject చేసినచో తరువాత hanging చేస్తారు. ఇక్కడ మనది final authority కాదు.

*Political Sufferers.*

143 —

* 46 Q.—SRI P. SUNDARAYYA : Will the Hon. the Minister for Revenue be pleased to state :—

(a) the number of political sufferers in Andhra District-wise where the land has been granted up to 1st July 1955 or even later ;

(b) the extent of the land and the village and taluk where such land has been given to the political sufferers concerned ; and

(c) the number of political sufferers in Andhra District-wise where applications for land are still pending ?

[5th December 1955

THE HON. SRI K. CHANDRAMOULI :—

*Clauses* (*a*), (*b*) *and* (*c*) : The particulars asked for are as follows :—

| District. | No. of political sufferers who have been assigned lands upto 1—8—1955. | The extent of land assigned to the political sufferers upto 1—8—1955. | Number of Political sufferers whose applications were pending as on 1—8—1955. |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 1. Guntur. | 311 | 1405-69 | 683 |
| 2. East Godavari. | 2 | 8-18 | 188 |
| 3. Visakhapatnam. | 2 | 20-00 | 3 |
| 4. Krishna. | 872 | 4358-00 | 110 |
| 5. Cuddapah. | 62 | 445-17 | 86 |
| 6. Chittoor. | 8 | 41-96 | 129 |
| 7. Nellore. | 358 | 1713-44 | 377 |
| 8. Kurnool. | 99 | 674-64 | 95 |
| 9. Anantapur. | 190 | 2359-00 | 79 |
| 10. Srikakulam. | 56 | 303-65 | 30 |
| 11. West Godavari. | 46 | 172-18 | 510 |

Village wise particulars of the lands granted to Political sufferers have to be gathered from the various taluk offices in the State and the Government consider that it may take long time and labour and may not serve useful purpose.

SRI P. SUNDARAYYA :—ఇంకా ఎంతమందికి ఇవ్వవలసి ఉంటుంది. ఎంత కాలము తీసుకొంటారు. తీసుకున్నప్పుడు ఇంకా ఎంతమందిని భూములనుండి తోలిస్తారు.

5th December 1955]

THE HON. SRI K. CHANDRAMOULI :—మేము అనుకొన్నటువంటి వివరాలు అన్నీ ఇచ్చాము. మిగిలిన వాళ్లకు list ప్రకారం ఇవ్వవలసిన వాళ్లకు ఇస్తాము.

SRI S. BRAHMAYYA :—రాజకీయ పోరాటంలో పాల్గొని జైళ్లకు పోయిన రాజకీయబాధితులు ఇంకా కొంతమంది ఉన్నారు. వాళ్లు సకాలంలో application పెట్టుకోలేదు. అలా పెట్టుకోవడానికి వాళ్లకు అవకాశం ఇస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఇది దానికి సంబంధించిన విషయము కాదు.

SRI PILLALAMARRI VENKATESWARLU :—కొత్తగా యివ్వబోయే వారికి, యీనాడు భూములలో ఉన్నవారిని తొలగించకుండా ఉంటామని హామీ యివ్వగలరా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—కొత్త, పాత అనేది ఇక్కడ లేదు. యిదివరకు దానినిగురించి నేను స్పష్టంగా, వివరంగా మనవి చేశాను.

SRI P. SUNDARAYYA :—ఈ భూములు ఇచ్చినవారందరూ గ్రామాలలో ఉండి, స్వంతముగా వ్యవసాయము చేసుకుంటున్నారా ? లేక కౌలుకు ఇచ్చారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—స్వతంత్రముగా వ్యవసాయము చేసుకోవాలనే క్లాజు దీంట్లో ఉన్నది. దానికి యేమీ complaints రాలేదు.

SRI P. NARASIMHAPPA RAO :—అధ్యక్షా, రాజకీయ బాధితులు అంటే అర్థమేమిటి ? ఇప్పుడు జైళ్లకు వెళ్ళేవారికి భూములుయిస్తున్నారా ? మేము రాజకీయ బాధితులమని applications పెట్టుకున్న వారందరికి భూములు యిస్తున్నారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఇదివరకు ఒకకమిటీని వేశాము. వారు approve చేసిన list లో ఉన్నటువంటి వాళ్లపేర్లు ప్రకారం రాజకీయ బాధితులని ఇస్తున్నాము.

SRI B. APPA RAO :—అధ్యక్షా, ఇప్పుడు కాంగ్రెస్‌లో లేకపోయినంత మాత్రాన, గతంలో చేసిన సేవకు వాళ్ళకుకూడా యిస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఇదివరకు listలో ఉన్న వాళ్లకుమాత్రమే ఇస్తాము.

SRI B. APPA RAO :—List లో పేర్లుయిచ్చి, భూమియిచ్చి, అంగీకరింపచేసి తరువాత reject చేశారు. దానికి యేమి సమాధానము చెబుతారు.

THE HON. SRI K. CHNDARAMOULI :—ఇవి ఏమైనాఉంటే నా notice లోకి తీసుకువస్తే విచారిస్తాను.

SRI S. RANGANATHA MUDALIAR : May I know what the principle is under which the list is prepared ?

THE HON SRI K. CHANDRAMOULI :—సత్యాగ్రహ ఉద్యమంలో Civil disobedience Movement లో పాల్గొని, జైళ్లకు వెళ్లినవారు అని కొన్నిసిద్ధాంతాలు పెట్టి, అటువంటివారి list తయారుచేశాము.

SRI S. RANGANATHA MUDALIAR :—In Chittoor District, there are cases of people who have been granted land under this head though they have not gone to jail. Will the Government go into the question ?

THE HON. SRI K. CHANDRAMOULI :—He may not necessarily go to jail. It is enough if he takes part in the Satyagraha movement.

SRI N. C. SESHADRI :—అధ్యక్షా, కొంతమంది political sufferers project affected lands కు applications పెట్టుకొన్నారు. ఐతే project affected areas ఇంకా demacrate చేయలేదు కాబట్టి ఆ విషయములో ప్రభుత్వము ఎప్పుడు ఒకనిర్ణయానికి వస్తుంది ?

THE HON. Sri K. CHANDRAMOULI :—ఇది ఈ ప్రశ్నకేమి సంబంధించినది కాదు.

SRI P. RAMACHARLU :—అధ్యక్షా, 5-6 సంవత్సరాలైనకూడా ఈ political sufferers కు భూమి యివ్వకుండాపున్నారు. తాము దయచేసి

కలెక్టర్లు అందరికికూడా అట్టివాండ్లకు త్వరగా భూములు యిప్పించేటట్లు orders పంపిస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఇదివరకే కలెక్టర్లుకు instructions యిచ్చారు. దానిని గురించి తగిన చర్యలుకూడా తీసుకుంటున్నారు.

SRI P. SUNDARAYYA :—రాజకీయబాధితులు అనబడేవారికి యిచ్చిన భూములను వారు యిప్పుడుకూడా ఆ భూములను అమ్ముకోకుండా ఏమైనా షరతు ఉందా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—రాజకీయ బాధితులు అనబడేవారు కాదు. రాజకీయబాధితులకే నండి.

THE HON. SRI N. SANJEEVA REDDI :—10 ఏండ్లవరకు అమ్ముకోకూడదనిఉంది.

SRI N. C. SESHADRI :—అధ్యక్షా, Andhra State లో సత్యాగ్రహము offer చేసి ఇతర States లో ఉన్నప్పటికీ వాండ్లకు యిప్పుడు భూములు యివ్వడానికి ప్రభుత్వానికి ఏమైనా అభ్యంతరముఉందా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—వేరే ప్రశ్న వేయాలండి. సత్యాగ్రహముచేసి list లో ఉన్నవారికే భూములు యిస్తారండి.

SRI B. SANKARAIAH :—మంత్రిగారు శివాయి జమాదారుల విషయము ఇదివరకే చెప్పినాము అన్నారు. ఐనప్పటికీ ఇప్పుడుకూడా మళ్ళీ అటువంటి శివాయిజమాదారులను తొలగించడానికి ప్రయత్నిస్తున్నారు. అది ప్రభుత్వదృష్టికికూడ తెచ్చాము. దానిని పునరాలోచిస్తారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఏమైనా జరుగుతూవుంటే వాటిని ప్రభుత్వదృష్టికితెస్తే తప్పకుండా చర్య తీసుకుంటాము.

SRI S. JAGANNATHAM :—16 వ తేదీన కొవ్వూరులో తమరు ఒక statement యిచ్చిఉన్నారు. Lands have gone even to those who have never been in the Congress or gone to jail అనిచెప్పినారు. అలాంటి cases తమ నోటీసుకేమైనా వచ్చాయా, వచ్చినట్లయితే ఏమి action తీసికొన్నారు.

THE HON. SRI K. CHANDRAMOULI :—Question వినపడలేదు. బోధపడలేదు.

SRI S. JAGANNATHAM :—16 వ తేదిన కొవ్వూరులో తమరు lands have gone even to those who have never been in the Congress or gone to jail అనిచెప్పినారు. అలాంటి cases తమ నోటీసు కేమైనా వచ్చాయా, వచ్చినట్లయితే ఏమి action తీసికొన్నారు.

THE HON. SRI K. CHANDRAMOULI :—జైలుకు వెళ్ళనక్కర లేదు. జైలుకు వెళ్లకుండా లాటీదెబ్బలు తిన్నవాండ్లుఉన్నారు. ఇదివరకే దీనికి explanation కూడా శ్రీ వెంకటరావుగారు చెప్పారు.

SRI S. NARAYANAPPA :—ఇప్పుడు కొన్ని జిల్లాలలో రాజకీయబాధితులకు జిల్లా కలెక్టర్లు కొండలు వాగులు యిటువంటివి, సాగుకు లాయకుకానిభూములు కూడా కేటాయించారు. దానిపైన రాజకీయబాధితులు ఆయాభూములు సాగుకు లాయకుగాలేదనిచెప్పి అర్జీలు పెట్టుకొన్నారు. కలెక్టర్లు మాకు అధికారాలులేవు, ప్రభుత్వానికి మనవిచేసుకో మన్నారు. అటువంటి application లు ప్రభుత్వానికి చాలా వచ్చినాయి. వెంటనే జిల్లా కలెక్టర్లకు అర్జీలను పరిష్కారముచేసేదానికి orders పంపిస్తారా.

THE HON. SRI K. CHANDRAMOULI :—ఊరకనే వాండ్లకు assign చేసిఉండరండి. ఎక్కడా available కాకపోతే అలాచేసివుంటేఉండ వచ్చును. ఇదివరకు assign చేసినవాటిలో ఏమైనా application ఉంటే వాటినికూడా consider చేయవలసిందని కలెక్టర్లకు ప్రభుత్వము instructions యిచ్చింది.

SRI M. POTHA RAJU :—అధ్యక్షా, 1921 సంవత్సరములో non-co-operation లో jail కు వెళ్లినవాండ్లకు భూములు యివ్వబడుననిచెప్పి G.Oవుంది. ఇప్పుడు list లో ఆ పేర్లులేవు. కాబట్టి 1921 సంవత్సరంలో జైలుకు వెళ్లిన వాండ్లకుకూడా భూములు యివ్వడానికి అవకాశముంటుందా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—List లో లేనివారి విషయమై తర్వాత ఏమైనా ఆలోచిస్తారేమో కాని ఇప్పుడుమాత్రము list లోవున్న వాండ్లనుగురించి ఆలోచిస్తున్నాము.

5th December 1955]

SRI M. NAGESWARA RAO:—అధ్యక్షా, ఇప్పుడు రాజకీయబాధితులకు భూములిచ్చే సందర్భములో రాష్ట్రం మొత్తముమీద ఎంతమంది శివాయి జమాదార్లను తొలగించారో ఆసంఖ్య చెప్పతారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—లేనిప్రశ్న Create ఔతోంది. False propaganda కూడా జరుగుతూ ఉన్నది. ఇప్పుడు political sufferers కుగాను భూములను సాగుచేస్తూవున్న వాండ్లను evict చేసి యివ్వడము లేదు. Political sufferers అర్జీలు పెట్టుకున్న తర్వాతవాండ్లు ఇవి మాకు కావాలని కోరుకొన్న తర్వాత వాటిలో కొందరు ప్రవేశించిచేస్తూ సాగులోవున్న వారిని ప్రభుత్వము evict చేసి తమ వుత్తరువులను పాలించుకొంటుంది తప్ప ఎవరో సాగుచేసుకుంటూవుంటే వాండ్లను త్రోసివేయరు. అటువంటి instances ఏమైనా వుంటే దయచేసి వాటిని తెల్పమని చెప్పతున్నాను. ఎప్పటినుంచో సాగుచేస్తున్న poor people ను evict చేసి political sufferers కు యిచ్చిన instances వుంటే అది పొరపాటు. ప్రభుత్వదృష్టికి తెస్తే వాటిని సరిచేస్తుంది. రెండేండ్లుగా ప్రభుత్వము అనుసరిస్తున్న పద్ధతి ఇది. దీనికి వ్యతిరేకంగావుంటే ప్రభుత్వదృష్టికి తెండి.

SRI P. SUNDARAYYA :—ఇక్కడే రెవెన్యూమంత్రిగారు ఒక పర్యాయము ఇటువంటి statement యిస్తూ క్రొత్త మంత్రివర్గము అధికారానికి వచ్చిన తర్వాతనే యీ ఆర్డర్లుకాని అంతకుముందు 9 నెలలక్రిందవున్న ప్రభుత్వము శివాయి జమాదారులనుకూడా తొలగించి రాజకియబాధితులకు assign చేసిన భూములు వున్నాయని ఆ భూములనుంచి శివాయి జమాదారులను తొలగించి political sufferers కు యివ్వలేదని confirm చేశామని యీ శాసనసభలోనే ఒక policy క్రింద చెప్పారు. ఇప్పుడు ఏ policy ని గుర్తించాలి.

THE HON. SRI N. SANJEEVA REDDI :—Political sufferers applications పెట్టుకొన్న తర్వాత enter ఐనవాండ్లను evict చేస్తామని మేముకూడా చెప్పతూవున్నాము. I am repeating it now. దౌర్జన్యముగా ప్రవేశించినవాండ్లను మాత్రమే evict చేస్తాము కాని ఎన్నోఏండ్లుగా సాగుతూ వున్నవాండ్లను evict చేయడములేదు, అటుల evict చేసినవాండ్ల instances వుంటే యివ్వండి.

Sri P. SUNDARAYYA :—Deputy Chief Minister గారు యీ విషయము తెలియజేశారు. పై విషయాన్ని పరిశీలించేటప్పుడు కేవలము records మీద నే కాకుండా అక్కడవున్న evidence ను గ్రామాలలోవున్న పరిస్థితులను కూడా తీసుకోడానికి ప్రయత్నిస్తున్నారా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—పరిస్థితులు కాకుండా records కాకుండా ఊహలమీద చేయడానికి వీలులేదు.

*Irrigation Co-operative Societies.*

45 —

* 9 Q.—SRI V. GOPALAKRISHNA :—Will the Hon. the Minister for planning and Industries be pleased to state—

(a) whether any irrigation co-operative societies have been started in the two Community Project Areas and the two Community Blocks and if so the number of societies started and how they are functioning ;

(b) whether the Community Project Administration Officer of Delhi has visited them and inspected the working of these societies; and

(c) what are the various co-operative activities under the Project in Kakinada, Peddapuram and Pittapuram?

THE HON. SRI K. VENKATA RAO :—

(a) 9 lift irrigation co-operative societies have been started. 6 societies are progressing satisfactorily. 3 are yet to commence actual work.

(b) Yes, Sir.

(c) Rural Credit, Milk Supply, Urban and Rural Housing Societies for Cottage Industries like metal works, hand-pounding of rice, Khadi, production of honey and wax, cottage industries for women and manufacture of agricultural implements.

(a) 9 Lift Irrigation [illegible] Societies మొదలుపెట్టబడ్డాయి. అవి తృప్తికరముగా పనిచేస్తున్నాయి. 3 ఇంకా గాని పని మొదలుపెట్టలేదు.

(b) అవునండి.

(c) గ్రామీణ పరిశ్రమల సహాయ్యార్థకార్యకలాపాలకోసము అయిన Societies గ్రామ పరిశ్రమలకు సంబంధించినటువంటి కంచు, వంపుడు బెల్లము, సొసైటీలు, ఖద్దరు, తేనె ద్వారా సొసైటీలు స్త్రీల సొసైటీలు, వ్యవసాయానికి అనువైనటువంటి నాగళ్లు తయారుచేసే సొసైటీలు వున్నాయి.

*Amount spent under the First Five-Year Plan.*

50—

* 52 Q.—SRI P. GOPALAKRISHNA REDDY :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state :—

(a) the amount to be spent and and the amount already spent under the First Five-Year Plan in Andhra State; and

(b) the amount spent and to be spent in Nellore district in the First Five-Year Plan?

THE HON. SRI K. VENKATA RAO :—

(a) The amount spent upto 31—8—1955 on the First Five-Year Plan in Andhra State is Rs. 5023·00 lakhs and the amount yet to be spent is Rs. 1914·51 lakhs.

(b) The First Five-Year Plan was not drawn up district-wise and no specific amount was allocated to Nellore District. Hence, the information regarding the amount spent or to be spent in Nellore District is not available.

(a) 31-8-55 తేదినాటికి మొదటి పంచవర్ష ప్రణాళిక ప్రకారము ఆంధ్ర రాజ్యాంగములో 50 కోట్ల 23 లక్షలరూపాయలు ఖర్చుపెట్టాము. ఇంకా ఖర్చుపెట్ట వలసినది 19 కోట్లు 14 లక్షలు 51 వేల రూపాయలు.

(b) మొదటి పంచవర్ష ప్రణాళిక ఫలానా జిల్లాలో యింతఖర్చుపెట్టాలనే వివరాలతోటి తయారుచేయలేదు. నెల్లూరుజిల్లాకు ఎంతసొమ్ము దానిలో కేటాయింప

ఒడిందో చెప్పడానికి వీలులేదు. కావున నెల్లూరుజిల్లాలో ఖర్చుపెట్టేటటువంటి అంకెలను చెప్పడము కష్టము.

SRI M. NAGI REDDI :—ఇప్పటికి 50 కోట్ల చిల్లర అయిందన్నారు. ఇప్పుడున్న వ్యవధికూడా తక్కువే. కాబట్టి యీ మొత్తము ఖర్చుఅయిపోడానికి ప్రభుత్వ మేమైనా పూనుకుంటుందా.

THE HON. SRI K. VENKATA RAO :—నేనిదివరకే రెండవ పంచవర్ష ప్రణాళికను గురించి చర్చచేసినరోజున చెప్పివున్నాను. నాగిరెడ్డిగారు మరచిపోయి వుంటారు. 60 కోట్లకుపైగా ఖర్చుపెట్టే తాఖతువుంది, ఇంకా 10 కోట్లు ఖర్చుపెట్టుకొనే పరిస్థితులలో లేమని ఆ రోజున మనవిచేశాను.

SRI N. RAMULU :—మార్చిలోపల మిగిలితే యీ మొత్తాన్ని April 1956 సంవత్సరంలోకూడా వినియోగిస్తారా లేక lapse అవుతుందా ?

THE HON. SRI K. VENKATA RAO :—దీంట్లో చాలా మొత్తాలు రెండో పంచవర్ష ప్రణాళిక క్రింద భాగాలుగానే వుంటాయి.

SRI N. VENKAIAH :—ఏ శాఖవారు హెచ్చు మొత్తాన్ని ఖర్చుపెట్టలేకుండా వున్నారండీ ?

THE HON. SRI K. VENKATA RAO :—ఎక్కువగా, విద్యవగైరా విషయాలపై ఖర్చుపెట్టడానికి వీలులేకుండావున్నది. ఇది ఆదాయవ్యయాలకు సంబంధించి వున్నది. శక్తి సామర్థ్యాలనుబట్టి కొంత యీ విషయంలో ఖర్చుపెట్టలేకుండా వున్నాం.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—ఈ స్థానిక అభివృద్ధి ప్రణాళికలకు సంబంధించిన మొత్తంలో work కు order యిచ్చినప్పటికీ చాలా ఆలస్యం అవుతున్నది. అందువల్ల ఆ డబ్బుముందు సంవత్సరంకూడా ఖర్చుపెట్టడానికి వీలుంటుందా ?

THE HON. SRI K. VENKATA RAO :—31 మార్చి 1956 సంవత్సరం తరువాత Local Development Programme అనేటటువంటిది వుండదు.

## *Area operated by Tirumalai-Tirupati Devasthanam Electricity Licence.*

145—

* 55 Q.—SRI R. NATHAMUNI REDDI.—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state :

(a) whether there is a proposal to take over the area operated by the Tirumalai-Tirupati Devasthanam Electricity Licence; and so, when;

(b) what are the proposals to complete the extension of lines under preparation, sanction, sanctioned and partially constructed in the Tirumalai-Tirupati Devasthanam Licence area; and

(c) what are the proposals regarding the establishments under the licence ?

THE HON. SRI G LATCHANNA :—

(a) A request has been received from the Tirumalai-Tirupati Devasthanam Licensee and it is under consideration.

(b) and (c) Do not arise until a decision is reached on the request referred to in answer to clause (a).

తిరుమల తిరుపతి దేవస్థానం Licensee నుండి ఒక విజ్ఞాపన వచ్చినది. అది ప్రభుత్వ ఆలోచనలో వున్నది.

(b) ఈ దేవస్థానం licensee తీసుకున్న సమయంలో ఆలోచించవలసిన విషయం.

(c) ప్రభుత్వం స్వాధీనంలోకి వచ్చిన తరువాత ఆలోచించవలసిన విషయం.

SRI R. NATHAMUNI REDDI :—అధ్యక్షా, ప్రభుత్వంవారు యిదివరకు ఒక Press Communique issue చేస్తూ licensee areas అన్నీకూడా ప్రభుత్వం మార్చి ఆఖరులోపల తీసుకుంటాం అని చెప్పినారు. దాని విషయం ఏమి చెబుతారు ?

THE HON. SRI G. LATCHANNA :—ఇప్పుడు 12 private licensee లున్నాయి. అందులో తిరుపతి దేవస్థానం ఒకటి. తిరుపతి దేవస్థానం licensee మొట్టమొదటచేసే షరతులలో 1952 February లో యీ సంస్థ తీసుకోవడానికి ప్రభుత్వానికి option ఏర్పాటు చేయబడింది. అప్పట్లో జరుగకపోతే 10 ఏండ్ల తరువాత ఆలోచించవలసి వుంటుంది అని agreement షరతున్నది. ఆ agreement ప్రకారం చూస్తే 1962 వరకు తీసుకోడానికి ప్రభుత్వానికి అవకాశంలేదు. తిరుపతి దేవస్థానం Electrical licensee వారు "మా సంస్థ తీసుకోవలసినదని" ని కోరుతూ యిటీవల తీర్మానంచేసి పంపినందువల్ల యీ విషయాలు ఆలోచించబడుతున్నవి. మిగతా 11 వాటిగురించికూడా ప్రభుత్వం చర్య తీసుకుంటున్నది.

SRI R. NATHAMUNI REDDI :—ప్రస్తుతం ప్రభుత్వంవారు చేసిన ప్రకటనవల్ల దేవస్థానంవారు ఎక్కువ విద్యుచ్ఛక్తి సరఫరా కోరినందువల్ల రైతులకు వీలులేకుండా వున్నది. మిగతా ఎవ్వరికీకూడా యిచ్చేదానికి వీలులేకుండా వున్నది. అందువల్ల ఏదో ఒక నిర్ణయం త్వరగా చేసినట్లయితే అందరికీ మేలని తోచుచున్నది.

THE HON. SRI G. LATCHANNA :—వీలయినంత త్వరలో చేయబడును.

SRI S. RANGANATHA MUDALIAR :—Sir, when will the Government take over at least the Chittoor Electric Corporation ?

THE HON. SRI G. LATCHANNA :—చిత్తూరువారికి యీ ఏడాదిలోగానే notice యివ్వబడుతుంది.

*Supply of the Andhra Gazette to all the District Central Libraries.*

94—

* 75 Q.—SRI S. VEMAYYA . Will the Hon. the Chief Minister be pleased to state whether there are proposals with the Government to supply Andhra Gazette to the Central Libraries of all the districts now ?

THE HON. DR. B. GOPALA REDDI:—In G. O. Ms. No. 552, Education, dated 26th May, 1954,

the Government have already ordered that each of the eleven District Central Libraries in this State should be supplied free of cost with a copy of Andhra Gazette.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—క్రమము ఆ G.O. లోనే Madras Code 4 భాగాలుకూడా supply చేయాలని వున్నది, ఇంతవరకు చేయలేదు, అందువల్ల వెంటనే చేయించు తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—మా దగ్గరుంచుకమా ? మా దగ్గరలేవే.

SRI N. RAMULU :—ఈ Gazette supply అసెంబ్లీ సభ్యులకు అసెంబ్లీలోనే చేస్తున్నారు. దానికి luggage ఖర్చులు చాలా అవుతున్నాయి. ఇకముందు post లోనే యింటికి పంపుతారా ?

THE HON. SRI K. VENKATA RAO:—Member గారు ఎంత బరువు మోసుకోచ్చారండి యీ ఊరువచ్చేటపుడు ?

THE HON. Dr. B. GOPALA REDDI :—ఈ విషయం Speaker గారికి చెబుతున్నాను. మీా కోరికను వారికి అంద జేస్తాను.

MR. SPEAKER :—They will be mislaid or not properly delivered. You are sure of delivery here.

*Grant given per year to the Police Staff for their uniform.*

147—

*160 Q.—SRI S. VEMAYYA .— Will the Hon. the Deputy Chief Minister be pleased to State :

(a) the grant given per year to (1) a constable (2) a Sub-Inspector (3) a Circle Inspector (4) a Deputy Superintendent of Police and (5) a District Superintendent of Police for their uniform in the State now ; and

(b) whether interval of supply is the same to all the coffiials in clause (a) ?

The Hon. SRI N. SANJEEVA REDDI :

(a) The Uniform allowance granted to the Police Officers, is as follows .—

(1) Police Constables :

(i) Taluk and Armed Reserved—Rs. 2 per month (and periodical free supply of Uniform).

(ii) C.I.D. and District Special Branches Rs. 2 per month plus Rs. 22-8-0 annually (in lieu of free supply of Uniform).

(2) Sub-Inspectors—Rs 60 every 5 years.

(3) Circle Inspectors—Rs. 80 every 5 years.

(4) Deputy Superintendents of Police—Rs. 600 initial grant and Rs. 200 every 5 years.

(5) District Superintendents of Police—Rs. 1000 initial grant and Rs. 500 every 5 years.

(b) The interval between the grant of uniform allowance is same in the case of Sub-Inspectors, Circle Inspectors, Deputy Superintendents of Police and District Superintendents of Police. As regards the Police constables there is variation, since some of them are entitled to periodical free supply of uniform and a small amount is granted to them per mensem, for the up-keep of uniform.

SRI P. NARASIMHAPPA RAO :—అధ్యక్షా, ఇప్పుడు other States లో పోలీసువారి తాలూకు stocks, వారి పాగాలు చాలా బాగున్నాయి. మన పోలీసువారివి చాలా dirty గా వున్నాయి. అవి మార్చడానికి Government ఏదయినా ఆలోచిస్తారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—అప్పారావుగారు మిగతా మిత్రులతో ఆలోచించి బాగుండేటటువంటివి ఏమిటో సలహాయిస్తే ఆలోచిస్తాం.

5th December 1955]

SRI P. SATYANARAYANA :-అధ్యక్షా, ఒక్కొక్క constable కి సంవత్సరానికి ఎన్ని గజముం బట్ట ఖర్చవుతున్నదో, అందులో hand-loom cloth ఎంతో చెప్పగలరా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:—గజములు చెప్పడానికి సత్యనారాయణ గారికి కళా వెంకట్రావుగారికి ఒకటే size లో కుట్టించడానికి వీలులేదు. మనిషినిబట్టి చుట్టు కొలతనుబట్టి వుంటుంది. వారి కిస్తున్న 2-0-0 రెండు రూపాయలు ఉతుకొండానికి యిస్తున్నారు. తరువాత మిగిలిన C.I.D. లో వున్నవారికి యీ దుస్తులు పనికిరావు కనుక వాళ్లకు 22-8-0 యిస్తున్నారు.

SRI G. PARANDHAMAYYA :—మన దేశంలో జాస్తిగా బురద కావడంచేత పోలీసువాళ్ల boots చాలా బరువుగా వున్నందువల్ల uniform వేసుకొని పరుగెత్తడం చాలా దుర్లభంగా వుంటుంది. దానికయ్యేటటువంటి ఖరీదును వారి జీతంలో చేర్చినట్లయితే వారి standard of living పెరుగుతుందేమో అని ఉద్దేశం. అట్లా చేస్తారా ?

Mr. SPEAKER :—పాదచారులు గానా ?

THE HON. SRI N. SANJEEVAREDDI :—ఈ ప్రొద్దు బూట్సు లేకుండాపోతే డబ్బు యిమ్మంటే రేపుప్రొద్దున్న dress అక్కరలేదు, ఆ డబ్బు కూడా యిచ్చేస్తే గోచీపెట్టుకునిపోతావు అంటారు. కాని యిది discipline కు సరిగా వుంటుందా ? Police అంటే dress, boot, హంగువుంటేనే పోలీసును ప్రజలు గౌరవిస్తారు. అన్నీ విప్పేసిపోతాను అనడం మంచిపద్ధతికాదని నా ఉద్దేశం.

SRI P. SUNDARAYYA :—Constable కు కొంత ఉచితంగా dress యిచ్చినప్పటికీకూడా కేవలం నెలకు 2-0-0 చాలదు. D. S. P. 1000 Dy. S. P. కి 600 రూపాయలు యిస్తున్నపుడు, వారికంత అనవసరం. Constabl కు పెంచడానికి ప్రయత్నంచేస్తారా ?

THE HON. SRI N. SANJIEEVA REDDI :—మొదటయిచ్చేది initial expenditure కు. 1000 rupees for 5 years, Status వచ్చినపుడు ఒకతూరి కొనిపెట్టుకుంటే మంచిది. కొంతవరకు dress కోసం యీ ఏర్పాటుచేశారు. అదికూడా everytime యివ్వరు. Retire అయ్యేముందు D. S. P. అవుతారు. ఒక allowance కంటె ఎక్కువ ముట్టదు. Sub-Inspector కు 60 రూపాయలు, for 5 years. అది Constable కు

యిచ్చినదాన్నికన్న తక్కువవుతుంది. Inspector కు 80 రూపాయలు for 5 years. అదికూడా Constableకు యిచ్చినదానికన్న తక్కువవుతుంది. అన్నికూడా ఎక్కువచేయాలి. Dress మాత్రమే కాకుండా అన్ని విధానంగా examine చేస్తాం.

*Remuneration of Village Officials for preparing the Land Census.*

148—

* 176 Q.—SRI V. VISWESWARA RAO :—Will the Hon. the Minister for Revenue be pleased to state :

(a) the amount granted to remunerate the Village Officials for preparing the Land Census ; and

(b) whether the Government have received any Complaints recently that the granted amount is too low ?

The Hon. SRI K. CHANDRAMOULI :—

(a) Rs. 3 for each Karnam or Assistant Karnam.

(b) The answer is in the affirmative.

SRI V. VISWESWARA RAO :—అధ్యక్షా, ఈ land census తయారు చేయడానికి 5 రూపాయలు abolish చేశామన్నారు. ఈ లెక్కలు వ్రాయడం కష్టసాధ్యమైన పనికనుక కొంత మొత్తం యివ్వాలని మంత్రిగారికి represent చేయడం జరిగింది. ప్రభుత్వం ఎక్కువజీతం పెంచడానికి చూస్తారా?

THE HON. SRI K. CHANDRAMOULI :—ఇది జీతానికి సంబంధించినదికాదు. Additional work చేస్తున్నారు కాబట్టి దానికి bonus గా కొంతయినా incentive యివ్వడానికి యిచ్చినటువంటిది.

*Hospitals exclusively for eye treatment.*

54—

* 100 Q.—SRI S. VEMAYYA :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state :

(a) whether there are beds in the State Government Hospitals exclusively for eye treatment ;

(b) if so, the number ; and

(c) whether there are proposals with the Government

THE HON. SRI K. VENKATA RAO .—

(a) and (b) —There are 115 beds available in the two Teaching Hospitals, five District Headquarters Hospitals and one Taluk Headquarters Hospital, exclusively for the treatment of eye diseases.

(c) At present there are no proposals with the Government to start Eye Relief Camps.

(A) (B) 115 మంచాలుఉన్నవి.

(C) ఎక్కడాకూడా కంటివైద్యం ఉచితముగాచేసే Camps లు గవర్న మెంటువారు స్థాపించడానికి ఏర్పాటులేదు.

*Starting of a Fertilizer Factory in the State.*

57—

* 102 Q.—SRI S. VEMAYYA :—Will the Hon. the Minister for Planning and industries be pleased to state .

(a) whether there are proposals with the Government to start a Fertilizer Factory in the State ; and

(b) if so, when and where ?

THE HON. SRI K. VENKATA RAO :—

(a) This Government have no proposals to start a Fertilizer Factory themselves ; but the Government of India have been requested to locate one of their proposed Fertilizer Factories in this State.

(b) The matter is under consideration of the Government of India.

గవర్నమెంటు తమంతతాము ఎరువుల ఫ్యాక్టరీని పెట్టే ఉద్దేశములేదు. ఇండియా గవర్నమెంటువారు మన రాష్ట్రములో ఒక ఎరువులఫ్యాక్టరీ పెట్టవలెను అనే విషయమై ఆలోచనలు జరుగుచున్నవి.

SRI V. VISWESWARA RAO:—అధ్యక్షా, ఇండియా ప్రభుత్వంవారు మన రాష్ట్రములో ఒక ఎరువులఫ్యాక్టరీ పెట్టవలెనని ప్రయత్నము చేస్తున్నట్లు మంత్రిగారు చెప్పేరు. ఎంతకాలము పడుతుంది. ఎక్కడ ఏర్పాటుచేస్తారు ?

[5th December 1955

THE HON. SRI K. VENKATA RAO :—ఫ్యాక్టరీ పెట్టే తుది నిర్ణయము జరిగే లోపల ఈ నిర్ణయము జరుగుతుంది. అసలు పెట్టడం అంటూనస్తే విశ్వేశ్వరరావు గారికి దగ్గరగా ఉన్న బెజవాడలో పెడతారు.

*Wells under Rural Water-Supply Scheme.*

60—

* 103 Q.—SRI S. VEMAYYA .—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state :

(a) (1) the number of wells completed ;

(2) under execution under Rural Water-supply in the State for the year ending 1954–55 , and

(b) the amount surrendered, if any ?

THE HON. SRI K. VENKATA RAO :—

(a) (1) 1,235 wells.

(2) 2,110 wells.

(b) Nil.

(c) (Wells under Rural Water-Supply.)

(a) 1235 నూతులు

(b) 2110

(c) సున్నా

***Reduction of minimum monthly payment of consumption charges of Electricity,***

150—

* 119 Q.—SRI S. VEMAYYA :—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state :

(a) whether the Government have received representation dated 16th April 1955 from the small scale industrialists of Nellore for the reduction of minimum monthly payment of consumption charges of electricity ; and

(b) if so, the action taken thereon ?

THE HON. SRI G. LATCHANNA :—

(a) The answer is in the affirmative.

(b) The monthly minimum for L. T. industrial consumption has been revised to Rs. 2 per H. P. connected.

(b) Low tension తో నడపబడుతున్న పరిశ్రమల వినియోగానికి కనీసపు నెలసరి horse power కు 2 రూపాయలు చెయ్యడం జరిగింది.

*Teaching of Hindi compulsorily to students from I form to IV Form.*

**101—**

*6 Q.—SRI A. KALESWARA RAO : Will the Hon. Chief Minister be pleased to state :

(a) whether the State Government have ordered that Hindi should be taught compulsorily twice a week to students from I form to IV form ; and

(b) whether the Government propose to increase the number of periods of teaching Hindi to at least four times a week in the above forms ?

THE HON. DR. B. GOPALA REDDI :

(a) The answer is in the affirmative.

(b) The matter is under consideration.

*Representation from Andhra Rashtra Hindi Pracharaka Sangham, Vijayawada.*

**102—**

*48 Q.—SRI P. GOPALAKRISHNA REDDY :— Will the Hon. the Chief Minister be pleased to state :

(a) whether the Government have received any representation from the Andhra Rashtra Hindi Pracharaka Sangham, Vijayawada, requesting the Government to take steps for intensive study ef Hindi in high schools ; and

(b) if so, the action taken thereon ?

[5th December 1955

THE HON. DR. B. GOPALA REDDI :

(a) The answer is in the affirmative.

(b) The matter is under consideration of the Government.

*Introduction of Hindi as a compulsory language in schools and colleges.*

103—

*77 Q.—SRI S. VEMAYYA . Will the Hon. the Chief Minister be pleased to state whether the Government have introduced Hindi as a compulsory language in schools and colleges in the current year 1955-56 ?

THE HON. DR. B. GOPALA REDDI :—

Hindi has been introduced as a compulsory subject of study as a third language in forms I to IV in the Secondary Schools, with effect from the current school year and it will be continued as a compulsory subject in Form V from 1957 and in Form VI from 1958.

Hindi is not a compulsory subject of study in the Colleges. It may however be offered as an alternative subject under Part II of the Intermediate and B.A., Examinations. It is a compulsory subject in the B. Com., Degree course of the Andhra University.

SRI: S. BRAHMYYA :—హైస్కూళ్లలో హిందీ అనివార్యముగా బోధించబడుతుంది అన్నారు. వారానికి రెండుపీరియడ్లు మాత్రము అని శెలవు యిచ్చేరు. వారానికి రెండుపీరియడ్లు హిందీబోధిస్తే అది లాభకరం అని మంత్రిగారి అభిప్రాయమా ? కాదనిచెప్పి విజ్ఞప్తులు పంపడంకూడా జరిగింది కాబట్టి పీరియడ్లు పెంచడానికి ప్రయత్నిస్తారా ?

THE HON. DR. B. GOPALA REDDI :—The matter is now under consideration ఏ subject కు ఎక్కువ period చేసినా మరొక subject కు తగ్గించవలసి వుంటుంది. ఆవిషయము దీర్ఘంగా ఆలోచించవలసి ఉంటుంది.

5th December 1955]

SRI P. SUNDARAYYA :—మొదటిఫారంనుండి హిందీ నిర్బంధముగా చదివేపద్ధతిచేస్తే 4th Form నుండి నిర్బంధముగా చెయ్యడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా ?

THE HON. DR. B. GOPALA REDDI :—బ్రహ్మయ్యగారు 1st form నుండి S. S. L. C. వరకు చెయ్యాలని, వారానికి 4 పీరియడ్లు చెయ్యవలెనని అన్నారు. మీరేమో 4th Form నుండి నిర్బంధము చెయ్యమంటున్నారు. ఏమి చెయ్యవలెనో తెలియదు.

SRI P. SUNDARAYYA :—హిందీని నిర్బంధముగా పెట్టేరు కాబట్టి English ను First form నుండి తీసివేస్తారా ?

THE HON. DR. B. GOPALA REDDI :—అటువంటి మంచిఆలోచనలు ఈ ప్రభుత్వంవద్ద లేవు.

SRI P. SUNDARAYYA :—బొంబాయిప్రభుత్వము మొదటిఫారంనుండి కాకుండా 4th form నుండి ఇంగ్లీషును నిర్బంధముచేసి అయిదారు సంవత్సరముల నుండి నడుపుతున్నది. ఆ మంచిఉద్దేశము వారికితోచినప్పుడు ఆ సదుద్దేశము మన ప్రభుత్వమునకు ఇప్పటికయినా ఎందుకురాలేదో తెలవిస్తారా ?

THE HON. DR. B. GOPALA REDDI :—దక్షిణ ప్రదేశములో ఇంగ్లీషు మోజువుంది. అందువల్ల కొంతకాలం ఇంగ్లీషుఉంటే మంచిదనుకుంటున్నాము.

SRI P. SUNDARAYYA :—దక్షిణదేశంలో ఉంటే ఉండవచ్చును. ఆంధ్రదేశములోకూడా ఇంగ్లీషుమీద మోజుఉన్నదా ?

THE HON. DR. B. GOPALA REDDI :—ఆంధ్రదేశములోకూడా దక్షిణదేశములో ఒకభాగము.

SRI P. SUNDARAYYA :—భారతదేశంలో ఒకభాగంకాదా ?

(No answer)

*Conversion of Rural Dispensary at Gorantla into Local Fund Dispensary.*

74—

*33— Q.—SRI P. VENKATARAVANAPPA : Will the Hon. the Minister for Planning and Industries be pleased to state :

(a) whether there is any proposal to convert the Rural Dispensary at Gorantla, Ananthapur district, into a Local Fund Dispensary ; and

(b) if so, when ?

THE HON. SRI K. VENKATA RAO .

(a) There is no such proposal.

(b) Does not arise.

THE HON. SRI K. VENKATA RAO :—అటువంటి విషయము ఏమీ ఆలోచనలో లేదు.

SRI P. VENKATARAVANAPPA :—గోరంట్ల గ్రామము పెద్దది. గ్రామ జనసంఖ్యకూడా ఎక్కువ. దగ్గరగా ఆసుపత్రులు లేవు కనుక గవర్నమెంటు వారు L. F. dispensary ని open చెయ్యడానికి ప్రయత్నము చేస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO :—గౌరవసభ్యులు L.F. dispensary అన్నారు. L. F. అధికారులుఅయిన జిల్లాబోర్డులు మాకు శక్తి సామర్థ్యాలు లేవుఅని చెప్పేరు.

*Rice Hand-pounding Industry in the State.*

75—

*105 Q.—SRI S. VEMAYYA : Will the Hon. the Minister for Planning and Industries be pleased to state .

(a) whether there are proposals with the Government for the development of Rice Hand-pounding Industry in the State ;

(b) whether any financial assistance has been received from the Central Government in the matter ; and

(c) if so, the amount of aid received and how it will be allocated in the State in this year ?

THE HON. SRI K. VENKATA RAO :

(a) Yes, Sir.

(b) No, Sir .

(c) Does not arise.

(a) ఔనండి.

(b) కాదండి.

(c) ఉదయించదండి.

*Electricity to Uppalur and Velpur, etc., of Gannavaram taluk in Krishna district.*

153—

* 182 Q.—SRI PILLALAMARRI VENKATESWARLU : Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state :

(a) whether estimates have been prepared for scheme or schemes of extending electricity to Uppalur, Velpuru and nearby villages of Vijayawada taluk and Mantena, Tarigoppula of Gannavaram taluk in Krishna district ; and

(b) if so, when the scheme is to be sanctioned ?

THE HON. SRI G. LATCHANNA .—

(a) and (b) Separate schemes for extension of supply to Uppalur, Velpur, Mantena and Tarigoppula have been sanctioned by the Chief Engineer (Electricity) and they will be taken up for execution in the current financial year.

వేల్పూరు, మంతెన, తరిగొప్పుల గ్రామాలకు విద్యుత్ శక్తి విస్తీకరణకు వేరే వేరే ప్రణాళికలను electricity Chief Engineer గారు మంజూరు చేసినారు. వాటిని యీ సంవత్సరంలో ప్రారంభిస్తాము.

*'A' Class Panchayats*

154—

*175 Q.—SRI N. C. SESHADRI . Will the Hon. the Minister for Local Administration and Prohibition be pleased to state :

(a) the number of 'A' Class Panchayats in the State ; now ; and

(b) whether all the Executive Officers serving in these Panchayats are receiving the same scales of pay -

[5th December 1955

THE HON. SRI A. B. NAGESWARA RAO :—

There is no classification like 'A' class panchayats. The Honourable member presumably refers to Class I Panchayats of which there are 189 in the State.

All the Executive Officers serving in Class I Panchayats are not receiving the same scales of pay, as the panchayats have been classified into four grades on the basis of their income for purposes of appointment of Executive Officers and different scales of pay has been fixed for each grade of Executive Officers of Panchayats.

(a) 'A' class Panchayats అనేటటువంటివి లేవు. అయితే I class Panchayats 189. ఈ రాష్ట్రములో ఉన్నవి. I class Panchayats లో పనిచేసే Executive Officers అందరకు ఒకే రకం జీతాలు కావు. నాలుగు రకముల జీతాలు ఉన్నవి.

*Hindi as compulsory official language.*

108—

*78 Q.—SRI S. VEMAYYA : Will the Hon. the Chief Minister be pleased to state whether there are proposals with the Government to introduce Hindi as compulsory official language ?

THE HON. DR. B. GOPALA REDDI :—The answer is in the negative.

*Pragati Fire-bricks and Potteries, at Betamcherla.*

79—

* 174 Q.—SRI N. C. SESHADRI : Will the Hon. the Minister for Planning and Industries be pleased to state :

(a) whether the Pragati Fire-bricks and Potteries, Betamcherla, applied for any grant or financial aid ; and

(b) if so, the amount given as financial aid, to the above factory ?

5th December 1955]

THE HON. K. VENKATA RAO .—

(a) Yes, Sir.

(b) No financial aid has been given to the above factory as yet as they did not furnish the requisite details called for by the Director of Industries and commerce.

(a) ఔనండి.

(b) ఈ ఫ్యాక్టరీకి ఇంతవరకు గవర్నమెంటువారు ఏవిధమైన ధనసహాయము చెయ్యలేదు. దానికి సంబంధించిన వారు ఏ విధమైన సంజాయిషి పంపివుండలేదు.

SRI N. C. SESHADRI :—ద్రోణాచలంలో పింగాణీ ఫ్యాక్టరీ పెట్టే ఉద్దేశం ప్రభుత్వానికి ఉన్నదా ? అక్కడకు 30 మైళ్ళ దూరంలోఉండే ఫ్యాక్టరీకి financial aid చెయ్యడానికి ప్రభుత్వం ప్రయత్నంచేస్తుందా ? అక్కడ training facilities కూడా ఏర్పాటు చెయ్యవచ్చును కదా ? బేతంచెర్ల ప్రాతి Fire bricks and Potteries వారు యీ training facillties ఇవ్వవచ్చును కదా. ఆ విషయము ప్రభుత్వం ఆలోచన చేస్తుందా ?

THE HON. SRI K. VENKATA RAO :—అసలు పింగాణి ఫ్యాక్టరీలకు గవర్నమెంటు aid ఇవ్వడములేదు. అప్పులుయిస్తూ ఉన్నారు.

రెండవ విషయము ద్రోణాచలంలో పింగాణి ఫ్యాక్టరీ పెట్టదలచుకోలేదు.

బేతంచెర్లవారికి యివ్వకపోడానికి కారణం చెప్పేను. శేషాద్రిగారు వినిపించుకోలేదు. కావలసిన సంజాయిషీవారు యింకా పంపించలేదు. కొంచెం శేషాద్రిగారు car trip వేసుకొని వారిచేతసంజాయిషీపంపిస్తే గవర్నమెంటు త్వరగా ఆలోచిస్తుంది.

*Additional trains for the convenience of pilgrims attending the festival at Antervedi.*

157 —

*184 Q. —SRI A. SATYANARAYANA MURTHY :—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state :

(a) whether the State Government propose to arrange with the Central Government to run additional trains on the Nidadavole—Narasapur line and Gudivada—Bhimavaram

line for the convenience of pilgrims attending the festival at Antervedi of Sri Antervedi Narasimhaswamy ; and,

(b) if not, why ?

THE HON. SRI G. LATCHANNA .—

(a) The matter is under consideration.

(b) Does not arise.

(a) ఈ విషయం ప్రభుత్వం ఆలోచనలో ఉంది.

(b) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

*Irregularities in the 1952 order of division of the Municipality into wards.*

158 —

* 179 Q.—SRI V. VISWESWARA RAO .—Will the Hon. Minister for Local Administration and Prohibition be pleased to state :

(a) whether it is a fact that the City Communist Committee, Vijayavada, has submitted a memorandum on 14th October 1953 detailing the various irregularities in the 1952 order of division of the Municipality into wards ;

(b) whether a second memorandum was submitted by the City Committee on the same question on 20th April 1955 ; and

(c) the action taken thereon ?

THE HON. SRI A. B. NAGESWARA RAO :—

(a) and (b) :—The Answer is in the affirmative.

(c) As there are many inequalities in the division of wards with reference to the voting strength, the Government are taking necessary action to have the ward-division revised suitably.

(a) and (b) ఔనండి.

(c) Municipal ward లలో ఉన్న ఓటర్ల సంఖ్యలో అసమానత్వాన్ని తీసివేసి కొత్తగా ప్లాను చేసిన మ్యునిసిపలు ఆక్టుబట్టి revise చెయ్యబడుతూ ఉన్నవి.

5th December 1955]

SRI V. VISWESWARA RAO :—అధ్యక్షా, పూర్తి చెయ్యబడుతుందని చెప్పేరు. ఎంతకాలములో పూర్తి అగుతుంది. డివిజనులను సక్రమంగా ఏర్పాటు చెయ్యడం ఎప్పటిలో జరుగుతుంది.

THE HON. SRI A. B. NAGESWARA RAO :—ఓటర్ల సంఖ్యలో అసమానత్వం, Reserved seats ఏఏ వార్డులకు ఇవ్వడం గురించి ఆలోచించవలసి ఉన్నది. అది సరిఅయిన పద్ధతిలో లేవు. ఎప్పటిలో అవుతుంది అంటే 1st July లోపున పూర్తికావచ్చును అని చెప్పగలను. ఈ లోపున పూర్తికావచ్చును.

*Publication of History of Andhras.*

*113—

* 82 Q.—SRI S. VEMAYYA :—Will the Hon. the Chief Minister be pleased to state :

(a) whether there are proposals with the Government to bring a publication regarding the History of Andhra up-to-date with full details from past to present ; and

(b) if so, when?

THE HON. DR. B. GOPALA REDDI :—

(a) and (b) :—The matter is under the consideration of the Government and no decision has yet been taken. There is a proposal before the Andhra University to compile Andhra history up to date.

SRI P. SUNDARAYYA :—ప్రభుత్వ ఆలోచనలో ఉన్నది అన్నారు. ఇంకా నిర్ణయం కాలేదన్నారు ప్రభుత్వ ఆలోచనలో ఏమి ఉన్నది, ఏ దశలో ఉన్నది ? కమిటీ ఏమైనా వేస్తారా ? భాషా సమితివారికి వ్రాస్తారా ?

THE HON. DR B. GOPALA REDDI :—ఆంధ్ర విజ్ఞాన సర్వస్వం వారు కొంత కృషి చేశారు. దానిలో భాగముగా Andhra history వ్రాశాము. ఆంధ్ర విశ్వ విద్యాలయంవారు ఈ విషయమే కొంత కృషిచేస్తూ ఉన్నారు. నిన్న వైసు ఛాన్సలరుగారు చెప్పారు. వారితో సంప్రతించవలసి ఉంటుంది Duplication కాకుండా.

SRI S. RANAGANADHA MUDALIAR :—Will the Government consider publishing it in English also for the benefit of non-Andhras ?

(No reply)

5th December 1955]

THE HON. SRI K. VENKATA RAO :—అసలు తెలుగులోనే లేదయ్యా, స్వామి, ఇంగ్లీలో ఎక్కడనుంచి వస్తుంది ?

SRI P. SUNDARAYYA :—ఆంధ్ర విజ్ఞాన సర్వస్వంలో ఆంధ్రుల చరిత్ర భాగానికిన్ని దీనికిన్ని ఉన్న భేదం ఏమిటి ? లేక ఆంధ్ర విజ్ఞాన సర్వస్వంలోనే ఇది మరింత ఎక్కువగా వచ్చే దానికోసం తగిన చర్యలు తీసుకొంటుందా ప్రభుత్వం ?

THE HON. Dr. B. GOPALA REDDI :—అటువంటి విషయాలన్నీ ఆలోచించవలెననే చెప్పింది.

Sri S. BRAHMAYYA :—రాజమండ్రిలో Andhra Statistical Research Society వారు కొన్ని గ్రంథాలు ప్రచురించారు. ఆంధ్ర చరిత్రకు సంబంధించినవి. ఆ Society వారిని పిలిపించి ఆ గ్రంథాలు చూచి, అవి ఆంధ్ర చరిత్రకు సంబంధించినవిగ పరిగణించడానికి ఏమైనా ప్రయత్నం చేస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—ఎవరెవరు ఈ విషయంలో పరిశోధన చేస్తున్నారో వాండ్లందరితో సంప్రతించి వారందరిని కమిటీలో వేసే ప్రయత్నం చేస్తాం. Hyderabad లో lecturer గ ఉన్న మారేమండ రామారావుగారు, అందులో ఉన్నారు. వీరందరు కూడ చరిత్రలో పరిశోధన చేస్తున్నారు. కాబట్టి వారి అందరి సలహాలు తీసుకొని గవర్నమెంటు నిర్ణయం చేస్తారు.

Sri N. RAMULU :—చరిత్ర ప్రచురిస్తే తెలుగులోనే ప్రచురిస్తారా ?

THE HON. Dr. B. GOPALA REDDI :—ఇది ఇతరులకోసం కూడా ఉద్దేశింపబడింది కాబట్టి ఇంగ్లీలో, హిందీలో ఇతర భాషలలోకూడ వేస్తే మంచిదేమో అనుకొంటాను.

SRI S. NARAYANAPPA :—విషయసేకరణకుగాను, ప్రభుత్వం జాగ్రత్తగ చర్యతీసుకొని ఒక కమిటీని నియామకంచేసి ఒకవిధమైనటువంటి చర్య జరుపుతున్నామనేటటువంటి దానికి ఆదర్శప్రాయంగా చేస్తారా అని మంత్రిగారికిని నేను ప్రశ్నిస్తున్నాను.

THE HON. DR B. GOPALA REDDI :—కొంతవరకు ఇది University వాండ్లు చేయవలసినపని అనుకొంటాను. వాండ్లంతా Research

Scholors. గొప్ప library facilities వాండ్లకు ఉంటాయి. అందువల్ల University వాండ్లకే ఒప్పగించి, వాండ్లచేత నే చేయి స్తే మంచిదేమో.

SRI P. GUNNAYYA :—అధ్యక్షా, ఈ చరిత్రలో, M. L. A ల మంత్రుల, అధ్యక్షుల. . .

Mr. SPEAKER :—అవి అన్ని కూడా తప్పకుండా వస్తాయి.

THE HON. SRI K. VENKATA RAO :—గున్నయ్యగారు చరిత్ర స్వంతంగా వ్రాసిఇస్తే తప్పకుండా దానిలో ప్రచురించేఏర్పాటు చేస్తాం.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—అధ్యక్షా, ప్రథమంగా ఆంధ్రచరిత్ర వ్రాసినటువంటి కీ॥ శే॥ శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారు వ్రాసి అచ్చుకాని వ్రాతపత్రాలు చాలా ఉన్నాయట. అవి అన్ని కూడ ప్రభుత్వం చాల అవసరం. వారి వారసులు ఉన్నారు. అవుతుంది. ఆ విషయం ఏమైనా ఆలో చిస్తారా. చాల అవసరంగా చేయవలసినపని ఇది.

THE HON. DR B. GOPALA REDDI :—అటువంటి విషయాలన్ని ఉంటవి. వావిలాల గోపాలక్రిష్ణయ్యగారు 'కాని' అని ఎందుకుఅన్నారో నాకు తెలియదు. సేకరించడానికి ప్రయత్నంచేస్తున్నాము.

SRI G. RAMI REDDI :—అధ్యక్షా, History of Andhra అంటే ఆంధ్రదేశచరిత్రా ? లేక ఆంధ్రులచరిత్రా ?

THE HON. DR B. GOPALA REDDI :—"దేశమంటే మట్టి కాదోయి" అన్నాడు ఒక ఆయన.

SRI N.C. SESHADRI:—అధ్యక్షా, ఈ చరిత్ర వేదకాలంనుంచి మొదలు పెట్టుతారా ? మధ్యనుంచి మొదలుపెట్టుతారా ?

MR. SPEAKER :—It has not yet been started.

THE HON. DR B. GOPALA REDDI :—Pre Vedic times నుంచి మొదలుపెట్టుతాము.

SRI P. VENKATASUBBAYYA :—ఇపుడు నూతనంగా చరిత్ర

THE HON. DR B. GOPALA REDDI :—ఉన్నాయి, ఇంకా సమగ్రంగా ఆ మూలాగ్రంగా చేయవలెననే ఉద్దేశ్యం.

SRI M. NAGESWARA RAO:—అధ్యక్షా, ఈ విషయంలో ప్రభుత్వం వారు ప్రత్యేకంగా, ఒక కమిటీవేసే ఈ పని త్వరగా అవడానికి వీలుఉంటుంది, అది ఏమైనా ఆలోచిస్తారా.

THE HON. DR B. GOPALA REDDI :—నేను మొదటనే చెప్పాను. గవర్నమెంటుకన్న University చేస్తేనే బాగా ఉంటుందనే మా ఉద్దేశం. కాని ఈ విషయం మేము త్వరలోనే ఆంధ్ర, వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలతో సంప్రతించి ఈ విషయాలు ఆలోచిస్తాము.

SRI N. VENKAIAH :—ఇందును గురించి University వారికి ఏలాంటి ఆర్థికసహాయం చేయతలస్తున్నారు ?

THE HON. DR B. GOPALA REDDI :—ఇటీవలనే ఆలోచిస్తామని చెప్పాను కదా ? వారు కొంతమంది Public ను, కొంతసొమ్ము పంపించమని అడిగారు. అట్టివారు ఏమి పంపించనట్లులేదు. కాబట్టి గవర్నమెంటువారు చేయడమో లేక ఆంధ్రపబ్లికుకూడ దానితో కొంత సహకారం చేయడమో ఈ విషయాలు అంతా చూచుకోవచ్చును.

## Gudur Ceramic School.

*106—

* 107 Q.—SRI S. VEMAYYA :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state :

(a) the number of students in Gudur Ceramic School (Nellore district) (i) for 1953-54 and (ii) for 1954-55 ; and

(b) the number of Harijans out of clause (a) ?

THE HON. SRI K. VENKATA RAO :—

(a) The number of students admitted into the Gudur Ceramic School in 1953-54 and 1954-55 were 13 and 18 respectively.

(b) 3 in 1953-54 and none in 1954-55.

గూడూరు Ceramic school నెల్లూరుజిల్లాలో ది. 1953-54 సంవత్సరంలో—13 1954-55 సంవత్సరంలో—17 మంది చదువుకుంటున్నారు.

వారిలో 1953-54 లో-3 1954-55 లో-0 హరిజనులు ఉన్నారు.

5th December 1955]

SRI G. YELLAMANDA REDDI :—అధ్యక్షా, రాష్ట్రానికి అంతా ఒకే స్కూలు కాబట్టి విద్యార్థుల సంఖ్య పెంచడానికి ప్రభుత్వం ఏమైనా ప్రయత్నం చేస్తుంగా అండీ ?

THE HON. SRI K. VENKATA RAO :—ఇప్పుడు ఎవరైనా ధరఖాస్తులు పెట్టుకుంటే చాలామందికి ఇస్తున్నాం. Qualification ఉన్నవాండ్లు పెట్టుకోవాలి. ధరఖాస్తు పెట్టుకొన్న ప్రతివానికి admisssion రాదు. దానికి సరిపోయినటువంటి, అర్హత ఉన్నవాండ్లే, దరఖాస్తు పెట్టుకొంటే, వారందరికి వచ్చేటటువంటి యత్నం చేస్తాం. అంతేకాదు, Gudur Ceramic Factory చాలా లాభదాయకంగా వస్తుంది. కనుక ఇంకా పెద్దది చేసే యత్నంకూడా చేస్తున్నాం.

SRI G. YELLAMANDA REDDI :—మంత్రిగారి సమాధానం చాలా చిత్రంగా ఉంటుంది. అన్ని అర్హతలు ఉన్నవారు అర్జీలు పెట్టుకున్నప్పుడు, సీట్లు లేక చాలామంది ఇబ్బంది పడిన విషయం తెలుసును కాబట్టి, అలాంటివారికేమైనా అవకాశం కల్పించుతారా అని అడుగుతున్నాను. అది ఆలోచిస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO :—నా చిత్రం ఎదురుగుండా ఉండే అద్దాన్నిబట్టి ఉంటుంది. మెంబరు వేసే ప్రశ్నలో విచిత్రం ఉంటే నా దగ్గరకూడా వస్తూ ఉంటుంది. అందువల్ల ఎల్లమంద రెడ్డిగారు బాధపడ నక్కర లేదు. Training ఇవ్వడానికి facilities ఉండాలి. ఇన్ని kilns, ఇన్ని రకాల వ్యవహారం అంతా ఉంది. ఇంకా కొంతమందిని చేర్చుకొనుటకు ఏర్పాట్లు చేస్తున్నామని మనవిచేశాను.

SRI B. SANKARAIHA :—చేర్చుకోవడానికి కొన్ని అర్హతలు ఉండాలన్నారు. ఆ అర్హతలు ఏమిటండీ ?

THE HON. SRI K. VENKATA RAO:—అది advertisement పడ్డప్పుడు paper లో చదువుకోవాలని కోరిక.

*Starting of a Pencil Factory.*

*111—

* 109 Q.—SRI S. VEMAYYA :—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state whether there are proposals with the Government to start a Pencil Factory in the State now ?

THE HON. SRI K. VENKATA RAO :—It is proposed to start a Small Pencil Factory at Rajahmundry under the Second Five Year Plan."

5th December 1955]

ఒక చిన్న తరగతి pencil యంత్రాలయాన్ని రాజమండ్రిలో రెండవ పంచవర్ష ప్రణాళికలో ఏర్పాటు చేసేటటువంటి విషయంలో ప్రభుత్వం నిర్ణయించింది.

SRI N. RAMULU :—దానికి అనువైనటువంటి వస్తువులు రాజమండ్రిలో ప్రత్యేకంగా ఏమేమి ఉన్నాయో పరిశ్రమల మంత్రిగారు, తెలియచేస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO :—రాములుగారు భద్రాచలం వైపుకు వెళ్లినట్లులేదు, అన్ని వస్తువులు ఆ ప్రాంతంలోనే ఉన్నాయి. Pencil కు కావలసినవి graphite న్ను soft wood న్ను అక్కడ ఉన్నాయి.

SRI B. APPA RAO :—విశాఖ జిల్లా agency ప్రాంతంలో అరకు లోయలోను క్రిష్ణదేవిపేటలోను చాలా అవకాశాలు ఉన్నాయని తెలుస్తుంది. ప్రభుత్వంవారు అక్కడకూడా ప్రారంభించడానికి ఆలోచిస్తారా.

THE HON. SRI K. VENKATA RAO :—ఇదివరకు pencil factory పెట్టినవారికి నష్టం వస్తుందని చాలా patriotic appeal చేస్తూ advertisement వేస్తూ ఉన్నారు. మిగిలిన చోట అంటే రాజమండ్రిలో అది నెగ్గితే అరకు దాకా ప్రయాణం చేద్దాం.

SRI P. VENKATASUBBAYYA :—ఈ factory పెట్టడానికి ఎంత ఖర్చు అవుతుందని అంచనా వేయబడిందండి ?

THE HON. SRI K. VENKATA RAO :—చిన్న scale అన్నాను. అందుచేత అయిదు లక్షలకు లోపు అని అర్థం.

SRI S. NARAYANAPPA :—ఈ చిన్న scale లో మరొక దానిని కూడ (Pencil పరిశ్రమ Factory) ఆంధ్ర రాష్ట్రంలో ప్రారంభం చేసేదానికి అవకాశాలు ఉండేటట్లు ప్రభుత్వంవారు ఆలోచిస్తారా ?

THE HON. SRI K. VENKATA RAO :—నారాయణప్పగారు, అనుకునే చోట పెట్టాలంటే ముందు చెట్లు, పెంచడం మొదలెట్టాలి. తరువాత ఆలోచించవచ్చు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA :—Point of information sir నిన్న high power కమిటీ విశాలాంధ్రమీద నిర్ణయం ఇస్తామన్నారు. అటు తర్వాత నిన్న Hanumanthayya గారు తన శాసన సభలో మాట్లాడుతూ నాకు ఉత్తరం వచ్చేసింది 'బళ్లారిని మైసూరులో కలుపుతామని చెప్పి ప్రకటన ఇచ్చారని' చెప్పారు. ఆ విషయం ఏమన్నా మన ప్రభుత్వానికి తెలిసిందా ?

THE HON. DR. B. GOPALA REDDI :—We take the information from the Hon. member.

## II. ADJOURNMENT MOTION :
## (1) *re*-RETRENCHMENT OF 500 ELEMENTARY SCHOOL TEACHERS IN SRIKAKULAM DISTRICT.

MR. SPEAKER : There is one adjournment motion given notice of by Sri M. Satyanarayana Raju. It is as follows :

I wish to move the following adjournment motion and request you to kindly allow it :

> "This House stands adjourned to discuss the situation arising out of the retrenchment of about five hundred teachers in the aided elementary schools in Srikakulam district who are thrown out of employment from the first instant."

Has the Hon. Chief Minister anything to say ?

THE HON. DR. B. GOPALA REDDI :— ఈ విషయంలో పాటికి మున్ను చెప్పినట్టుగా, Srikakulam District Educational officer గారిని విశాఖపట్టణం పిలిపించుకొని, Director గారు, నేను, D.E.O. కలిసి ఆలోచించాము. D. E. O. త్వరలో ఒక రిపోర్టు పంపిస్తామన్నారు. కాబట్టి వారు అనుకొన్నంత ప్రమాదం ఏమీ లేదు. అది సాధ్యమైనంతవరకు ఈ teacher లు retrench కాకుండా చేయడానికి మేము ప్రయత్నం చేస్తున్నాం.

MR. SPEAKER :—The motion is disallowed.

### (2) *Remarks of the Andhra Pnblic Service Commission on the Performances of the Candidatas set for the A.P.S.C. Examination.*

MR. SPEAKER : There is another adjournment motion, and that is by Sri M. Nageswara Rao. It is as follows :

"ఆంధ్ర పబ్లిక్ సర్వీసు కమీషనువారు ఇటీవల వారు పరీక్ష చేసిన దరఖాస్తు దారుల ప్రశ్నోత్తరాలను గురించి ప్రచురణచేసిన వ్యాఖ్యలు ఆంధ్రరాష్ట్ర విద్యార్థు-

లను, న్యూనత పరచుటయే గాక, విశ్వవిద్యాలయానికి సంబంధమగు కళాశాలలోని బోధనా క్రమమునపై తీవ్రవిమర్శనముగా నున్నందున, ఆంధ్రరాష్ట్రములోని ఉన్నత పాఠశాల, కళాశాలలోని బోధనక్రమమును గురించి చర్చించుటకు, ఆంధ్రశాసన సభను ఈనాటికి వాయిదా వేయవలసినదిగా కోరుచున్నాను."

Mr. SPEAKER : This is neither urgent nor of public importance. So I disallow it.

## III. MOTION UNDER RULE 11 OF THE ASSEMBLY RULES.

The Hon. Dr. B. GOPALA REDDI : Mr. Speaker, Sir, I beg to move:—

> "That under Rule 11 of the Assembly Rules, leave of absence be granted by this House to Sri Mallipudi Pallamraju, Member, Andhra Legislative Assembly for his absence during the last session from 22nd September, 1955 and during this session."

The motion was carried.

## IV. FELICITATION TO THE CHIEF MINISTER ON THE CONFERMENT OF DOCTOR OF LITERATURE ON HIM BY THE ANDHRA UNIVERSITY.

The Hon. Sri N. SANJEEVA REDDI :—అధ్యక్షా, మన ముఖ్యమంత్రిగారు ఈనాటినుంచి Doctor Gopala Reddi గా మనమధ్య కూర్చుంటున్నారు. అందుకు వారిని నేను అభినందిస్తున్నాను.

Mr. SPEAKER : I also congratulate him on having got that distinguished title of Doctor of Literature.

## V. GOVERNMENT BILLS.

### (1) *The Madras Estates Land (Andhra Amendment) Bill*, 1955.

The Hon. Sri K. CHANDRAMOULI :—Mr. Speaker, Sir, I beg to introduce the Madras Estates Land (Andhra Amendment) Bill, 1955 and move that the Bill be referred to the Select Committee.

5th December 1955] [Sri K. Chandramouli

Hon. Members are aware that prior to the enactment of the Madras Estates Land Act, 1908, the relations between the landholder and the tenant were not well regulated and that the procedure for the recovery of rents by the landholder from his tenants was not also clearly defined. The Estates Land Act was, therefore, passed in 1908, in order to specifically declare the respective rights of the landholder and the tenant and to provide a uniform procedure for the recovery of the rent etc.

The Act as originally enacted applied to

(a) all permanently or temporarily settled zamindaries,

(b) portions of such permanently or temporarily settled zamindaries which were separately registered in the office of the Collector ;

(c) unsettled palaiyam and jagirs ;

(d) whole inam villages where the grant in inam was of the melwaram (right to land revenue) alone to a person *not* owning the kudiwaram right (right to the land) therein ; and

(e) portions of zamindaries, palaiyam or jagirs consisting of one or more whole villages, which were held on a permanent under-tenure.

In respect of whole inam villages, the object of that Act was only to recognise the rights of tenants in such villages wherever they already possessed such rights. and to apply the provisions of the Act to regulate the relations between the inamdar and his occupancy tenants. The Act did not then intend to confer any occupancy rights on tenants in inam villages, if such tenants did not alreadypossess them previously, i.e., where both the warams vested with the inamdar himself. Thus the whole inam villages in respect of which the original grant conferred both the melwaram and kudiwaram rights on the same person, or the melwaram

right on a person already possessing the kudiwaram thereof, were excluded from the scope of the Act, and the result was that there was no protection to the tenants in such whole inam villages against eviction or irregular collection of rents. To remedy this difficulty, the Estates Land (Third Amendment) Act of 1936 was passed, which amended the definition of "estate" in section 3 (2) (d) of the Estates Land Act, so as to make it applicable to all whole inam villages irrespective of the fact whether the original grant conferred the melwaram alone on a person not owning the kudiwaram thereof or vested both the waram in the same person. The whole inam villages in respect of which both the warams were vested in the same person or persons, and which became estates under the 1936 amendment of the Estates Land Act are popularly known as the post-1936 inams. As a consequence, occupancy rights came to be Conferred on persons in possession of ryoti lands thereafter, in post-1936 inams also.

Though the Estates Land Act regulated the process for the collection of rents, it did not regulate the rates of rent and it was complained that the landholders were adopting rack renting measures and were collecting rents as they liked. It was therefore considered necessary to reduce the rents in all the estate areas to the level of ryotwari rates of assessment, and the Government enacted the Estate Land (Reduction of Rents) Act, 1947 for that purpose. This Act, is applicable to all estates areas including the post-1936 inams referred to above. Under the provisions of this Act; the Government undertook the responsibility to collect rents in all the estates on behalf of the landholders and to hand over the amounts thus collected to the landholders, after deducting ten per cent thereof towards collection charges.

This Act, however did not interfere with the estate character of the areas in question and the landholders to be the proprietors thereof without any rights to collect rents therein. The Estates Abolition Act, which was passed in 1948 abrogated

all the rights of the land-holders in the estates areas, except the right to receive the compensation payable under the Act. This Act was not however extended to the whole inam villages which became estates under the 1936 amendment of the Estates Land Act, referred to above i.e., the inam villages in respect of which both the melwaram and kudiwaram vest in the same person. The reason for this exclusion was that since the landholders of such whole inam villages were entitled to higher compensation by virtue of their holding both the melwaram and kudiwaram rights thereof than the landholder, who held only the melwaram rights the financial commitmens to the State would be too heavy and that the question of taking them over under the Estates Abolition Act could not be taken up till after the financial position of the State become sound enough to undertake such heavy commitment After the formation of this State the question was taken up, and particulars relating to the quantum of compenstion payable to the land-holders of these post-1936 inams are being gathered by the Board of Revenue. After the financial and other implications of the proposal are fully examined, this Government will undertake legislation to abolish these post 1936 inams also.

Now, coming to the provisions of the present Bill I would first like to tell the House about the scope of the Bill. Hon. Members are aware that Section 3(2) (d) of the Estates Land Act define an "estate" so as to include, among other things, any inam village of which the grant has been made, recognised or confirmed by the British Government. With reference to this definition, civil courts have held in recent years that in order that an inam village might constitute an "estate" under the Estates Land Act, the original grant, as also its confirmation by the Inam Commissioner should be of an entire village. As a result, several inams including such marginal inams like hamlets and kattubigas have come to be treated as not estates within the meaning of section 3 (2) (d) of the Estates Land Act. The result is that neither the

Sri K. Chandramouli] [5th December 1955

provisions of the Rent Reduction Act nor those of the Estates Abolition Act are now applicable to such villages, and the tenants in such inams are denied the benefits of the said Acts. There has consequently been much agitation from and on behalf of the tenants in such inam Villages for reduced rents and conferment of occupancy rights. It has also been represented to the Government that, taking advantage of the Civil Court decisions referred to above, certain inamdars have been resorting to large-scale eviction of their tenants. The Government have, therefore, decided to amend the Estates Land Act so as to enlarge the definition of "estate" in Section 3 (2) (d) thereof, so that such of the inam villages which are now held to be not "estates" may be treated as "estates" hereafter and eventually be abolished under the Estates Abolition Act. Provision is, therefore, made in Clause 2 of the Bill for the amendment of the definition of "estate" so as to include within its scope all hamlets, kandrikas and portions of villages which are not less than one half of the total extent of the village in each case. Minor inams which are less than one half of the total extent of the village have been excluded from the scope of this Bill, as it would be inequitable to treat small inamdars on a par with the proprietors of estates. In any case, minor inams in estates are also treated on a par with minor inams in ryotwari areas, and hence whatever legislation may be made in respect of the latter, may be applid to the former also. Already we have seperately passed an Act to assess them fully on the lines of the ryotwari rates.

In view of the amplification of the definition of "estate" with retrospective effect from 7—1—1948, some of the sections of the Estates Land Act require certain consequential amendments, and these are provided by clauses 3 to 6 of the Bill.

Clause 7 is a saving clause. Sub-Clause (1) of this clause makes it clear that the amendment of the definition of

"estate" in clause 2 will have retrospective effect from 7-1-1948, i.e., the date on which the Rent Reduction Act came into force, *only* for the limited purpose of treating the inams which become "estates" under this Bill as "estates", under the Estates Land Act so that the persons who might have been evicted from the lands in such inams on or after 7—1—1948 may become entitled to restoration to possession. There has been much agitation from and on behalf of tenants and ryots in inam areas which have been held by Courts to be not estates under the present definition of "estate" in Section 3 (2) (d) of the Estates Land Act, that the inamdars have been resorting to large scale eviction of their tenants subsequent to the enactment of the Rent Reduction Act, 1947 and the Estates Abolition Act, 1948, and it has been considered reasonable to make provision for the restoration of such evicted tenants to possession of such lands. Retrospective effect has accordingly been given to the provisions of the Bill from 7—1—1948.

Sub-clause (2) of Clause 7 makes it clear that all the suits and proceedings which are pending at the commencement of this enactment, in which the question at issue is whether a particular area constitutes an "estate" under section 3 (2) (d) of the principal Act, and which will be decided after the Bill becomes Law, should be decided in accordance with the provisions of this Bill.

Clause 8 perscribes the procedure to be followed by ersons who might have been evicted from lands in inam areas falling under the scope of this Bill, to get themselves restored to possession. This Clause seeks to re-enact the provisions contained in Section 7 of the Andhra Inam Tenants Protection Act, 1954 which stands repealed by this Bill, with the following modifications :—

(a) In clause 8 (2) a period of six months is allowed to a person entitled to be restored to possession, to serve a notice on the landholder or other person demanding possession of the land ; while in Section 7 (2) of the President's

Act, a period of 30 days only is allowed for this purpose; and

(b) a period of one year is allowed to the person aforesaid to institute a suit for recovery of possession if, in response to the said notice, possession is not delivered, while in the President's Act aforesaid only a period of 3 months is allowed.

As in the President's Act jurisdiction is given to civil courts for the institution of suits under the provisions of this Bill.

Clause 9 provides for an appleal by any person aggrieved by an order of the Court under clause 8 (3) referred to above, and follows similar provisions made in the President's Act aforesaid.

Clause 10 is a rule making provision. It empowers the Government to make rules for the investment of the court referred to in clause 8 with powers to try summarily suits for the restoration of tenants under the said clause and for the fees payable in suits and appeals filed under sections 8 and 9.

Clause 11 provides for the application for the Madras Rent Reduction Act, 1947 to the new estates. But it has been specifically laid down that the Rent Reduction Act shall apply retrospectively to these new estates only in respect of arrears of rents outstanding collection on the date on which the Bill becomes law and that it shall not apply to rents already collected by that date.

Clause 12 amends sections 1 (3) and 2 (7) of the Estates Abolition Act, 1948, so as to bring within the purview of that Act inam areas which now becomes estates, except those in which both the melwaram and Kudiwaram rights vest in the same person. It may be mentioned in this connection that such of the whole inam villages in which both the melwaram and the Kudivaram rights were conferred

on the same person by the original grant and which became estates by virtue of the Estates Land (Third Amendment) Act, 1936 are at present excluded from the scope of the Estates Abolition Act, as previously stated, and the Government are considering the question of abolishing these post-1936 inams also separately. Pending the abolition of this category of whole inam villages, the Government consider it neither necessary nor suitable to bring under the scope of the Estates Abolition Act the inam areas falling under the scope of the present Bill which are less than whole villages and in respect of which the original grant conferred both the Melwaram and Kudiwaram rights on the same person Hence this category of inam areas will remain excluded from the operation of the Estates Abolition Act, (though they fall under the scope of the E.L. Act and the Rent Reduction Act by virtue of the present Bill) till such time as when similar whole inam villages are abolished.

Clause 13 gives power to the State Government to remove by an order (which order shall not be inconsistent with the provisions of the Bill) any difficulty which may arise in giving effect to the said provisions or the provisions of the Estates Land Act as amended by this Bill.

Clause 14 provides for the repeal of the Andhra Inam Tenants Protection Act, 1954 which is only an interim measure for giving temporary protection to tenants in marginal inams against eviction. But the suits and proceedings instituted under the said Act which are pending at the commencement of the present enactment shall be disposed of in accordance with the provisions of this Bill.

In this connection, I may also mention that under Section 38 of the Estates Abolition Act, only those religious, educational and Charitable institutions which hold inam estates or parts thereof, are eligible to the payment of the annual recurring payments called the "tasdik allowance" provided for by that Section. Institutions holding zamin and undertenure estates or parts thereof are not eligible for the payment of tasdik allowance at present. As there has been

much agitation on behalf of such institutions that the income of the institutions has been badly affected by the existing provisions of the Estates Abolition Act, the Government have taken up the question of bringing such institution also under the scope of Section 38 of the Estates Abolition Act, so as to make them eligible for the annual recurring grants referred to above. Necessary particulars have been called for from the Board of Revenue, the Commissioner, Hindu Religious and Charitable Endowments and the Director of Public Instruction. After their reports are received and duly examined, a final decision will be taken by the Government, and the benefits of Section 38 of the Estates Abolition Act will soon be extended to all such institutions.

As we are referring the Bill to a select Committee, I need not go into further details of the various provisions of the Bill. Any suggestions which the Hon. Members, may make in this connection will be duly considered in the Select Committee, and the report of the Select Committee will be placed before the House shortly. I, therefore, request the House to give their approval for my motion.

SRI P. SUNDARAYYA :—ఆంధ్రరాష్ట్రంలో మొత్తం యినాములు ఎన్ని ఉన్నాయి ? యినాముభూమి ఎంతఉన్నది ? ఆ యినాముభూములలో యిది వరకు, Estate Land Act క్రింద ఎంతవరకు ఇచ్చింది ? ఇప్పుడు యీ చట్టము ప్రకారము ఎంత వస్తుంది ? యీ వివరాలన్నీ తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

MR. SPEAKER : They will be made available in the Select Committee.

SRI P. SUNDARAYYA : How is the House to discuss it; Is it only formal introduction of this Bill ? on what basis are we to discuss it ?

MR. SPEAKER : Let us discuss the general principles of it. Details will be taken up in the Select Committee.

THE HON. SRI K. CHANDRAMOULI :—ఇప్పుడు General principle ఇచ్చాము. వివరాలన్నీ కావాలంటే, ఎప్పుడు కావాలన్నా తయారు చేసి యివ్వడానికి అభ్యంతరంలేదు. Select Committee కి వెళ్లుతున్నది కాబట్టి ఆ stage లో యివ్వవచ్చు. అందువల్ల యిప్పుడు దీనిలోఉన్న broad principle discuss చేసి Bill ను Select Committee కి పంపిస్తే, తరువాత విషయాలన్నీ supply చేయడానికి నాకు అభ్యంతరంలేదు.

SRI P. SUNDARAYYA :—అధ్యక్షా, ఈలాంటిబిల్లులు తీసుకురావడం యిది మొదటిపర్యాయం కాదు. మేము దీనిని Select Committee కి పంపిస్తున్నాము. అక్కడ అన్ని supply చేస్తామంటే, యిక్కడ శాసనసభ, మేము ఉండవలసిన అవసరమేమిటో అర్థంకావడంలేదు. Select Committee కి పంపుతామంటే అది వేరేసంగతి. Select Committee యింకా వివరాలలోకివెళ్లి, గ్రాంట్లో ప్రతిమాటకూడ మార్చడానికోసం ప్రయత్నంచేస్తారు. అసలు ఈబిల్లులో కొన్ని principles ఉన్నాయి. ఇవి సరిగా వర్తిస్తాయా, లేదా, వర్తిస్తే ఎంతవరకు లాభము ఉంటుంది. యీ విషయాలన్నీ గురించి చర్చించడానికి ప్రభుత్వము సరియైన information మాముందు పెట్టకుండా నే, చర్చించామంటే, అది కేవలం force క్రింద తయారు అవుతుందేగాని మరేమికాదు. పోనీ యిది మొదటిపర్యాయము అంటే అదికాదు. మొన్న ప్రశ్నఅడిగినప్పుడు, ఈ వివరాలన్నీ ఈరోజు కావలసివస్తుందని చెప్పాను. ప్రయత్నంచేస్తామని సమాధానం చెప్పారుగాని ఇదివరకు వివరాలన్నీ యివ్వలేదు. ఇప్పుడు చర్చ principles మీద పెడితే, ఆ principles మీద మాట్లాడడానికి ఎంతసేపు పడుతుంది ? ఆ principles ను మన ఆంధ్రరాష్ట్రానికి వర్తింపచేయడానికి తగింది కావలసి ఉంటుంది. అందుచేత ప్రభుత్వము ఆ material ఇవ్వకముందు, యిటువంటి బిల్లులుతెచ్చి Select Committee కి పంపుతామంటె ఉపయోగంలేదు. అందుచేత మీరు శాసనసభ యొక్క చర్చను సవ్యంగా, సక్రమంగా, జయప్రదంగా సాగాలంటే, ఆ information లేనంతకాలము ఈ బిల్లుమీద చర్చించడంలో అర్థంలేదు. కావాలంటే, ఒకటి, రెండు గంటలు time తీసుకొని మధ్యాహ్నం యీ బిల్లుతీసుకొని, అప్పుడు ఆ information యిచ్చేందుకు ప్రభుత్వము ప్రయత్నముచేస్తే బాగుంటుంది.

*THE Hon. Sri K. CHANDRAMOULI :—సుందరయ్యగారు చెప్పినది నాకు ఏమాత్రము సామరస్యంగా కన్పించడములేదు. ఏ ఏ గ్రామములో ఎంతెంత భూమివున్నది ? మొదలైన అనేక విషయాలను గురించి అడిగారు. వారు అడిగిన details ఏ బిల్లులోనూ incorporate చేయరు. ఏబిల్లు చర్చకు వచ్చినప్పటికినీ అటువంటి details అడగరు ఏ చట్టంలోనైనా ఒకసెక్షనును సవరించేటప్పుడు దానిక్రింద కొన్ని broad principles యివ్వబడుతాయి. అవిగాక యింకా details కావాలంటే, అవి వారు అడగవచ్చును. ప్రభుత్వం ఆ detailsను సేకరించి యివ్వవచ్చును అందులో తప్పేమీలేదు నేను యీబిల్లుకు సంబంధించిన ముఖ్యమైన విషయములను గురించి నేను మొదట్లోనే మనవిచేశాను. అయితే యీబిల్లు విషయములో చర్చకు వీలుగా details ఏవీ యివ్వలేదు. ఏ గ్రామంలో ఎంత భూమిఉన్నదో, ఏభూమిలో ఎంతపండుతుందో, అనేమాదిరి details అన్నీ శ్రీ సుందరయ్యగారు అడిగారు ఆ వివరాలన్నీ యిప్పుడు అవసరమని నాఉద్దేశ్యము. అందువల్ల, యిప్పుడు యీ బిల్లును postpone చేయడము అనవసరమైన విషయము. కాబట్టి దీన్ని వెంటనే ప్యాసుచేయవలసిందిగా కోరుతున్నాము.

MR. SPEAKER : We have had hundreds of questions answered here, by way of main and supplementary interpellations. If Hon. Members were intent on knowing all the details they could have put short notice questions and by means of supplementary questions they could have elicited all the information they want, and I would have certainly requested the Government to place all the information before the House. We all knew that this legislation is impending, yet nobody took the trouble to ascertain the details. But when the Hon. Minister wants to move the Bill Hon Members say that they have not been furnished the details, and so the Bill should be postponed.

SRI P. SUNDARAYYA :—The Hon. Minister himself is not aware of any facts.

THE HON. SRI K. CHANDRAMOULI :—I do not accept that version.

THE HON. SRI K. VENKATA RAO :—అధ్యక్షా, సుందరయ్య గారు ఆవేశముగా మాట్లాడినందువల్ల లాభములేదు. సుందరయ్యగారు అడిగిన విషయాలు Revenue Minister గారికి తెలియవు, ప్రభుత్వానికే తెలియవు. సుందరయ్యగారు కోరే వివరాలలో కొన్ని తెలియని విషయాలుగూడవున్నవి. తెలియటానికిగూడ వీలులేనటువంటివికూడా వున్నవి. అసలు తెలియటానికి వీలులేని విషయాలను గురించి సుందరయ్యగారు అడుగుతున్నారు. వారు అడిగేది ఏ గ్రామములో ఎంతెంతభూమివున్నది. మొదలైన ఆ details అడిగితేఅన్ని యిప్పుడు ఎవరు చెప్పగలరు? ఏ విధంగా చెప్పటానికి వీలువుతుంది. అసలు కొన్ని యీనాము గ్రామాలకు సర్వేకూడ జరగలేదు. Actual survey కాకపోయినా, డామాయిషీఅయినను జరగలేదు. అందువల్ల ఏఏ గ్రామాలలో ఎన్ని ఎకరాలు వున్నవి. అని అడిగితే సరిగాచెప్పే అవకాశంలేదు. ఒక గ్రామములో 270 ఎకరాలువున్నవని చెబితే అది actual గా కాకపోయినా సుమారుగా అంత భూమిఉన్నదని అనుకోవలసిఉన్నది. సర్వేకానటువంటి గ్రామములో actual measurement కావాలంటే అందులో హెచ్చుతగ్గులు వుండవచ్చు. సర్వేఅయిన తరువాత అడిగితే, actual గా measurement తెప్పించి యివ్వవచ్చు అందువల్ల సర్వేకాని గ్రామాలలో ఎంతభూమివున్నదంటే, అది యిప్పుడు చెప్పటానికి వీలులేదు. ఈరోజున యీ బిల్లు ప్యాసుఅయినపోయినతరువాత కొన్ని సంవత్సరాల

వరకూ యీ సర్వే అనేది జరగకపోవచ్చు ఇప్పుడు అటువంటి అసంభవమైన వివరాలను గురించిఅడిగితే ప్రభుత్వానికి మాత్రము ఎక్కడినుంచి రాగలవు ? కనుక ఆ details యిప్పుడు చెప్పటం సాధ్యముకాదు. వివరాలుఅంటే, న్యాయముగా కనబడేవి చెప్పండి అనికూడ సుందరయ్యగారు అన్నారు. అది చెప్పటానికికూడ ఒక యిబ్బంది వుంటుంది. మంత్రిగారు 120 ఎకరాలు వున్నవని చెబుతారనుకోండి. రేపు ప్రొద్దున కొలిస్తే, 130 వుండవచ్చు, లేదా, 114 మాత్రమే వుండవచ్చు. ఏమండీ, ఆరోజున మీరు 120 అని అన్నారే. యిప్పుడు 130 వున్నవే, 114 వున్నవే. ఎక్కువగావుంచే. తక్కువగావుందే, అనేవిధంగా మాట్లాడటానికి అవకాశము కలుగుతుంది. అప్పుడు తప్పుడు లెక్కలు యిచ్చినట్లుగా తేలుతుంది. అప్పుడు యీ ప్రభుత్వం చేసేదంతా అన్యాయము, అబద్ధము, యింకా దానితోబాటు విశేష్యాలు, విశేషణాలు, అన్నీ చేర్చి ప్రభుత్వంమీద ప్రయోగించవచ్చు. అందువల్ల వీలు అయినంతవరకు ప్రస్తుతమునకు ప్రభుత్వందగ్గరఉన్న వివరాలు మాత్రమే చూడవచ్చునుగాని. సాధ్యముకాని వివరాలను అడగడము సబబుకాదు. సాధ్యమయ్యే విషయాలు సభ్యులు అడగవచ్చు, ప్రభుత్వం సమాధానం చెప్పవచ్చు. మరొక విషయము మనవిచేస్తాను. ఈరోజున Bigaming ని Legislation వల్ల నిరోధించడం సాధ్యంకాదని అన్నారు, దానికి details కావాలనిచెప్పి రాష్ట్రంలో ఎంతమంది రెండోపెళ్లి చేసుకున్నారో లెక్కచెప్పండి అని అడిగితే, అది సాధ్యమైనసంగతేనా ? కొంతమంది ప్రైవేటుగా పెళ్లిచేసుకొనివుంటారు. ఇంకా కొంతమంది పబ్లికుగా పెళ్లిచేసుకొని వుంటారు. ఇటువంటి details ఎవరు చెప్పగలరు ? ప్రభుత్వంకూడ సేకరించి యివ్వలేదు. అందువల్ల యిటువంటి Social legislation వచ్చినప్పుడు కొన్ని విషయాలు సాధ్యపడనివి వుంటాయి. అదేమాదిరిగా యీ బిల్లుకుగూడా సాధ్యమయ్యే వివరాలు ప్రస్తుతానికిలేవు.

SRI P. SUNDARAYYA :—ఆ సంగతి ప్రభుత్వం చెప్పలేకపోయినా, వెంకట్రావుగారు చెప్పగలరు.

THE HON. SRI K. VENKATA RAO :—నాకు జ్యోతిష్య ప్రవేశము వుంటే జరగబోయే దాన్ని గురించి చెప్పలనేమోగాని, జరిగినదాన్ని గురించి చెప్పలేను. సుందరయ్యగారు యీ బిల్లు విషయములో అడిగిన ఎకరాలు యీ రాష్ట్రములోనే కాదు, మరి యేరాష్ట్రములోగూడా తీసుకొనిరాలేరు. అవి తీస్తుకుని రావాలంటే, అసంభవమే అవుతుంది. అటువంటి details సేకరించాలంటే, కొన్ని సంవత్సరాలు పడుతుంది. అందువల్ల అటువంటి అసంభవమైన details కోసము యిప్పుడు పేదప్రజానీకానికి, బీదప్రజానీకానికి ఉపయోగించే యీ

Sri K. Venkata Rao] [5th December 1955

legislation ను యీ రకంగా delay చేయటానికి ప్రయత్నించవద్దని అంటు న్నాను. రేపు ప్రొద్దున మరల యింకా చర్చించవలసిన విషయాలు చాలావున్నవి. కాబట్టి యీ రోజున దీన్ని గురించి ఆటంకపరచవద్దని నేను కోరుతున్నాను.

SRI P. SANKARAIAH :—అధ్యక్షా, ఈనాడు శాసనసభలో చర్చించటానికి ఎప్పైనా ఒకబిల్లును ప్రవేశపెట్టేటప్పుడు, అది యిగ్లీషుభాషలోవుంటే అర్థముకాదు గనక దాన్ని తెలుగులో అచ్చువేయించి యివ్వండి అని అడిగితే, అది కాదుఅని చెప్పడము. జరుగుతున్నది. పోనీ, దాన్ని ఒక Statement రూపము లోనైనా తెలుగుభాషలో సభ్యులకు అందజేయకుండా, దాన్ని సభ్యులకు పూర్తిగా అర్థము చేసుకొని చర్చించటానికి వీలులేకుండా ప్రభుత్వము చేయడము, బిల్లులు యింగ్లీషులో వ్రాసుకొనివచ్చి, వున్నది వున్నట్లుగా ప్యాసుచేయించుకొని పోవడము సబబుకాదు. ఈనాడు ప్రభుత్వము ప్రవేశపెట్టినబిల్లుకూడ యింగ్లీషులోవున్నది. అది తెలుగులో అనువదింపజేసి అచ్చువేసి సభ్యులకు యివ్వలేదు. ఏదైనా వివరాలు కావాలంటే, అవి సాధ్యపడవని అంటారు. కాబట్టి యీ బిల్లుకు వివరాలు యివ్వ వలసిందిగా కోరుతున్నాను.

THE HON SRI K. VENKATA RAO :—నేను యీ బిల్లు విషయమై అంతా తెలుగులో చెబుతాను. చర్చ కొంతముందుకు సాగివెళ్ళనివ్వండి:

MR. SPEAKER: There is another motion of the Hon. Minister. Let that motion also be moved, so that both motions may be before the House for discussion.

THE HON. SRI K. CHANDRAMOULI :—Mr. Speaker, Sir, I move—

> That the Select Committee on the Madras Estates Land (Andhra Amendment) Bill, 1955 may sit at such places as the Chairman may think necessary.

MR. SPEAKER :—Motion moved :

> That the Madras Estates Land (Andhra Amendment) Bill, 1955 be referred to a Select Committee.

> That the Madras Estates Land (Andhra Amendm Bill, 1955 may sit at such places as the Chairman may think necessary.

The Rajah Sahib of Vizianagaram will initiate the debate.

[5th December 1955

SRI P.V.R. GAJAPATHI RAJU .—Mr. Speaker, Sir, the Bill before the House to-day is very interesting for some of us in the Opposition. Speaking for a person like myself, in a way, we feel closely connected with this bill ; because a portion of our life—well, it was not a substantial portion—but certainly quite some time was spent in furthering the interests of those who are to benefit under this Bill Having gone to jail on this issue, and also in the process of going to jail acted both heroically and as a coward—I want to use the word 'coward', because when we go to jail we are not very very brave—till we go to jail we are brave, but once we go to jail, we become coward—I do not know in the jail one becomes a coward , I do not know what the experience of Congressmen is in this issue (Several Members . It is not our experience) (The Hon. Sri K. Venkata Rao : Because we repeated the operations, the Rajah Sahib says so.) Quite right , perfectly all right. But as far as I am concerned I am stating the moral psychology, and many persons may not admit psycho-logical truths to themselves , but possibly only in the sub-conscious can they accept that they are essentially cowards, because all men are cowards (Loud and continued laughter) After we complete in action only, do we get wise on the event. To-day I feel I should have spent a few more months in jail, possibly six months or an year ; then it would have produced a better Bill by the present Government—better in the sense it would have been more purposeful and would have achieved what one desired. After all, when one goes to jail and wants something to happen one would hope that at least fifty per cent of the endeavour would be fulfilled. In the particular instance in which I was sent to jail I do not think even one per cent benefit will accrue out of the present Bill. This is not an exaggeration, for the three thousand odd villages that exist throughout Andhra—roughly three thousand villages—my friend, Sri Sundarayya wanted to know the figures , I do not know it myself, but I am told, roughly there are three thousand villages. Therefore I would say, Karivena symbolises the futility of this legislation. First and foremost, Section 7 (1) of this

Sri P. V. R. Gajapathi Raju] [5th December 1955

Act invalidates all questions of villages like Karivena. The Hon. Minister has quoted very seriously clause 2 of section 7 in his speech to the Assembly today. Clause 1 of section 7 invalidates any possibility of benefit to, call them inam ryots, tenants or whatever terminology you want to use for persons such as in Karivena village First and foremost if we are going to make a distinction between grants of whole-village inams on the one hand and inam villages having fifty per cent cultivable or arable land, grant of that fifty per cent or more on the other hand, then within this range between fifty per cent and cent per cent, a village like Karivena would be completely exempt ; because by legal action so far having been exempt between 1948 and now, it would not in any manner be affected by this legislation. Clause 2 only envisages that existing cases alone can be stayed. Therefore in instances of such villages where already kudiwaram right has already passed through an act of court of law or through a decision in a special tribunal that may have been appointed by the State, from the Zamindari Abolition Bill, 1947 up to now—such instances would be negativated.

Further the very basis of decision of what is to be a fifty per cent village and more—the very definition itself, has been so worded that ultimately historical research would have to be gone into, as to when a grant was made, whether the fifty per cent applied to'the land then actually under cultivation or whether it applied also to the arable total extent of the village being cultivable, and for that one would have to take into consideration the back records of the necessary village waste, before this fifty per cent principle is to be enforced. Thus if a grant was made a hundred years back and if it can be proved by some manner that at the time of the grant the total extent of the village cultivated was more than fifty per cent, then to-day such villages would only be abolished. But if to-day the inam in the village was less than the total extent of the land cultivated in the village it would not be abolished. Between an interpretation as to the time of the grant and to-day

the confusion would arise. So first and foremost that confusion has to be eradicated. A very clear definition must be put in. It is not that I approve this saving clause. I would not go further into the whole question of inams. Before rising to speak to-day I had told the Hon. Minister that I would not like to go into the details of the clauses of the Bill. The Hon. Minister himself went into quite a number of details in a note prepared by the office It is difficult to match the precise information of a note. You will appreciate, Sir, if one is allowed to prepare his speech at home, and if one is a regular professional lawyer familiar with the twists and turns of the various legislative enactments and the controversies on land, then alone it may be possible to match fact for fact. But as things are to-day I feel that I should merely talk in general terms. First and foremost would be the confusion that Government makes between melwaram on the one hand and kudivaram on the other hand. The Hon. Minister while speaking on the Bill stated that in 1947 when the estates were abolished certain inams were expressly exempted because it was felt that two-fold compensation may have to be paid both for the melwaram right and the kudivaram right. I do not know how this question does arise. When the zamindari system was abolished, and it must not be forgotten that the inamdari system formed part of the larger system of zamindaris and that much of the origin of the inamdars was zamindari in origin. In the case of the same Karivena village in which we did our Satyagraha King Prataparudra is supposed to have granted that inam, and the people who own the land to-day—the dynasty of Prataparudra has long since disappeared from the face of earth, but those gentlemen who obtained the grant, because they were court astrologers to Prataparudra are able to continue their lives possibly by the magic of the stars, if I may so put it.

Therefore, when the zamindari system itself has been abolished on the one hand, to try and continue the inamdari system would be anomalous. Apart from that, the question

Sri P. V. R. Gajapathi Raju] 5th December 1954

of trying to distinguish between the malewaram right and the kudiwarm right was completely covered by the Madras Estates Land Act, as far as I know. In deciding what compensation should be given for merely the malewaram right, quite a number of arguments in justification were put forward by the Congress party. At that time, if I may take back this House, it was rightly stated that compensation for tax collecting need not be fundamental and might be merely in the nature of a rehabilitation grant. In many instances, we went to the extent of saying, and I still hold it, that much of the quantum of the compensation for the right to tax has been excessive not only in Andhra, but elsewhere in India also. That being the case, to try and combine compensation for malewaram on the one hand and at the same time accept the concomitant that the kadiwaram right still vests in the Land Lord, becomes double payment and can only be approved by mental gymnastics. According to the Bill. we are expected to leave the land within the hands of an inamdar, give him all the rights which previously existed and then pay him compensation for the malewaram right. I can understand the doctrine of compensation for malewaram taking place and one can justify it But I cannot understand paying compensation for malewaram right and at the same time vesting the kudiwaram right in the Land Lord. It is just like buying a house from a man and giving it back as his absolute property. This is roughly what was contemplated in the statement of the Hon. Minister for Land Revenue. I ask: how can you pay for malewaram right and yet pay for kudiwaram? The question does not arise at all. Therefore, one has to have a precise definition of whether one is 'compensating malewaram' or at the same time denying the inamdar of hisku diwaram. If we are denying the inamdar of his kudiwaram right, then we can go into the question of compensation one way or another. If kudiwaram still exists in the inamdar even after the institution of inamdari was abolished, what it really means is that

5th December 1955] [Sri P. V. R. Gajapathi Raju

the name inamdar is being changed and the kudiwaram right by the inamdar would get, in other words, enfranchised into ryotwari right that exist elsewhere in the State of Andhra. In other words, if it is a question of an inamdar who had malewaram in 20 acres plus kudiwaram in 20 acres and merely exchange his kudiwaram in inams to that of ryotwari patta, and if that is the principle, I can understand and accept. But in the whole process one confuses issues by virtue of other facts. If it is a question of Land reforms, I can understand and there is no mincing matters as far as I am concerned. As far as high Tax considerations are involved and as far as cammunal and capitalistic considerations are involved, then, of course, you can do both malewaram and kudiwaram. Let us be clear in our minds. On the one hand, land reform is being attempted. What is it we are attempting in this country ? What is our ultimate ideal ? Do we want a uniform Land Tenure System from either right or wrong, we can administratively develop the pattern of our agriculture to a certain position? What is now being done is, piecemeal part legislations or being attempted and the justifications are brought in on the basis of equity ? What is equity in terms of to-day and what is equity in terms of to-morrow ? What is equity in this country ? If I am to be honest, in our nation equity is caste-war, equity is class-war and equity is communal-war ? Is there equity in Hindu society which has serfs in Harijans in it ? On the other hand, there is my caste, Brahmins and Vaisyas. I do not mince my words and, mark me carefully, we are as a religion non-equitous. We had never been equitable; and when we became rigid in our foundations we collapsed. Because of equilateral law, Islam was able to spread historically from North to South. Therefore, in terms of modern industrialisation, this dead weight of history lies heavy on our shoulders and we cannot decide to become a modern nation because we are communal. Every decision in any portion of our life in this country is communal, whether it is the question of ministry formation or

any thing, not only in our state, but also in any state in India. If the process is to produce equity, let us have a conscience equity I am not asking the widows of the high cast people to go into the streets. It is not my argument and let me be absolutely clear. Let the kudiwaram be granted to genuine owners of land. I say here and now, if there is any inamdar who is cultivating and who has given proof that he has been cultivating, let him take the ryotwari patta. (Interruption) I don't think that Congress members of Andhra talk of socialistic patterns which the Congress Leader Mr. Nehru talks. I think no member of the Cabinet ever talked of them and I don't think Mr. Gopala Reddi talked about it in this House or outside. Any way, psychologically speaking, words have a magic of their own. You use a word and then you act according to that word. What I am trying to point out is, I have no objection personally if the Government give kudiwaram right to all inamdars. I am not pleading for one section against another. I want a clean slate in this country. Therefore, let the Government give ryotwari pattas to every man who claims that he has got kudiwaram right. I will go further into the question of kudiwaram later. After all there is a misnomer. What do we mean by kudiwaram ? Is it notional right to regulate cultivation or is it the act of cultivation ? There are two definitions for kudiwaram, the right to regulate cultivation may be a definition for kudiwaram, Right to own exclustively without State interference is malewaram. After all, this malewaram emanated from some sort of service, taxation. The inamdar does not pay even land revenue to the State, he pays merely quit-rent and therefore has kudiwaram right. Therefore, this kudiwaram is two-fold, the right to regulate cultivation , an evil I as a socialist object to. The other right, the right of cultivation or the act of cultivation, I accept.

And therefore the inhuman aspect comes in. Just as the High caste of India has made live animals in our society for thousands of years, the right to regulate cultivation is

producing animal in our agriculture sector and I want this system of the animal to be abolished. Please remember that. And it shall be abolished whether the Congress party stands in its way or not, because you cannot build a modern nation with half slave and half a free man. The half slave and half free is as much economic as cultural. Therefore, if the kudiwaram means the cultivation operation, let us give pattas to our Andhras. Give them any number of pattas. In the instance of a widow I shall be charitable, because I tell you that I am one of those persons who never asked question after question and plead for personal importance if somebody comes and says this wrong has been done to me and that wrong has been done to me. On principle, I never come and ask a short notice question or send them, because I am interested only in the larger issues and the Social issues and therefore I will not bring applications on behalf of widows one way or the other and if you should give patta to a widow, even though she does not cultivate herself. I will approve of it. Go ahead. I do not mind that. These things you please do. After all, there should be social equity. It is not merely a question of producing a sort of miniature violence in society. Let us have that system in our country. Let this Inam Bill abolish the institution of inams completely. Whether it is intended or not, let it do so because we can amend it only in our Select Committee.

THE HON. SRI K. VENKATA RAO —You cannot do it.

SRI P. V. R. GAJAPATHI RAJU :—Mr. Venkata Rao says I cannot do it. I do not know if he follows the pattern of the usual legalistic approach to the problems.

THE HON. SRI K. VENKATA RAO :—Yes. You are in a Legislative Assembly only to bring in legalistic problems.

SRI P. V. R. GAJAPATHI RAJU :—I know Sir. But the will is greater than the law because will makes law.

THE HON. SRI K. VENKATA RAO :—That can be demonstrated outside this House.

SRI P. V. R. GAJAPATHI RAJU .—I have not shown my will against you physically but only in terms of talk.

THE HON. SRI K. VENKATA RAO :—That you can never show.

SRI P. V. R. GAJAPATHI RAJU :—I hope that Government will not be changed physically. I do not believe in God's doctrine, I am assure you.

THE HON. SRI K. VENKATA RAO :—Nor am I afraid of it.

SRI P. V. R. GAJAPATHI RAJU :—I do not know. Not of me any way. But there are others who are quite capable of doing it, just as I think some one here challenged me the other day that we could do nothing about it if the Government shoots indiscriminately, so what. If the opposition shoots at some future date who knows ? So as I say let there be a genuine approach to abolish all these intermediaries. Further, I would like to put it this way. We are thinking in Andhra in terms of comprehensive legislations. I think you have appointed Sri Lakkaraju Subbarao Committee, if I am not mistaken, The report is being delayed.

MR. SPEAKER :—It has announced its report.

MR. P. V. R. GAJAPATHI RAJU :—But I still hold it is being delayed, because one of the finest ways of prolonging the question of land reform is to put what is known as stages of difficulties in the way. You produce this new Bill. Legalistically speaking Mr. Vankata Rao is correct. You will pass this Bill. Further, to get rid of the new type of vested interests you are producing, it will take 10 years. This I say is a defence mechanism for other questions that take place as far as land is concerned. When you are producing an intermediary body of vested interests owning the melvaram plus the kudivaram, what are you saying ? So far as the kudivaram is concerned, only from 1947 up to now the rent reduction applies. In the case of future from the inception of the

Bill in the future if there is supposed to be sub letting of the kudivaram, rent reduction will not apply. That is your statement. The Hon. Minister said that rent reduction alone will apply for all questions from 1947 to now. From now onwards, a new system will be developed. Wherever the kudivaram exists in the hands of the inamdar, more than 90 per cent of all the villages in Andhra already, the kudivaram has gone into the hands of the inamdar. In such instances, the cowle between the kudivaram right owner (if I may put it that way) and the tenant who will work under the inamdar shall be regulated not under Statute by this Government but by an agreement between the kudivaram holder and the ryot. Now this will produce a situation which is worse than the Mirasidar situation in Tanjore. Please realise that fact. At least, I can understand Government thinking in terms of enfranchising these inams (those that are not being abolished) and regulating the quantum of rental between those who cultivate on one hand and those who will have the right to regulate cultivation. But here because the notional kudivaram has already passed into the hands of the inamdar, you are going to produce a section of what you may call agricultural serfs as far as the remaining inams are concerned.

Furthermore, as far as the comprehensive land legislation is concerned, how are you going to regulate the question of minimum land- holdings. How are you going to regulate the question of sharing crop between the large ryot on the one hand and the cultivating sub-tenant on the other hand. After all, from the Planning Commission downwards now certain principles have been laid. First and foremost principle is the equity or an equitable land distribution in our State. Let us have land distributed. But how can you have land distribution when you are creating consciously an intermediary barrier of time such as species ? Apart from the fact that human beings of

one character or another will own these inams, it is a time barrier also. Specie is meaningless because we protect time through species. That is process of history and evolution; and therefore you use the high class species to stop the time consequence of land reform in our State and by creating this thing before the Commission's report alone is published, I say that not one of the pious concepts or precepts of the Commission can be implimented. I am quite sure that all Commissions in this country express pious hypocracies and nothing else. They never fulfil a single word of what they attempt to do and more so in the case of Andhra and it is a tragedy; and the only way we can solve is to rise above ourselves and solve the issues. I want to go even further. Mr. Kala Venkata Rao has thrown a challenge that this Bill is before the house and therefore has to be passed and that it cannot be changed. I saw here and now that if you are prepared to change the Bill, we are prepared to wait a month or two months. If you are prepared to completely change the approach of the Bill and if you say for some legal reason you cannot do it now, shelve this Bill and bring a new Bill. We do not mind. We are prepared to accept and I, on behalf of my party assure of that. But remember one thing. Do not think that by giving legal concessions to the people you can escape the clamour for land in this country. Year by year it rises and you are as conscious as we are that ultimately the land of a village must become either a collective or a co-operative in this nation. There is no alternative to it, because the means of subsistence—and we are an agricultural people—have to be shared equally by all of us. A little that we have must be shared in poverty if necessary. There cannot be arguments of plenty for the few and debts for the many. There cannot be living dead people walking around in this country and therefore something is going to be done about it. Please try and do something about it immediately. Do not waste opportunities and you will be unnecessarily betraying the people if you do so. I have spent some time

Sir, giving generally my feelings on this Bill. On the regular debate after it goes to the Select Committee. I shall reserve my remarks. Thank you.

THE HON. SRI K. VENKATA RAO:—అధ్యక్షా, గౌరవనీయులైనటువంటి Revenue మంత్రిగారు యివ్వాళ యీనాములకు సంబంధించినటువంటి ఒక సవరణబిల్లు మనముందర పెట్టారు. యీబిల్లు ఎస్టేటురద్దు చట్టానికి సవరణకోసం ఉద్దేశింపబడినదే గాని, యినాంల సమస్యా పరిష్కారానికిగాని దేశంలో ఉన్నటువంటి భూసంస్కరణలకుగాని యిది ఉద్దేశింపబడలేదు. ఇప్పుడు విజయనగరం మహారాజా సాహేబుగారు మాట్లాడుతూ వారికున్నటువంటి ఉన్నతమైనటువంటి భావాలు, తత్సంబంధమైన విషయాలూ చెప్పారు. ఎస్టేటు రద్దుచట్టంలోని section 3, (ii) (d) సవరణకోసం ఏర్పాటుకాబడిన యీబిల్లు ఏ అవసరంచేత ఏర్పాటు చేయబడినదో నేను మీకు మనవిచేస్తున్నాను. వారు దానిని legal interpretation అనవచ్చు. నిజమే, యిక్కడ Legislative Assembly లోనే legality ఉన్నది. ఇక్కడ మనం కూర్చున్నది శాసనాలను తయారుచేయడానికి, శాసనాలయొక్క స్వరూపం బహిరంగంగా యితరప్రదేశాలలో జరుగవలసినవేగాని శాసనసభలో విప్లవాలుండవు. భావాలు విప్లవపూరితమైనప్పటికీ వాటిని అమలుపరచడానికి కావాలి. తగినకోటు, చొక్కా, లాగు తొడిగితేనేగాని విగ్రహానికి అందం ఏర్పడదు. అందువల్ల యిదివరకు తయారు కాబడినటువంటి యినాంలకు సంబంధించిన శాసనాలలో కొన్నిలోపాలను మనం గమనించడంతో ఆశాసనం దేశంలో ఉన్నటువంటి న్యాయస్థానాలలో నిలువడంకోసం యీసవరణ తేబడిందిగాని రాజాసాహేబుగారు చెప్పినట్లు భూసంస్కరణలు దీనిద్వారా పరిష్కరించే ఉద్దేశంపలేదు కనుక యింకోసారి భూసంస్కరణలు చేసేముందు వారుచెప్పేటటువంటి సలహాలను మనం విపులంగా ఆలోచించవలసి ఉంటుందని మనవిచేస్తున్నాను. ఇదివరకున్నటువంటి Estate Land Act లో ఉన్నటువంటి ఒక clause యొక్క పరిస్థితిని నిర్వహించడానికి యీబిల్లు ఉద్దేశింపబడినది. 1948 లో పాస్‌చేసిన Estate Land Act ఏ ఉద్దేశములో చేయబడివున్నదో ఆ ఆశయాని అడ్డంకులు ఏర్పడ్డాయి. కనుక వాటిని తొలగించడానికి మాత్రమే యీ బిల్లును తెచ్చారనే విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. ఈ పరిస్థితి ఎందుకు ఏర్పడింది అనేటటువంటి విషయం గమనించుకోడం అవసరం. మేలువారంహక్కు, కుడివారం హక్కు అంటే ఏమో చాలామందికి తెలుసును. అయినప్పటికి కుడివారంఅంటే ఏమిటో మేలువారంఅంటే ఏమిటో యీరెండింటి స్వరూపాలు యీబిల్లుకుసంబంధించి

Sri K. Venkata Rao] [5th December 1955

ఎలాఉంటాయో మనవిచేస్తున్నాను. రాజావారు చెప్పినట్టి సాంఘిక చారిత్రక ఉద్దేశములతోటి పరుగెత్తే గుఱ్ఱంతోటి ఆకాశంలో ఎగిరేయత్నం యివ్వాళ నేను చేయదలచుకోలేదు. ఈబిల్లుకు ఆధారంగా ఒకసిద్ధాంతంకూడా ఉన్నది. రాజా సాహేబుగారు ఏమన్నారు? Compensation Excessive అని ఒకమాట ఉపయోగించారు. ఇదివరకు యిచ్చినటువంటి నష్టపరిహారం చాలా హెచ్చుఅని దానిఅర్థం. ఈ నష్టపరిహారం హెచ్చని నాకు అనిపించడంలేదు. ఆంధ్రరాష్ట్రంలో మద్రాసు రాష్ట్రంలో జమీందారులకు యివ్వనిర్ణయించిన 12½ అంటే ఎకరానికి 6 రూపాయలచొప్పున యిస్తున్నారు. జమీందార్లు యిదివరకు కొన్నిచోట్ల ఎకరానికి 65 రూపాయలుకూడా ఆ రోజులలో వసూలు చేసేవారు. ఇదివరకు జమీందారులకన్న పన్ను వసూలుచేసేహక్కు రద్దుచేసి ఎకరానికి ఆరురూపాయలు ఒకసారియిస్తే ప్రతిసంవత్సరం 60 రూపాయలు వసూలుచేసేదాంతో పోల్చిచూస్తేయిది Excessive అనడం ఆశ్చర్యంగా కనిపిస్తున్నది. కాని నాకు రాజావారినిగురించి తెలుసును. మొదటినుంచీకూడా అసలునష్టపరిహారం యివ్వవద్దుఅనే వర్గంలోనివారు రాజా సాహేబుగారు. ఆ విషయం అందరికీ తెలిసినదే. ఆ రోజులలో సంబంధం ఉంది కనుక. రాజాసాహేబుగారితో కలిపి 30 మంది జమీందార్లు ఒకరోజున Government వద్దకు deputation వస్తే 29 గురు పరిహారం ఎక్కువ కావాలనో, అభివృద్ధి చేయాలనో చెబితే రాజాసాహేబుగారు ఒక్కరూమాత్రం compensation వద్దుఅని చెప్పారు. వారితో వచ్చినవారు కుర్చీలో తెల్లబోయారు అయిదునిమిషాలు. "ఏమిట్రా మనందరికంటే పెద్దజమీందారు compensation వద్దంటే మిగిలిన 29 గురు ఎలా అడగడం?" అని. అందుచేత వారిభావాలు ఎలాంటివో ఆలోచించుకోవచ్చు. ఈబిల్లుతోటి నాకు మొదటినుంచీ సంబంధంవున్నదికనుక రెండుమాటలు మనవిచేస్తున్నాను. ఒకటి "police powers" అని "eminent domain" అని రెండుమాటలు ఉన్నాయి. Eminent domain అంటే రాజ్యానికి అవసరం అనుకునేటపుడు ఏ భూములైనాసరే వారు నిర్ణయించినటువంటి ఖరీదుకు కొనడము కోర్టువారితోటి సంబంధంలేకుండా అమెరికాలో ఒక judgment ఎంతవరకూ వెళ్ళిందంటే ఒకఎకరం భూమికి ఒకరూపాయియిచ్చి కొన్నప్పటికికూడా అది eminent domain అని చట్టం వర్తిస్తుందని Supreme Court Judgment చెప్పారు. భూమిమీద వున్న హక్కునుగాని భూమినిగాని ప్రభుత్వం తీసికోవచ్చు.

'Police powers' అని ఇంకొకటి ఉంది. అంటే ప్రభుత్వానికున్న అధికారంతో భూమి ఖరీదు తగ్గించడము. అది ఇప్పుడు మనము తలపెట్టునది. Police

Powers అంటే ఏమిటి ? ఎకరామీద సాలినా 30 రూపాయిలు అని ఉన్నదను కోండి ఈ 30 కి రెండు, మూడు రెట్లు compensation ఇవ్వడము ఈ 30 పన్ను 3 రూపాయిలకు తగ్గిస్తున్నాము. ఈ మూడు రూపాయలను ఆధారంగా తీసుకొని compensation ఇచ్చామనుకుంటే హెచ్చు పరిహారం రాదు. Exercise of police power అంటారు. ఆ విధానం పైననే ముందరగా stateల యొక్క ఖరీదును Rent Reduction Actవల్ల తగ్గించివేశారు. అందువల్లశిస్తు 65 రూపాయలనుంచి 6కు వచ్చింది. 5 బస్తాల ధాన్యం శిస్తు ఇచ్చే భూమి శిస్తు 5x15=75 రూపాయలనుండి రు. 5 లకుతగ్గిపోయింది. అందువల్ల 5 రూపాయిల మీద compensation వేస్తే 75 మీద ఇవ్వక్కరలేదు. ఇది దీనిలో సిద్ధాంతము. దాని ప్రకారం నడిచింది ఇంతవరకు. అయితే ఈమధ్య కొన్ని మార్పులు ఈయడంవల్ల వారి అభిప్రాయాలు చెప్పడంవల్ల అనుకున్న పద్ధతి సాగక-ఆ కరివెనలోనో, ఇంకో అగ్రహారంలోనో Rent Reduction Act కు అడ్డు వచ్చింది. ఆ అడ్డంకులను సవరించడానిక ఈసవరణ బిల్లువచ్చింది. నేను ముందుగా రాజాగారికి ఒక హామీ ఇస్తున్నాను. భూసంస్కరణాలను తీసుకురావడం నిశ్చయము. భూసంస్కరణ బిల్లుకు పట్టాదారుకు అతని క్రింద ఉన్న రైతుకు ఉపయోగించే కొత్త పంధాల ప్రకారం వారికి ఉండే సంబంధ బాంధవ్యాలను శాస్త్రరీత్యా నిర్ణయం చెయ్యడము అతి త్వరలో జరుగుతుంది. ఈ బిల్లువల్ల కరివెనకు ఏమీ ఉపయోగం జరుగలేదని రాజాగారు అన్నారు. నేను దాని గురించి legal examination చేయించాను. నా అభిప్రాయములో ఈబిల్లు ప్యాసు అయిన తరువాత కరివెనకు Rent Reduction Act తప్పకుండా Apply అయి తీరుతుంది అని.

SRI P. V. R. GAJAPATHI RAJU :—The cultivation in Karivena in 1947 was by the ryots. To day, because of the legal hold that the inamdar has got through courts, he has got possession. According to section 1 (7) of the present Act, any decision that is already taken previously shall not be questioned. Therefore, the land in Karivena or the kudiwaram right vests in the inamdars. Previously the inamdar had only the malewaram right.

THE HON. SRI K. VENKATA RAO :—ఆ interpretation సరిఅయినదని నేను అనుకోను. నాకు వచ్చిన legal interpretation ప్రకారము ఈ బిల్లు ప్యాసుకాగానే కరివేన రైతులకు Rent Reduction Act apply అవు

తుంది. అందుకోసము మేము retrospective effect ఇచ్చే clause ను పెట్టడానికి అవసరం ఏర్పడింది. నేను చెప్పిన ప్రకారం జరుగకపోతే దానికి సంబంధించిన సవరణ చెయ్యడానికి అభ్యంతరములేదు.

SRI P. V. R. GAJAPATHI RAJU :—If I may say so, the Government may take the legal advice of their own Congress member who defended the Karivena ryots against Srotriamdars. It was Mr. Ayyapu Reddi. Let him be the legal adviser for the Government in this matter, he is here, and he will tell you whether the ryots will get any hold or not.

THE HON. SRI K. VENKATA RAO :—అయ్యప్ప రెడ్డిగారు ఈ సభలో ఉన్నంత సేపు కాంగ్రెసు సభ్యులు నిర్ణయించిన సూత్రాన్ని బలపరుస్తారు. అంత మాత్రం చేత వారి client తరపున వాదించే హక్కు పోగొట్టుకోలేదు. M.L.A. అవడంవల్ల వారు ఆ హక్కు పోగొట్టుకోలేదు.

ఇప్పుడు ముందర చర్చకు వెళ్ళేముందు రెండు మూడు మాటల అర్థములను తెలుసుకోనవలెనని సభ్యులకు మనవిచేస్తున్నాను. Inam Estate అంటున్నారు. అది legal పదముకాదు. ఏమైనా జమీందార్లు, ఇనాందార్లు ఉండవచ్చును కాని అని న్యాయశాస్త్రి రీత్యా సరియైనమాటలు కావు. అందుచేత మనంచేసే చట్టాల్ని ఏస్టేటు రద్దు చట్ట మని పిలవాలిగాని దానికి జమీందారీ Inam తో సంబంధములేదు. ఏది estate, ఏది కాదు అనేది ఇప్పుడు మనం నిర్ణయిస్తున్నాము. 1908 నుంచి ఈనాటివరకు అది జ్ఞాపకంవుంచుకోనండి. ఎస్టేటని దేనిని అంటామో గుర్తుంచుకోవాలి ఆ estate లో వ్యవసాయం చేసేవారికి occupancy హక్కు వస్తుంది. అనుభవించే హక్కు ఆధీనములో ఉంచుకొనే హక్కు అవుతుంది. ఈ విషయము జ్ఞాపకము పెట్టుకోనవలెను.

1947-48 లో జరిగిన చట్టము ఫలితముగా అన్ని estate లకు పన్నుల తగ్గింపు అమలులోనికి వచ్చింది. కొన్ని estates మాత్రము రద్దు అయినవి. ఎస్టేటు అన్నవి అన్నీ రద్దుకావు కొన్ని రద్దు అనుతవి. Estates అన్నా కాక పోయినా Whole Inam Villages కూడా 1926 లో estates లు అన్నారు. కనుక వాటికి పన్నులు తగ్గింపు చట్టం వర్తిస్తుంది. కాని ఫలాని ఫలానివి estate లు కాదు అని కోర్టువారు జడ్జిమెంటు చెప్పడంవల్ల కొన్నింటిని estate

నిర్వచనంలోకి తీసుకురావడానికి ఈ సవరణ బిల్లు తీసుకురావడం జరిగింది. కొని కొన్ని ముఖ్యమైన మాటలను మనంగుర్తించుకోవాలి.

(1) గుడి కట్టు అంటే గ్రామ వైశాల్యం.

(2) కుడివరం అంటే దున్ని పండించుకునే హక్కు.

(3) మేలువరం అంటే పన్నులు లేక శిస్తులు వసూలు చేసుకునే హక్కు ఈ మాటలు జ్ఞాపకం ఉంచుకోవాలి.

Sri P. V. R. GAJAPATHY RAJU :—Regulate చేయండి.

THE HON. SRI K. VENKATA RAO :—వీరు Distinguish చేసేరు రెండింటి మధ్యను. That is the distinction between the tiller of the soil and one who owns the pattas. That is the distinction we have to draw. 1908 సంవత్సరములో ఈ ఇనాం అనే పదానికి cl. 3 (2) (d) లోని " where the grant of a village in Inam was of the land Revenue alone to a person not owning the Kudivaram within village was an estate అని నిర్వచించారు అంటే గ్రామం అంతా ఇనాము పట్టాగా ఒకరికి ఇచ్చి ఉండాలి. భూమిమీద శిస్తు వసూలు చేసుకునే హక్కు ఒకరికి ఉండవలెను. పండించుకునే హక్కు ఆయనకు ఉండకూడదు. అటువంటి ఇనాం గ్రామాలను estate గ్రామాలని 1908 లో నిర్ణయము చేసినారు. ఇప్పుడు ఆ చట్టంలో . కొన్ని గ్రామాలను estate లు అన్నారు కొన్ని కావన్నారు. జమీందారీ గ్రామాలు మొఖాసాలు, జాగీర్లు అనేకం ఉన్నాయి. వీటన్నింటిని estates అన్నారు. యినాములకు సంబంధించినంతవరకు పూర్తిపట్టా అయివుండాలి, ఒకరికి యిచ్చి ఉండాలి. అతనికి భూమిలో పండించుకునేహక్కు ఉండకూడదు. అటువంటి గ్రామాలే estates అన్నారు. అటువంటి estates లో ఈ రైతులకు రెండు హక్కులు యిచ్చేరు. 1908 నాటికి భూమి రైతుయొక్క స్వాధీనంలోఉన్నా 1908 Act ప్యాసుఅయిన తరువాత ఎవరికైనా జమీందారు ఆభూమిని కౌలుకు యిచ్చినా అటువంటివారికి occupancy right ఏర్పడుతుందనే నిబంధనఒకటి 1908 భూమిరైతు possession లో ఉండాలి. ముందు possession లోకి వచ్చే టట్లు జమీందారు ఒప్పకోవాలి. పట్టాలు యివ్వడంవల్ల పండించడంచేసి ఉండాలని ఉన్నది. అటువంటివారికి right of occupation యిచ్చారు. అయితే

పన్ను చెల్లించినంతవరకు ఈహక్కు ఉంటుంది. పన్ను చెల్లించనపుడు దానిని రద్దుచేసే హక్కుకూడా జమీందారుకు ఉండేదిఉన్నది.

Occupancy right అన్నది మామూలువ్యవహారం కాదు. ఊరికే దున్నుకోడం కాదు. అది heritable. తండ్రినుంచి కొడుకుకు వారసత్వంక్రింద వెళ్లవచ్చును. Transferable by sale gift or otherwise అమ్మకంమూలకముగా గాని, దానంగాగాని ఇంకొకరికి చెందచెయ్యవచ్చును. అన్నిహక్కులు ఏర్పడివున్నవి ఈ Occupancy right అనేదానిలో.

అయితే యీనాము విషయాలలో ఇంత స్పష్టంగా యివ్వలేదు. 1908 లో "In the case of inam villages which became estates in 1908 recognised only the right of tenancy as then existed" అని అన్నారు. ఈబిల్లు అమలులోకి వచ్చేరోజున యీ రైతుకు యినాందారుకు మధ్యన ఏవిధమైన సంబంధం ఏర్పడివున్నదో ఆ సంబంధమే అంగీకరించారు. అందువల్ల కొత్త occupancy right యిదివరకు లేనివి, ఈ యినాంరైతుల ఒకళ్లమీదనే యివ్వలేదు. అది 1908 legislation. అందువల్ల కోర్టుకువెళ్ళే ప్రతివాళ్లున్ను యీ యినాంలో నాకు కుడివరం హక్కువున్నది. భూమిని దున్నుకునే హక్కు ఉంది అనేటటువంటి ప్రతివిషయంమీద కోర్టుకు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడింది. జమీందారీల విషయంలో అది వెళ్ళలేకపోయింది. ఇనాముల విషయంలో మొదటినుంచికూడా కోర్టులు రెండువిషయాలు తేల్చవలసి వచ్చాయి. యీనాము యిచ్చిన పట్టాలో ఉపయోగించిన మాటలు ఏమిటి ? వాటిఅర్థం ఏమిటి ? అలాంటి మాటలు గనుక ఉపయోగించి ఉండక పోయినట్లయితే presumptions ఏమిటి అనే విషయాలను కోర్టులు తేల్చవలసి వచ్చింది. Presumption అంటే పూర్వభావాలు, నేను తెలుగులో చెప్పితే అంతకంటే కఠినంగా ఉన్నట్లుంది. ఇనాందారుకు హక్కువుందని కోర్టువారు ముందరనే అంగీకరించడం పేరు, పూర్వభావం ఇది యేమిటిఅనే విషయంకూడ కోర్టులు తేల్చవలసివచ్చింది. మూడవవిషయం ఏమి వచ్చిందంటే అటువంటి హక్కులు యిక్కడ ఉన్నాయని నిరూపించుకోవలసిన బాధ్యత ఒకటి ఏర్పడింది. నేను క్రిందటిమాటు బిల్లుపెట్టేటపుడు ఏమి ఆజ్ఞ చేశానో, అలాగే ఇండియాలో రాజు అనేటటువంటి ఆయనకు భూమిమీద పన్ను వసూలుచేసుకొనే హక్కు ఒక్కటే ఉన్నది. గనుక రాజు యినాంయిచ్చాడు గనుక, యివ్వబడింది. పన్ను వసూలుచేసుకొనే హక్కుతప్ప, భూమిదున్నుకునే హక్కు లేదని, 1918 దాకా కోర్టులు జడ్జిమెంట్లు చెప్పింది. 1918 సంవత్సరంలో

Privy Council ఈ పూర్వభావాన్ని తలక్రిందులుచేసి, ప్రతివిషయంలోనూ, నిర్ణయించాలిగాని, యినాం యిచ్చినంతమాత్రంచేత ఇతనికి మేలువరంహక్కు యివ్వబడింది, కుడివరం హక్కు లేదని చెప్పడానికి వీలులేదని నిర్ణయించింది. 1921 సంవత్సరంలో Madras High Court వారు ఒక step ముందుకువెళ్ళారు. వారు మరీఘనులు. అసలు యినాంఅంటూయిస్తే దానిదోపాటు కుడువరం, మేలువరం రెండుహక్కులుకూడ యిచ్చివేశారని జడ్జిమెంటులో వ్రాసివేశారు. 1922 లో మళ్ళా, Privy Council వారు, మేముచెప్పింది మీరు తప్పుఅర్థం చేసుకున్నారు. ప్రతివిషయంలో నిర్ణయించాలిగాని, పూర్వభావంతోటి, రెండుహక్కులు రైతుకు యివ్వబడ్డాయి, అనేటటువంటి judgment చెప్పడం తప్పుఅని నిర్ణయించారు. అందుచేత uncertainty తేలకుండా, 1933 వ సంవత్సరందాకా నడచింది. 1933 సంవత్సరంలో మద్రాసు శాసనసభలో బొబ్బిలిరాజాగారు మొట్టమొదట యినాంబిల్లు ప్రవేశపెట్టారు. Bill 10 of 1934 దానిలో conferred occupancy in all the inam villages, whether the grant was of the melwaram or kudiwaram అన్నారు. ఆగ్రామంగ్రాంటు ఏలా అయినా ఉండినా అది కుడివరంఅయినా, మేలువరంఅయినా రెండుహక్కులు ఒకరి దగ్గర ఉన్నప్పటికికూడా, అది తప్పకుండా రైతుకు వెళ్ళిపోవలసిందే అనేటటువంటి నిర్ణయంతో 1933 లో బిల్లుపెట్టారు. అయితే యీబిల్లుకు ఆ రోజులలో వైస్రాయిగారు అనుమతి ఇవ్వవలసి వచ్చింది. వైస్రాయిగారు యివ్వమన్నారు. ఆ పాసైన బిల్లును, అనుమతించలేదు Act లో ఉండేటటువంటి యీ కుడివరంహక్కు రైతుది. మేలువరంహక్కు రైతుకు యిచ్చేశామన్నారు అందువల్ల రెండుహక్కులు ఒక్కరికే సంక్రమిస్తున్నాయి. ఈ మేలువరంహక్కు తీసివేస్తూ దానికి compensation ఇవ్వలేదు గనుక, ఈబిల్లు law కాదు, అని Viceroy గారు కారణం దానిమీద అప్పుడు దానిమీద ఏమివ్రాశారు దానిలో ఏ యినాందారుఅయినా తనకుయిచ్చిన పట్టాలో కుడివరంహక్కు, తనకువుందని Tribunal దగ్గరకువెళ్ళి నిరూపణగనుక చేసికొన్నట్లయితే ఆలాంటిహక్కు నిరూపింపబడనటువంటి రైతు ఒక యేడాది శిస్తుకనుక యినాందారుకు యిచ్చివేస్తే, ఆయన మేలువరంహక్కు చచ్చిపోతుందని చెప్పి వ్రాశారు అంటేఏమిటి, ఉదాహరణకు ఈవేళ నేనేమో ఈసన్యాసిబాబుగారికి 20 ఎకరములకు రైతుక్రింద ఉన్నాను. 20 ఎకరాలమీద 20 పదులు 2 వందల రూపాయలు ఇస్తున్నాను. ఆయన గనుక కోర్టుకువెళ్ళి రెండువందల రూపాయలు వసూలుచేసుకొనే హక్కు నాదగ్గరఉంది అని రెండువేలు ఖరులపెట్టుకొంటే, చివరన, నేను ఈ రెండువందలరూపాయలు ఒక్కమాటు ఇవ్వడం

Sri K. Venkata Rao] [5th December 1955

వల్ల, ఆయన హక్కు పోయి ఈ భూమి నాకు అయిపోతుంది. అదీ 1936 వ బిల్లు సారాంశం. ఈ బిల్లుక్రింద Special Tribunal వేస్తే ఏ ఇనాందారు వెళ్లు తాడు? ఇంత శ్రమపడి argue చేసుకుంటే రెండువందల రూపాయలు వస్తాయి. అందుకోసం ఎవరువెళ్ళడం మానివేశారు. ఈ పరిస్థితులలో ఉండగా 1934 నుండి 1936 వరకు రెండు సంవత్సరాలకాలం జరిగిపోయింది. ఈ విషయం ఈ retro-spective effect కోసం చెప్పవలసివస్తుంది. 1934 నుంచి బిల్లుచట్టంఅయ్యే ఈ మధ్యఉన్నవాళ్లని, ఇప్పుడు రాజాగారు చెప్పినట్లు ఎంతోమంది రైతులను గెంటి వేశారు. వాండ్లను గెంటకుండా protect చేయడానికోసం మూడు Amending bills పెట్టవలసివచ్చింది. ఈ Amending bills వల్ల ఎప్పటికప్పుడు గడువు పెట్టుకుంటూ వెళ్ళారు. కాని ఆగడువులోపల బిల్లు pass కాకపోయింది. అందు వల్ల ఈ మధ్యన తొలగింపబడినటువంటి రైతులకు protection ఇస్తూనేవెళ్ళారు. అందువల్ల ఏమైంది? 1936 లో బిల్లు అయినప్పటికి, బిల్లు ప్రవేశపెట్టబడిన తేదీకి, ఎవరైతే భూమిలో ఉన్నారో, అటువంటివారంతా రైతులయ్యారు. తరువాత 1945 లో ఈ చట్టాన్ని amend చేయవలసివచ్చింది. 1945 లో amend చేసి నప్పటికికూడ 1936 వ సంవత్సరంలో ఉన్నవారు 1945 దాకా ఉండవలె నన్నారు. తరువాత 1947 లో ఇపుడు 1955 లో సవరణలుచేస్తారు. గనుక, ఈ మధ్యన ఎవరైనా, Court interpretation వల్ల,తొలగింపబడినట్లయితే వాండ్లుకూడ restore చేసేటటువంటి హక్కు తీసుకొని రావడానికి, ఈవేళ restrospec-tive effect బిల్లులో పెట్టాం. దానినిగురించి పెద్దగొప్పగా చెప్పనక్కరలేదు. బొబ్బిలిరాజాగారు చేసినపని కాంగ్రెసు గవర్నమెంటు 1955 లో చేస్తే restros-pective effect ఏదో revolution అని చెప్పి కొంతమంది విమర్శించడం మాత్రం న్యాయమైన విషయంకాదని మనవి చేస్తున్నాను. ఇంకా వారి కేసు ఏమిటి? యీ మధ్యన 1847 మొదలు 1955 దాకా ఎవరైనా తెలియకుండా, కొనుక్కొని ఉంటారు. ఇనాందారు రెండు లక్షలుఇచ్చి కొన్నాడు. ఈయనకు నష్టంవస్తుందా లేదా అని 1948 Act క్రిందే ఇనాముEstate లు Abolition అని మొదలుపెట్టితే, మనకు మళ్లీ ఇది ఆ స్త్రీక్రింద వస్తుందని తెలివితక్కువవాడు కొనుకుంటాడుగాని, ఎవరు ఎరిగిఉండి బుద్ధిపూర్వకంగా పొరపాటుచేసి కొనుక్కునే వాడు ఎవడైనా ఉంటాడని అనుకోను, ఇది ఒకజవాబునాది. రెండవజవాబు ఏమంటే, మొన్న National loan అడిగారు. 99½ రూపాయలుఇస్తే 100 రూపాయల Bond ఇచ్చారు, 4 ఏండ్లకు, 15 ఏండ్లు వేళ్ళేటప్పటికి Depres-sion వచ్చిందా 99½ రూపాయలు 82 రూపాయలు అవుతుంది. దీనికి Premium

Sri K. Venkata Rao] [5th December 195

వచ్చిందా 110 రూపాయలు అవుతుంది. 110 రూపాయలు వచ్చేటప్పటికి గవర్న్మెంటుకు తిరిగి ఇస్తారా ? 82 రూపాయలు అయ్యేటప్పటికి గవర్నమెంటు మళ్ళీ 18 రూపాయలు ఇస్తారు. అందుచేత ఈ fluctuating value అసలు సృష్టిలో property కి attach అయిఉన్నది. అది స్థిరమైనా అస్థిరమైనా అందుచేత ఆ arguement hold చేయడానికి వీలులేదు. ఇంకా రెండవ importan matter నేను చెప్పతలచుకొన్నది ఏమంటే అసలు యీ హక్కులు ఇప్పుడ సుస్థిరం చేస్తున్నాం. అసలు ఎలాంటి ఊళ్లో చేయాలి ? Village అంటే ఏమిటి Whole inam village అంటే ఏమిటి ? అనేటటువంటి విషయంలోకి వెళ్లి యీ రెండో సమస్య తేలుతుంది. ఇప్పుడు మనం యీ సందర్భంలో యీ విషయాన్ని ఆలోచించాలి. Whole inam village అంటే గ్రాంటు ఇచ్చినపుడు, గ్రామ మొత్తంమీద ఇచ్చిఉంటారు అని వ్రాశారు. కాని తరువాత "గ్రామంఅంత లేదు. ఆ గ్రామంలో కొంతభాగం ఇంతక్రితం ఇనాంక్రిందో, లేకపోతే పోరం బోకుక్రిందో ఉన్నది. అందుచేత ఇది whole inam village కాదు. Estat అనేమాట apply కాదు. రైతుకు అక్కడ హక్కులేదని జడ్జిమెంట 1943 లో Leach దొరగారు తీర్పుచెప్పారు. ఆ ఇచ్చిన illustration కూడ చూడండి. ఒక ఊరులో 158 ఎకరాలు 23 సెంట్లు ఉంది. దానిలో ఒ ఇనాందారుకు, 120 ఎకరాలు 22 సెంట్లు పట్టాఇచ్చారు. మిగిలినభూమి యీ పట్టాలో వ్రాయబడి ఉండలేదుగనుక ఇది పుంతఅయినా, పోరంబోకుఅయినా తోంకఅయినా, ఏదైనాసరే, ఇనాం గ్రామంకాదు, Whole inam village కాదు, అక్కడఉన్న రైతుకు, యీ భూమిమీద హక్కులేదు, అని Leach దొరగారు judgment చెప్పారు. అలాంటి పరిస్థితులలో ఉండగా, ఇంకో గమ్మతుకూడా జరిగింది.

ఒక గ్రామంలో 200 ఎకరాలభూమి ఉన్నది. దానిలో 199 ఎకరాలు ఒక్కరికి 1 ఎకరం ఒకరికి దానం యివ్వడం జరిగింది. యీనాడు కమీషనర్ 19 ఎకరాలకు ఒకరికి ఎకరానికి కిఒకరికి పట్టా ఇవ్వడం జరిగింది. అందువల్ల దానిని ఈనా గ్రామం కాదన్నారు. ఇటువంటి అన్యాయాలను తొలగించడానికిగాను 1945లో I. C. S. ఉద్యోగులు మద్రాసు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నప్పుడు ఒక సవర చేయబడింది.

ఆ బిల్లుయొక్క Objects and reasons లో

"Under Section 3 (2) (d) of the Madras Estates Land Act 1908, as amended by the Madras Estates Land (Third

Sri K. Venkata Rao] [5th December 1955

> Amendment) Act, 1936, the inam village of which the grant was made or confirmed or recognised by the British Government is an Estate. In a recent, case, the Madras High Court held that unless the grant was of a whole village, it will not be an estate within the meaning of the section. In many cases although the grant was expressed to be village, certain small areas therein which were already enjoying service or other tenure were not included in the grant, such villages were however treated as estates and the ryots therein were regarded as having acquired permanent right of occupancy. In order to protect their rights, the Government considered that Section 3 (2) (d) should be amended so as to make it clear that inams of the kind referred to above are estates within the meaning of this section.'' అనిఉన్నది.

High Court వారు ఏ గ్రామాలు కావని point out చేశాము అటువంటి గ్రామాలను ఎస్టేట్లుగా పరిగణించుటకుగాను సెక్షన్ 3 (2) (d) కు సవరణ చేస్తున్నామని advisers ప్రభుత్వంవారు చెప్పారు. ఆ సవరణ ప్రకారం ఒక గ్రామం estate కావాలి అన్నట్లయితే ఆ ఊళ్లో కొన్ని ఇతర రకాల service inam లు ఉన్నప్పటికి ఇంకా యితర విధమైనటువంటి సంబంధాలు ఏర్పడి నప్పటికి ఆ గ్రామంలో కొన్ని డొంకలు, వంకలు, ఉన్నప్పటికికూడా అది Inam estate అవుతుందని చెప్పి నిర్వచన చేశారు. అయితే ఈనాందార్లు 185 A. Section ప్రకారం కోర్టుకు వెళ్లినాకు కుడివరం హక్కు ఉన్నదని చెప్పి నిరూపించుకోవచ్చు అన్నారు. కుడివరం హక్కు ఉన్నదని ఈనామ్‌దారు నిరూపించుకుంటే నేను చెప్పినట్లు 20, 50 రూపాయలు వస్తాయని చెప్పి ఎవరూ వెళ్లరు. ఇలా named village అంటే ఉదాహరణకు రాచాయపాలెం అని అక్కడ వ్రాయాలి. రాచాయిపాలెం అని వ్రాయకుండా ఏ గ్రామంకూడా మీకు 399 ఎకరాలు పట్టా నిచ్చినప్పటికికూడా ఏ గ్రామంకూడా Inam Village క్రింద చెల్లదు. Named Village అయి ఉండాలి, అయితే అప్పుడు definition వచ్చింది. కొన్ని ఊళ్లు కంద్రికలు, గ్రామగర్భ కంద్రికలు అని ఉన్నాయి. Village అంటే కంద్రికలుకూడా కలుస్తాయి. Village శివార్లను మజిరాలు

అంటారు. ఇక్కడ ఇవన్నీకూడా కలుస్తాయి. కాని వెంకటాయిపాలెం కంద్రిక అంటే ఆ ఊరుపేరు అంటూ కలవలేదు కనుక అది అంతా Village కాదు అన్నారు, "Part put for the whole, whole put for the part" అది జరగదు అనే టటువంటి విషయాన్ని కోర్టులు నిరూపించాయి. ఈ రెండు వ్యవహారాలు రావడం వల్ల మళ్ళీ amendments మనం చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. ఇంక కొంచెము చెబుతాను. Inam estate అనుకొనే వాటిల్లో అగ్రహారం అని ఒక type ఉంది. అగ్రహారం అంటే ఎక్కువమంది బ్రాహ్మణులకు కలిపి ఇచ్చినది.

THE HON. Dr. B. GOPALA REDDI:—బ్రాహ్మణులకేనా ? . . .

THE HON. SRI K. VENKATA RAO :—అగ్రహారం అంటే బ్రాహ్మణులకే. ఇప్పుడు బ్రాహ్మణుల దగ్గర ఒక అగ్రహారంలేదు. అన్నీ మిగిలినవారే పుచ్చుకొన్నారు. రాజావారి Communal అన్న అది బ్రాహ్మణులకు వర్తించదు. ఇంకా ఎవరికైనా వర్తించాలి. అగ్రహారాలు రెండు రకాలు వాటిలో కొన్ని సర్వగ్రహణాలు సర్వగ్రహణాలంటే reduced quit rent పుచ్చుకునేటటువంటిది.

SRI P. V. R. GAJAPATHI RAJU :—I meant only high cates. The Hon. Minister thinks that castes, Is only meant for Brahmins. There are three:high castes in Hinduism.

THE HON. SRI K. VENKATA RAO :—They are called Divijas. ఈ రోజున high లేదు low లేదు అంతా ఒకటే అని చెబుతుంటె మళ్ళీ ఈ గొడవ ఎందుకు. తరువాత కట్టుబడి అగ్రహారాలు అని ఉన్నాయి. తరువాత కట్టుబడి అగ్రహారాలు అని ఉన్నాయి. వాటికి rent fluctuates with the price of produce అంటే వాటి శిస్తుపంటల ధరలనుబట్టి మార్పులూ వుంటుంది. తరువాత శ్రోత్రియం గ్రామాలని, ఉన్నాయి. శ్రోత్రియం గ్రామాలంటే Village granted to Brahmins learned in vedas. వేదం చదువుకొన్న బ్రాహ్మలకు ఇచ్చేది శ్రోత్రియము ఇది కాకుండా ధర్మాసనం, ధర్మాదాయం దేవాదాయం, మొఖాసా, జాగీరు, ఇన్నిరకాలు ఉన్నాయి. జాగీరు ఈనామేకాని పెద్ద ఉద్యోగస్తులకుఇస్తే జాగీరు అయింది. మామూలు వ్యక్తికిస్తే ఈనాముఅయింది. ఒక చిన్నకథకూడా ఉన్నది. విజయనగరం మహారాజావారి పూర్వులు ఒకరు ఒకరోజు రాత్రి అడవిలో వేటకువెళ్ళి ఎక్కడో దారితప్పి ఒక ఊరికి వెళ్ళారట. ఆకలిగావున్నది. ఆ గ్రామంలో ఒక గృహస్థు ఆయనకు భోజనం పెట్టాడు. పచ్చడి చాలా బాగుంది అని మనవిచేశారు రాజగారు. ఏమిటంటే

Sri K. Venkata Rao] [5th December 1955

ఆ తరువాత కనుక్కుంటే ఆ బీదగృహస్థు మహారాజు వచ్చాడని ఏదో లేతగడ్డి పరకలు పచ్చడిచేశారు. ఆ పచ్చడి రుచికి మెచ్చుకుని రాజావారు ఒక అగ్రహారం వ్రాసి యిచ్చారు. ఇప్పుడు ఆ ఊరిపేరు గరికవలస అగ్రహారం. అంతమర్యాద చేశారు గనుక రాజావారు వారికి అది ఇచ్చేశారు. ఇలా వచ్చినవి కొన్ని ఉన్నాయి. వాటిని జాగీరుఅనరు. ఏదో బీదవారికి ఇచ్చారు. అటువంటి వాటిని ఈనాములు అంటారు. కాని దివానుగారికిగాని ఇచ్చినట్లయితే అది జాగీరు అవుతుంది. ఇది ఆనాటి వ్యవహారం. British Government వారుకూడా అగ్రహారాలు ఇచ్చేవారు. పూర్వకాలపు రాజులేకాదు. అగ్గది ఒకరు తాసీల్దారీ పనిచేస్తే జీతం ఇచ్చుకోలేక 4 ఎకరాలు ఆయనకు ఇచ్చేవారు, ఆవిధంగా, ఇచ్చినదే "Made" అనే పదానికి ఇచ్చిన నిర్వచనక్రిందకు వస్తుంది. ఇది ఏమైందంటే 1802 మొదలు 1860 దాకా కంఠంగారి ఇష్టంమీద ఉండేది. ఏది అగ్రహారమో ఏదికాదో, నిర్ణయించడం ఇది అగ్రహారం అని వ్రాస్తే ఎవరిపేరనో వెళ్లిపోయేది. అందుచేత ప్రతివాడు మాది అగ్రహారం Quit rent మాత్రమే ఇస్తాము. పన్ను ఇవ్వము అనేవాళ్లు అందుచేత 1860 లో ఏమి Inam rules ను తయారుచేసి ఒక కమిషనర్ నువేసి ఏది అగ్రహారమో ఏదికాదో నిర్ణయించమన్నారు ఏదైతే అగ్రహారంక్రింద పుస్తకంలో ఆయన వ్రాస్తాడో అది "Confirmed, ఈ ఈనాం భూముల విషయంలో Made "Confirmed" Recognised అనే పదాలు వాడుతున్నారు. ఈ మాటలయొక్క నిర్వచనాలను మనం జాగ్రత్తగా అర్థంచేసుకుంటే ఏది ఈనాము భూమి ఏదికాదో గ్రహించుకోవచ్చు. ఈనాముభూమి అవునోకాదో బాగుగా విచారించి ఈనాములని నిర్ణయింబడిన భూములను Confirmed అన్నారు. Whole inam village అంటే ఏమోకూడ నిర్వచించారు. మొట్టమొదట పట్టాపొందిన వ్యక్తియొక్క పుత్రప్రేమల ఆ గ్రామాన్ని పంచుకొన్నప్పటికికూడ, ఆ గ్రామంలో Whole inam village క్రింద నే నిర్వచింపబడుతుంది. ఈనామ్ ఒకదానిని ఇచ్చినప్పటికిని ఆ గ్రామంలలో కొంత సర్వీసు ఈనాములు, పుంతలు పోరంబోకులు ఉన్నప్పటికికూడా అది ఈనాము అవుతుంది. కాని Service tenure అన్నారు. Reserved for communal purposes అన్నారు. అంటే ఈ పోరంబోకులు అవ్వన్నీ—కాని Waste lands ను గురించి చెప్పలేదు. గనుక—బంజరుభూముల గురించి 1945 Amendment లో చెప్పలేదు. కనుక అది అటువంటి గ్రామం Inam estate కాదు. హైకోర్టువారు ఇంకొక judgement ఇచ్చారు. ఇది యీనాటి పరిస్థితి. ఇప్పుడు ఈ పరిస్థితినుంచి తప్పుకొని మన మీ వ్యవహారాలన్ని జరుపుకోవలసివున్నది.

గ్రామంఅంటే మనవిచేశాను. మజరా కండ్రింఅంటే మనవిచేశాను. అటువంటి వన్నింటిని estate ల నిర్వచనంలోనికి తీసుకొనిరావడమే మనకర్తవ్యం. అందు కొరకే ఈ ఉద్దేశింపబడదలచి దేశంలోవున్న యీనాంగ్రామాల నన్నింటినీ నిర్వ చనంక్రిందకు తెచ్చుటకు యీబిల్లు ఆశయమని మరల మనవిచేస్తున్నాను. ఇయితే నేను మొట్టమొదట చెప్పినట్లు estate గ్రామాలు రెండురకాలున్నాయి. 1908 సంవత్సరంలో తయారు కాబడినటువంటి యీనాంగ్రామాలు ఉన్నాయి. అది మేలుసరం హక్కు కలిగినటువంటివి. వాటిని estate క్రింద declare చేశారు. వాటిని ప్రభుత్వం రద్దుచేసివేసింది. ఇప్పుడు మిగిలినటువంటి యీనాంగ్రామాలలో రెండురకాలు ఉన్నాయి. ఇందులో ఏదైనా గనుక estate ల క్రింద పరిగణిస్తే ఇవి రద్దుఅవుతాయి. కాని ఆ గ్రామాలకు ఈ గ్రామాలకుకూడా పన్ను తగ్గింపు చట్టం వర్తింపచేయడం ఈ legislation యొక్క ప్రధాన ఆశయం. యిప్పుడు జమీందారుగారు ఉంటేఏమి లేకపోతేఏమి? రైతులకు కష్టంలేదు. రైతుకున్నకష్టం ఏమిటంటే తను చెల్లించుకునేటటువంటి శిస్తు ఎక్కువగా వుండ కూడదు. Estate లు గనుక declare లేకపోయినట్లయితే ఆ శిస్తు తగ్గింపురాదు. అందుచేత రైతుకు శిస్తుతగ్గింపు మొట్టమొదట అందుబాటు చేయడంకోసం అనేటటు వంటి ఉద్దేశ్యంతోటి ఈ court judgment వలన అటువంటిహక్కు సంపా దించుకోలేనటువంటి యీనామ్ రైతులకు అటువంటి సౌకర్యం కలుగచేయడంకోసం అనిచెప్పి ఈ legislation ఇప్పుడు తీసుకురావడం జరిగింది.

MR. SPEAKER :—The House will now rise for lunch and meet again at 2-30 P.M.

AFTER LUNCH (2-30 P. M.)

THE HON. SRI K. VENKATA RAO :—ఇంక ఉన్నవిషయ మేమి టంటే, యిదివరకు యినాము సందర్భంలో జరిగిన చరిత్రనుబట్టి ఈవేళ శాస్త్ర ప్రకారం ఉన్నటువంటి పరిస్థితిని బాగుచేసి ఎక్కువమందికి దీనియొక్క ఉపయో గను వచ్చేటట్లు చేయవలసిన విషయాలను నాకుతోచిన రీతిగా నేను చెప్పిఉన్నాను. ఇక రెండువిషయాలు మనవిచేయ దలచుకొన్నాను. మొదటిది, అసలు యీ definition లో నేను చెప్పింది కాక ఇంకొకవిషయం ఉన్నది. ఒక గ్రామంలో యినాము యిచ్చినప్పుడు, ఆ యివ్వబడినటువంటి యినాము గ్రామము గుడికట్టుకు సగముకంటే ఎక్కువగాఉంటే అదికూడ యినాము క్రింద ఏర్పడుతుంది అని ఈ clause definition క్రింద ఉన్నది. ఇది ఇదివరకు ఉన్న పరిస్థితికంటె ఎక్కువ. కాని దీనిలో సగముఅని ఉన్నదికదా! అందుచేత ఎవరిహక్కునైనా తగ్గిస్తారేమో నని కొంతమంది అనుకొంటున్నారు. ఇదివరకు ఏ stage లో వచ్చిన definition లో

Sri Venkata Rao] [5th December 1955

కూడ సగానికి reference లేదు. whole village అయినా ఉండాలి. దానిలో communal poramboke అయినా పోకుండా ఉండాలి. మూడవవిషయము ఇప్పుడు మనం కొత్తగా చేరుస్తున్నాము. ఏదిచెప్పినాసరే, named village, కంద్రిక, యినాంగ్రామం అనేవి తీసుకువచ్చి పెడుతున్నారు. అక్కడ ఆగిపోతే, అనవలసిం దేమిలేదు. కాని యింకా ఎక్కువమందికి ఉపయోగంచేస్తాము నే ఉద్దేశం చేత సగము ఇనాముగ్రామము grant క్రింద ఎక్కడైనా ఉన్నట్లయితే, దానికికూడ rent reduction హక్కులు యివ్వడానికి ప్రయత్నం జరుగుతుంది అనేటటువంటి విషయము దీంట్లోఉన్నది. కాని కొంతమంది దీన్నిగురించి భయపడుతున్నారు. సగానికి restrict చేయడంవల్ల యినాముగ్రామాలు ఇదివరకుఅయినవి ఏమైనా పోతున్నాయేమో అని అనుమానపడుతున్నారు. అటువంటి దేమికాదు. అది యిప్పుడు చేసేటటువంటి యత్నంకాదు. ఉన్నది విపులపరుస్తున్నాము గాని కుదించ డంలేదు అనేటటువంటి విషయం గ్రహించవలసిందని మనవిచేస్తున్నాను.

రెండవది, hamlet or khandrika అని క్లాజులో ఉన్నది. మొత్తము రామవరం అగ్రహారం, సూరయ్య అగ్రహారం రెండుకలిసి, ఒక పేగ్రామము. ఇది వరకు రామవరం అనేటటువంటి గ్రామం, సూరయ్యఅగ్రహారం కలిపి పట్టాయిస్తే యినాంగ్రామం అవుతుంది. కాని రామవరం అగ్రహారమేమో రైత్వారీగ్రామ మైంది. సూరయ్యఅగ్రహారం అనేటటువంటిదేమో యినాముక్రింద పట్టాయివ్వ బడింది. కాని ఇందాక నేను చెప్పినట్లు గ్రామంపేరులో యినాము యిమిడుతుంది గాని, యినాముపేరులో గ్రామంఇముడదు. కాని ఈ సూరయ్య అగ్రహారమేమో యినాము ఎస్టేటుకాదని ఇన్నాళ్లు అన్నారు. ఇప్పుడు ఈ definition క్రింద సూరయ్య అగ్రహారంకూడ ఒక యినాముఎస్టేటుఅయి ఇప్పుడు రైతులందరికి హక్కు వస్తుంది. అంతేకాక, యిప్పుడు రామవరం అగ్రహారం, సూరయ్య అగ్రహారం కలిపి వెయ్యిఎకరాలు ఉందనుకోండి. ఇప్పుడు ఈ hamlet, సూరయ్యఅగ్రహారం 150 ఎకరాలు ఉన్నప్పటికి, యీ Act క్రింద estate అవుతుంది. అసలు ఈఅగ్రహారంఅనే స్వరూపము మొట్టమొదట పూర్తిగా లేనటువంటిగ్రామం. ఆఖరుకు ఈస్వరూపము అయినటువంటి, మేలువరం, కుడివరంహక్కులు కలిగినటువంటి, ఇనా ములు లేనటువంటి ఒకగ్రామం మొత్తములో సగముపైన వుంటే అదికూడ ఇనాముగ్రామమని విపులపరచి ఎక్కువ చేస్తున్నాము గాని దీనిని కుదిరించడంలేదు. ఎవరో ఒకరు, మా కంద్రీక 150 ఎకరాలు ఉన్నవి. ఇది కంద్రిక అని వ్రాసి యున్నది, కాని మొత్తంలో సగములేదు, దీనికి (3 వ క్లాజుకు) apply అవుతుందో

లేదో అని చెప్పారు. అక్కడ ' or ' ' or ' లు ఉన్నాయిగా ' and ' ' and ' లు లేవు. దీన్ని నేను మళ్లీకూడ verify చేశాను. ఈ విషయంలో ఏ విధమైనటువంటి తేడాలేదని నేను చెప్పవచ్చు, అసలు grant లేకపోతే, ఈ estates క్రింద రానేరాదుకదా! అది మామూలు రైత్వారీ గ్రామమైపోతుంది. Grant అనేది లేక పట్టా లేకపోతే దానికి అసలు రావడానికి ఏమి ఉన్నది ? అందువల్ల ఈ పరిస్థితులలో ముఖ్యంగా కరిపేనా అనేటటువంటి గ్రామముకూడ abolition కు apply కాదు కాని rent reduction కు apply అవుతుంది ; ఇక్కడ నేను చెప్పిన definition క్రింద, ఎన్ని రకాలుగా చూచినప్పటికిన్నీ, బిల్లు amending బిల్లె, ఉన్నటువంటి కష్టాలను తొలగించే టటువంటి ఉద్దేశంతో చేయబడింది తప్ప, మొత్తము భూసంస్కరణలను విస్తృతం చేసి దీనిలో ఉన్నటువంటి కష్టాలన్నిటినీ క్రోడీకరించి, ఆ కష్టాలన్నిటినీ తొలగించేటటువంటి యత్నం ఈబిల్లుయొక్క objects and reasons లో లేనే లేదు. అది అవసరమే, ఇప్పుడు విజయనగరం మహారాజాగారు చెప్పిన అన్ని విషయాలను నేను అంగీకరించకపోయినా, వారు చేసిన ప్రజాసామ్యవాదనకు చాలా సంతోషము. ఈ పరిస్థితులలో, భూసంస్కరణలు తీసుకురావలసిన అవశ్యకత ఉన్నదని నాకు తెలుసు, మంత్రివర్గానికి తెలుసు, ప్రభుత్వానికి తెలుసు, ఈ సభకు తెలుసు. అటువంటి బిల్లుగురించి వారు చెప్పినట్లు లక్ష్మరాజ సుబ్బరావు కమిటీ రిపోర్టు వచ్చిన మాట నిజమే. అది అచ్చు అవుతూంది. మేము ఏమి ఆలస్యం చేయదలచు కోలేదు. మళ్లీ దానిని శాసన రూపకంగా తీసుకువచ్చి వారు ఇచ్చిన సలహాలు, శాసనసభ ఇచ్చిన సలహాలు క్రోడీకరించి తీసుకుంటాము. ఇప్పుడు ఈబిల్లు దాని మార్గములో ఒక మజిలీ. ఈ మజిలీ తక్షణం అవసరమైంది. ఎందుచేతనంటే, కొన్ని గ్రామాలలో ఈ evictions ఎక్కువ అవడం జరుగూతూంది. పన్నులు తగ్గకుండా acumulate అయి ఆరేళ్ల కొకమారు ఇవ్వమనడం అవసరం వస్తూంది. అంతేకాకుండా ఏ రేటుమీద పన్ను వసూలు చేయాలో ఆ రేటు ఉండవలసిన దాని కంటె ఎక్కువగా ఉన్నది. ఈమూడు కారణాలచేత, ఈ amending bill నిజంగా, నా స్వంత అభిప్రాయములో, ఆలస్యంగానే వచ్చిందని చెప్పుతున్నాను. కాని దీనిమీద దృష్టిని కేంద్రీకరించినందుకు రాజాగారుకూడ కారణమే. అందువల్ల వారు ఇందాక చెప్పినట్లు నిస్పృహతో మేము చేసిందంతా ఊరికే పోయిందని అనుకోవలసిన అవసరంలేదు. దాని ఫలితము వస్తూంది. దీనికి అందరము గనుక తోడ్పడినట్లయితే మన ఆంధ్ర రాష్ట్రములో భూసంస్కరణలు ఏర్పరచు కొనడానికి వీలు అవుతుంది. దీంట్లో ఇంకా ఒకటి, రెండు లోపాలున్నాయని

Sri K. Venkata Rao] [5th December 1955

నాకు తెలుసు. ఇది ఏలాగు Select Committee కి వెళ్లుతూంది. ఇవన్నీ ఆలోచించి దానిని మళ్లీ దిద్ది ఈ house కు తీసుకొని వస్తాము. కాబట్టి దీనిని Select Committee కి పంపించవలసిందనేటటువంటి రివిన్యూ మంత్రిగారియొక్క తీర్మానమును నేను బలపరుస్తున్నాను.

SRI G. YELLAMANDA REDDI :—అధ్యక్షా, ఈ యీనాము సవరణ బిల్లును గురించి మన ప్లానింగు మంత్రికళా వెంకట్రావుగారు చాలా వివరముగా చెప్పారు. బిల్లులోని క్లాజులలోని చిక్కులు అన్నీ అర్థము చేసుకోటానికి వారు చెప్పినదంతా తోడ్పడుతున్నది ఈనాడు ప్రభుత్వమువారు తెచ్చిన సవరణ భూసంస్కరణలకు సంబంధించి కొదవనిన్నీ, రైతులకు వున్న యిబ్బందులను దృష్టిలో పెట్టుకొని, చట్టములో వున్న యిబ్బందులు తీర్చటానికి, అవసరాన్ని బట్టి తక్షణము కావలసిన సవరణను మాత్రమే ప్రతిపాదించటానికి బిల్లు తేబడిందని మంత్రిగారు చెప్పారు. మంత్రిగారు చెప్పినది నిజమే కాని ఒక విషయము మాత్రం చెప్పవలసి వున్నది. ఇదివరకు వున్న జమీందారీ విధానమువల్ల భాధపడుతున్న రైతాంగము, ఆ విధానమునకు దగ్గరగా వున్న దీనికి సంబంధించివున్న యీనాందారీ విధానమువల్ల అనేక విధాలుగా బాధపడుతూవున్న రైతాంగమువారికివున్న యిబ్బందులన్నీ తొలగించాలని యిప్పటికి 10 15 సంవత్సరాలుగా ఆందోళన చేస్తూవస్తూన్నారు. తదను గుణముగా యిదివరకువున్న 48 States రద్దు చట్టము కానివ్వండి, తరువాత దీనికి సంబంధించిన Rent Reduction Act కానివ్వండి రావడం జరిగింది. దానికి అనుగుణంగా Estates Inam విషయములో, Estate, Estate Inams అనే మాదిరిగా చాలా యీనాములు మినహాయించబడి. ఏరకంగా అయితే యీ జమీందారీ విధానమువల్ల రైతాంగము భాధపడుతున్నదో, అదేవరకంగా యీనాము రైతాంగానికి తక్షణమే రక్షణ కలిగించలేదు కాబట్టి, యీనాడు ఆ రైతాంగానికి తక్షణము రక్షణ కలిగించాలనే వుద్దేశ్యముతో, జమీందారీ విధానము మాదిరిగా ప్రభుత్వానికి, రైతాంగానికిమధ్య దళారులు అనే వారు లేకుండా చేయాలని, భూమి దున్నేవానిదే భూమిమీద హక్కు వుండాలని, ఆరకంగా రైతువారీ విధానమును స్పష్టీకరించాలని రైతాంగము ఆందోళన చేస్తున్నారు. కాబట్టి, అదేవిధముగా కాంగ్రెసు సిద్ధాంత రీత్యా, ప్రభుత్వం యీ విధానము అంగీకరించవలసిన విషయము అన్నమాట. మంత్రిగారు చెప్పడములో జమీందారుకు కేవలము పన్ను వసూలు చేసుకునే హక్కు వున్నది, కాని, ఆ భూమి యింకొకరికి యిచ్చివేసినప్పుడు దీని [illegible] హక్కు మధ్యవర్తిఅయిన జమీందారుకు ఏవిధంగాను వుండ

టానికి వీలులేదని Estates Abolition Act విషయములో ప్రభుత్వం తయారు చేయించిన ప్రకారం రిపోర్టులో వున్నది. ఇదేమాట మంత్రిగారుగూడ చెప్పారు. అందువల్ల యీ సమస్య విషయములో అందరికి స్పష్టముగా బోధపడుతున్నదేమిటంటే అటు ఒక వైపున జమీందారుకు రైతాంగానికినీ, యిటు రెండు వైపున యీనాందారుకు రైతాంగానికినీ మధ్యన ఏ తంటా ఉండకూడదనిన్నీ రెండు విధాలా ప్రభుత్వానికి రైతాంగానికి, జమీందార్లుగాని, యీనాందార్లుగాని మధ్య వర్తులుగా వుండకూడదని. రైతుదగ్గరనుంచి శిస్తు వసూలుచేసే హక్కు ప్రభుత్వానికి మాత్రమే వుండాలని ఆ రిపోర్టు స్పష్టపరుస్తున్నది. అందువల్ల యీమధ్య వర్తులను ఎంత త్వరగా తొలగిస్తే, అంత త్వరగా దేశములో రైతాంగాముదున్నేవారు గనుక వారికే భూమిమీద హక్కు ఏర్పడుతుంది. అలాంటి హక్కు ప్రభుత్వము కలిగించినప్పుడే దేశములో ఉత్పత్తి పెరగటానికి, దేశము సౌభాగ్యవంతముగా చేసుకోటానికి వీలు అవుతుంది. అందువల్ల ప్రభుత్వను భూసంస్కరణలు తీసుకొనరావటానికి ముందుగా, యీ యీనాము సమస్య అతి ముఖ్యమైనది కాబట్టి, యీ యీనాందారీ విధానముకూడా త్వరలో ప్రభుత్వం రద్దుచేస్తే బాగుంటుందని చెప్పి ఆందోళన చేస్తూ వచ్చాము. అందువల్ల యీనాడు ప్రభుత్వం తెచ్చిన సవరణ విషయములోనే కాకుండా, అసలు యీ యీనాందారీ విధానాన్ని పూర్తిగానే రద్దుచేసి, రైతాంగానికి భూమిమీద హక్కు ప్రభుత్వము కలుగజేయాలని రైతాంగను కోరుతున్నది. ఈ సమస్యా పరిష్కారము యిప్పటికే చాలా ఆలస్యమయినది గనుక యీ విధానమును పూర్తిగా రద్దుచేయాలని నా అభిప్రాయము.

ఇక రెండవ విషయమువున్నది. Section 3 (2, (d) విషయములో మార్పులుచేస్తూ దీనికి Retrospective effect 1948వ సంవత్సరము వరకూ యివ్వాలని చట్టములో చెప్పబడివున్నది. అదేవిధంగా యీ రైతాంగానికి హక్కుగూడ సిద్ధాంతరీత్యా గుర్తించబడిందన్నమాట. రెండవవైపున 1948వ సంవత్సరమునకు ముందు, వెనుక భూములనుండి వెళ్ళగొట్టబడినవారు కోర్టుకువెళ్లి భూమిమీద హక్కువున్నట్లు రుజువుచేసుకొని, హక్కును స్థిరపరచుకోవటము బిల్లులో ముఖ్యాంశముగా తీసుకొని రావడము జరిగింది. ఇటువంటి Provision బిల్లులో వుండడము రైతాంగానికి తీరనినష్టము కలిగిస్తుందని మనవిచేస్తున్నాను. కారణమేమిటంటే Estates abolition act విషయములో, జమీందారీలుగాని, ఎస్టేట్లుగాని ట్రిబ్యూనల్సు ఎదుట, కోర్టులఎదుట జమీందార్లు తమ హక్కుల కోసం వెళ్ళడము జరిగింది. అదేవిధంగా కాకుండా యిప్పుడు యీ బిల్లు విషయములో రైతాంగము ట్రిబ్యూనల్సు ఎదుటకుగాని, కోర్టు ఎదుటకుగాని పోయి తమ

యొక్క హక్కులు స్థిరపరచుకోవలసియున్నది. కాని రైతాంగానికి తగిన సాక్ష్యము గాని, రసీదులుగాని, లిఖితపూర్వముగా ఏలాంటి ఆధారములులేవు. అదీ కాకుండా వారు ఆర్థికంగా చితికిపోయిన కారణముచేత, కోర్టుకుపోయి హక్కులు స్థిరపరుచుకునే తాహతులేదు. యీ విషయము అందరికీ తెలిసినవిషయమే. నాకు తెలిసినంత మట్టుకు అనేక విషయాలలో యీనాం రైతులకు ఏవిధమైన లిఖితపూర్వకమైన ఆధారాలులేవు. ఎన్నో సంవత్సరాలుగా వారు భూమిని సాగుచేస్తూ వుండడము తప్ప వేరే యితర ఆధారాలులేవు. రైతాంగము సంవత్సరాల తరబడిగా సాగుచేస్తూ వున్నను, రసీదులు వున్నప్పటికినీ, బంజరుభూములు తమవేనని చెప్పుకుని వాదిస్తున్నప్పుడు ట్రిబ్యూనల్సు ముందుగాని, కోర్టుల ముందుగాని, జమీందార్లు బినామీ పట్టాలు పుట్టించిన సందర్భములోగాని, అనేక సందర్భాలలో యీనాందార్లు రైతాంగాన్ని కోర్టులకులాగిన సందర్భములలోగాని, యీ రైతాంగానికి ఏలాంటి సాక్ష్యమును సృష్టించడముచేత కాకుండా, ఏలాంటి నిరోపణ చేసుకోలేకుండా, కోర్టులఎదుట వాదించటానికి తగిన ఆర్థిక సౌకర్యాలు లేవందువల్ల అనేకచోట్ల అనేక పరిస్థితులలో రైతాంగము భూములు కోల్పోవడంగూడ మనము చూస్తున్నాము. అందువల్ల చట్టములో యీలాంటి పరిస్థితులలో Retrospective effect తో హక్కు కలిగించేటప్పుడు రైతాంగానికి సంపూర్ణమైన హక్కు కలిగించటానికి, కోర్టుల ఎదుటకు రైతాంగమే వెళ్ళి తమ హక్కులు స్థిరపరచుకోవాలని చెప్పటానికి బదులు, యీనాందార్లే వెళ్లి తమ హక్కును కోర్టులఎదుట స్థిరపరుకోవలసిందిగా యాక్టును సవరించడము సబబుగా వుంటుంది. అసలు యీ బిల్లులోని సవరణ ప్రభుత్వము ఏ వుద్దేశ్యముతోనైతే తెస్తున్నామని యిన్ని రోజులుగా చెబుతున్నదో, అదే వుద్దేశ్యము నూటికి 99 పాళ్లు సంపూర్ణముగా విఫలమవుతుందని నాకు వున్నటువంటి అనువభముద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఎందువల్లనంటే యీనాటి యీనాందార్లు చదువుకున్నవారు, సర్వవిధములా లెక్కలు, వ్యవహారము తెలిసినవారు, కోర్టులకు వెళ్ళగలిగినవారు అక్కడ వ్యవహారములు చక్కగా నిర్వహించుకోలగల శక్తి సామర్థ్యములు గలవారు. హక్కు నిరూపించుకోవలసిన వ్యక్తి యీనాందారేనని గుర్తించాలి ఎక్కడో ఏ మూలనో వున్న పల్లెలలో వుంటూవున్న రైతుకు ఏమీ తెలియని అమాయకుడు సుమారు 50, 60 సంవత్సరాలనుంచి సాగుచేసుకుంటూన్న వ్యక్తిని యీనాడు కోర్టుకుపోయి హక్కు స్థిరపరచుకోమని చెప్పడం సబబుకాదు. నా అనుభవముద్వారా నేను చెబుతున్నాను.

THE HON. Sri K. VENKATA RAO :—సాధారణముగా మామూలు గ్రామాలలో సుమారు 200, 400. 500 ఎకరాలు వుంటాయి. వీటిలో ఎన్నివందల రైతులుంటారు?

5th December 1955]

SRI G. YELLAMANDA REDDI:—ఈ సవరణవల్లబట్టి రైతాంగమే తమ హక్కును నిరూపించుకోవలసివుంటే యిందులో ప్రభుత్వముయొక్క ఉద్దేశ్యము ఏ మాత్రము నెరవేరదు. అందువల్ల యీ నాందారే తన హక్కును నిరూపించుకోవలెనని చెప్పడము న్యాయమని అంటున్నాను.

కోర్టుఅని బిల్లులో వ్రాయబడివున్నది. కోర్టుఅంటే సివిల్ కోర్టు అన్నారు. యీనాటి సివిల్ కోర్టులలోని తీర్పులు ఏ విధంగా వున్నాయిఅంటే, చట్టరీత్యా న్యాయం జరుగుతుందని చెబుతారేగాని, నిజంగా చెప్పాలంటే, డబ్బుగలవారికి యీ తీర్పులు అనుకూలంగాను, డబ్బులేనివారికి అననుకూలంగా వస్తున్నవి. యీ విధముగా అనేక విషయాలలో, అనేక సందర్భాలలో జరుగుచున్నది. ఉదహరణలుగూడ అనేకము యివ్వగలను. ఒక పంచాయితీ కోర్టు విషయములో కోర్టుకు అప్పీలు చేసుకోవలసిందని చెప్పినప్పుడు పంచాయితీకోర్టులయొక్క Life మూడు సంవత్సరాలే అని చెప్పినప్పుడు, రెండు సంవత్సరాలో, రెండున్నర సంవత్సరాలో జరిగిన తరువాతవరకూగాని Judgment రాకుండావున్నది. యీవిషయము అందరికీ తెలుసు. అందువల్ల యీనాడు కోర్టుకు Appeal చేసుకోండి అనిచెప్పడములో ఏమిజరుగుతున్నదంటే, ఆరు నెలల నోటీసు యివ్వడం, తరువాత District munsiff court కు అప్పీలు చేసుకోవడం, తరువాత Sub-court కు వెళ్ళడం, దాని తరువాత, High Court, దాని తరువాత యీనాందార్ల విషయములో అయితే, డబ్బుగలవారు కొబట్టి యిక వాళ్లు సుప్రీంకోర్టుదాకాగూడా వెళ్లుతారు. ఇదిఅంతా జరిగి Judgment వచ్చేసరికి ఏ 10, 15 సంవత్సరాలో గడుస్తుంది. యీ మధ్యకాలము ఎక్కడివారు అక్కడ రాలిపోతారు. ఆఖరుకు ఏ Exparty decree యో వచ్చే పరిస్థితి ఏర్పడుతుంది. కొబట్టి యీ బిల్లు యీ రకంగా తీసుకొనివచ్చి చట్టము చేయడములో ప్రభుత్వము నిజంగా రైతాంగానికి మేలుకలుగ జేయటానికి ఉద్దేశించిందా అని అడుగుతున్నాను. అటువంటి వుద్దేశ్యము ఏ విధంగానూ కల్పించడములేదు. ప్రభుత్వముయొక్క ఉద్దేశ్యము నెరవేరదని నేను వినయపూర్వకముగా చెబుతున్నాను, ఇదిమాత్రము ఎందుకు వుపయోగిస్తుందంటే, ప్రజలవద్దకువెళ్లి. చూచారా ? మేము కేంద్రప్రభుత్వము మీద వత్తిడితెచ్చి, ఏలాగైనా సవరణ చట్టము తీసుకొని వచ్చామని చెప్పకోటానికి వీలుఅవుతుంది. అందుకు చాలా సంతోషం. నా అనుభవములోని విషయము చెబుతాను. రైతంగమే కోర్టులకు వెళ్ళవలసిన పరిస్థితి యేర్పడితే, ఆర్థికంగా చితికివున్న కారణమువల్ల, ఏ District munsiff court వరకో, యింకా వెళ్ళగలిగితే High Court వరకూ వెళ్ళగలుగుతాడు. ఇక ఆ పైనబండి

లాగ లేక విరమించుకుంటాడు. యీ విధంగా మధ్యలో విడిచిపెట్టిన ఘట్టనలు ఎన్నోవున్నవి చెప్పగలను. నాకు తెలిసినంతవరకూ, మరొక ఉదహారణ చెబుతాను. ఈనాందారుడైతే డబ్బుకలవాడు గనుక ఆయన సుప్రీంకోర్టు దాకాపోయి సాధించగలుగుతాడు. అక్కడదాకా వెళ్లి తేగాని చాలించుకోడు కనిగిరి కందుకూరు తలూకాలలో సివిల్ కోర్టువరకూ పోయినవి కొన్ని ఘట్టనలువున్నవి. కొన్ని Tribunal దాకా పోయి ఆగినవి. కొన్ని విధిలేక రాజీచేసుకున్నవి, ఇలాంటివి ఎన్నోరకాలుగా రైతులు కోర్టులవరకూపోయి పోరాడలేక, యీనాందార్లకు తమ హక్కులు దఖలుపరచిన ఘట్టనలు ఎన్నోవున్నవి. కాబట్టి దీనివల్ల జరిగేది ఏమిటంటే, రైతులు ఎన్నో సంవత్సరాలుగా కష్టించి దున్ని, పైరుచేస్తూ వచ్చిన భూమిని అక్రికదుస్థితివల్ల లిఖితపూర్వకమైన ఆధారాలు లేనందువల్ల, భూములు పోగొట్టుకోవడం జరుగుచున్నది. ఇవన్నీమనము అందరము కళ్లారాచూస్తునే వున్నాము. కాబట్టి యీ పద్ధతిద్వారా ప్రభుత్వం రైతాంగానికి యివ్వదలమన్నది, రైతాంగము కోరదలచిందిగాని, రైతాంగానికి హక్కు సంక్రమించటానికి ఏవిధంగాను ఏమీలేదని నేను అంటున్నాను. అందువల్ల యీనాందార్లనే కోర్టుకువెళ్లి తమ హక్కులను రుజువుచేసుకోమనండి. ఈనాందార్లు కోర్టుకు వెళ్ళిన సందర్భములో, ప్రభుత్వం రైతాంగానికి వారియొక్క హక్కులు కోర్టులలో నివేదించుకోటానికి tribunals ద్వారా ప్రభుత్వం సహాయముచేయాలి. ఈనాటి కోర్టుల వ్యవహారము అంతా, వెనుకకూ, ముందుకూ, పైకీ, క్రిందకు త్రిప్పే వ్యవహారాలుతప్ప మరేమి కనబడదు. ప్రభుత్యం ఆ విధంగా రైతాంగానికి తమ హక్కును సాధించుకోటానికి సహాయము చేసేపద్ధతి ఆలోచించాలని కోరుతున్నాను.

తరువాత మంత్రిగారు Section 3 (2) (d) విషయములో మాట్లాడుతూ, బంజర్లు క్లాజులో లేవు కాబట్టి, యిది ఎస్టేటుకాదు అని చెప్పి కోర్టులువెనుకకు త్రిప్పి పంపించిన ఘట్టనలు ఎన్నో వున్నవని మంత్రిగారు చెప్పారు. కాబట్టి యిలాంటి సవరణలు ప్రభుత్వం పెట్టేటప్పుడు బంజర్లు, లేక పోరంబోకులు పెట్టితే దానిక్రింద అడవులు, గుట్టలు, కొండలు అనేవి ఎన్నిఅయినా తెచ్చి పెట్టవచ్చును గాని, యిలాంటివి ఎన్నిఅయినా నిర్వచనములు యివ్వటానికి లాయర్లు, తమయొక్క పాండిత్యము అంతా చూపించటానికి వీలులేదు కాబట్టి యిది పనికిరాదు అని చెప్పటానికి సంపూర్ణముగా చేయటానికి వీలుగా వేరేమార్గాలు ఆలోచించాలని మనవిచేస్తున్నాను.

తరువాత మంత్రిగారు చెబుతూ గ్రామంలోసగం ఈనాము అయితే దానిని ఎస్టేటుగా పరిగణిస్తామన్నారు. అది కాదు విషయము. ఇదివరకు గ్రామములో

పూర్తిగా కాకుండా కొద్దిగా మినహాయింపువుంటే, దానికి యాక్టు వర్తించదని కోర్టువారు చెప్పినందువల్ల యిప్పుడు గ్రామములో అది సగానికి తక్కువలేకుండా యీనాంగావుంటే యీ యాక్టు వర్తించేటట్లు చేయాలని యీ బిల్లును తెచ్చామని ప్రభుత్వం చెబుతున్నది. సంతోషం, అదికాదు యిక్కడ ప్రజలుకోరేది. మొత్తము గ్రామము సంగతే తీసుకొని రావాలని చెబుతున్నారు.

THE HON. SRI K. VENKATA RAO :—అన్ని గ్రామాలనుకూడా యాక్టు వర్తించేటట్లు చేయాలని మా ఉద్దేశం.

THE HON. SRI G. YELLAMANDA REDDI :—తప్పకుండా తీసుకొని రావలసిందే. రైతువారీ గ్రామాలనుగూడా తీసుకొని రావాలని, సంస్కరణలు తీసుకొని రావటానికే మేము మొదటనుంచి కోరుతూనే వున్నాము. ఇప్పుడు యీబిల్లు యీనాములకు సంబంధించినది కాబట్టి మాకు ఏలాంటి ఆక్షేపణ లేదని అంటున్నాను.

ఒక గ్రామంలో 1000 ఎకరాలు గుడికట్టు ఉంటే అందులో ఒకాయనకు 800 ఎకరాలు ఉన్నట్లయితే, రెండవ ఆయనకు 200 ఎకరాలు ఉంటే, రెండవ ఆయన ఈ చట్టంక్రిందకు రాకుండా పోతున్నాడు. లేకపోతే ఇద్దరు ఈనాముదారులకు deeds ఉంటే అది దీంట్లోకి రాకుండా పోతున్నది. అందువల్ల ఇలాంటి విషయాలలో దీనినిమాత్రం తప్పనిసరిగా ఈ villages అన్నీకూడా సంపూర్ణంగా ఈ చట్టము క్రిందకు వచ్చేటట్లుగా చేయాల్సినఅవసరం ఉన్నది. ఇలాంటి మినహాయింపులన్నీకూడా తీసివేయాలని నేను మనవిచేస్తున్నాను. ఈ చట్టంక్రింద ఒక clause ఏ ఉద్దేశ్యంతో పెట్టారోగాని ఈచట్టానికి ముందు 1900 section (185-A ప్రకారం) 19 Act ప్రకారం land holders కు తీర్పు చెప్పినట్లయితే, అనగా ఈనాందారుకు కుడివరం, మేలివరంహక్కు ఉన్నదని తీర్పుచెప్పినప్పుడు అలాంటివి ఈ చట్టము క్రిందకు తిరగతోడడానికి వీల్లేకుండా పోతుందనిచెప్పి ఈ చట్టములో చెప్పబడ్డది. ఏదైనాసరే Land Holders కు అనుకూలంగా చెప్పిన తీర్పులు ఇలాంటి దానికి రాకుండ పోవటం మూలంగా అనేక గ్రామాలు ఈ చట్టంలో పెట్టాల్సిన అవసరము లేదని చెప్పినాను ఉన్న కొద్దిపాటిజ్ఞాపకం ద్వారా నేను అర్థము చేసుకుంటున్నాను. ఎక్కడ అయినా సరే రైతుకు అనుకూలంగా లేని సందర్భముల్లో కుడివరం హక్కు కలిగించినపుడు ఈనాందారు అప్పులు చేసుకోనేందుకు పోయేదానికి

వీల్లేకుండా వుంటే బాగుంటుంది. కాని, ఈనాందారుకు అనుకూలంగా తీర్పు చెప్పినప్పుడు రైతును మరల తిరుగ దోలడానికి వీల్లేదని చెప్పడము ద్వారా అలాంటిదానికి తీర్పులేకుండా మరల దీంట్లోకి రాకుండా ఉండడానికి తోడ్పడుతుందని ఆ రకంగా చట్టము ఏమీకూడసఫలీకృతము కాజాలదని నేను మనవి చేస్తున్నాను. అందువల్ల ఈ చట్టము విషయములో కేవలం ఒక ప్రక్క యొడము చేతిలో ఇచ్చి ఇంకో చేతిలో తీసుకొంటాము అనే పద్ధతిలేకుండా ఈ చట్టము ఏ ఉద్దేశ్యంతో పెడుతున్నారో ఆ ఉద్దేశ్యం సక్రమంగా నెరవేరేటట్లు చేయాలి. రైతాంగానికిన క్రమమైన లాభాలుగా వున్నప్పుడు సంపూర్ణంగా ఎలాంటి మినహాయింపులు లేకుండా అన్ని ఈనాములకు వచ్చేటట్లుగా పెట్టాలి. రెండవ వైపున ఈ కోర్టుల వ్యవహారము అంతాకూడా రైతు నిరూపణ చేసుకోవాలనే విధానము లేకుండా తీసివేసి ఈనాందారు నిరూపణ చేసుకోవాలని చట్టము ఒకటి. ఇంకొక వైపునకు సంబంధించిన రైతాంగము లాయర్సు ద్వారా కానీయండి కోర్టులద్వారా కానీయండి స్వంతబాధ్యతమీద సహాయంచేసే విధానం అవలంబించినప్పుడే నిజముగా రైతాంగానికి ఏమైనాలాభము కలుగుతుందిగాని లేకపోయినట్లయితే 100 కి 99 దానిక్రిందకువచ్చే కేసుల్లో ఒక కేసుకూడాలాభపడజాలదని నేను మనవి చేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

(At this stage, Temporary Chairman, Mr. Gottu Mukkula Jagannatha Raju occupied the chair.)

SRI RAJA V. V. KRISHNAM RAJU BAHADUR :—అధ్యక్షా, ఈసభలో ఈరోజున గౌరవనీయులైన రెవిన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈనాము సవరణ బిల్లు విషయము ఒకవర్గానికి జెందినవారికిమాత్రం చాలా సంతోషపూర్వకంగా ఉంటుంది. (వారు కాంగ్రెసువారు) ఎందుచేతనంటే ఇంతవరకు 1908 సంవత్సరము act ప్రకారంగా కొన్ని ఈనాములు వచ్చాయి. లేదా 1936 సంవత్సరము act ప్రకారం కొన్ని వచ్చాయి. 1945 act ప్రకారంగా కొన్ని ఈనాములు వచ్చాయి. అసలు మొట్ట మొదట మూలసూత్రం ఈనాములురావాలనే ఉద్దేశ్యంతో పెట్టిన సూత్రానికి భిన్నభిన్నాభిప్రాయాలు పూర్తికాకపోయిన కారణంగా ఈరోజున ఈ బిల్లు ద్వారా వారి ఆశయము దానిని పూర్తిచేసేఉద్దేశ్యంతోనే మన మంత్రి వెంకటరావుగారు మాట్లాడినారు. అది చాలా సంతోషంగా ఉన్నది. కాని రెండవ వర్గమువారుప్రపంచంలో ఉన్న ఈనాములు అన్నపదాన్నే తీసివేయాలని అంటున్నారు. అంతమాత్రంచేత ఈవిషయంలో మాకేమీ సంతోషంలేదు. ఈ సోషలిస్టుపార్టీవారు చాలా విచారంగా దీని విషయంలో చెప్పారు. మూడవది

ఆవేశపూరితంగా ఒక section of people ఈ రోజున మనయొక్క ఆంధ్ర దేశంలో ఏదో ఘోరాతి ఘోరమైన మహాకష్టం పొందినామని విచారిస్తూ కొందరు ఈనాంధారులు ఉన్నారు. ఇలాంటి పరిణామాల్లో ఈరోజున మనము ఈ బిల్లును ప్రతిపాదిస్తు ఈచర్చనుసాగిస్తున్నాము అంటే ఇది ఒక రకంగా విచారించవలసిన విషయమే. ప్రప్రథమంగా ఈ ఈనాములు ఎప్పుడు పుట్టాయి, ఎందుకు ఇచ్చారు, ఎవరికి ఇచ్చారు, అనికొంచము ముందు ఆత్మ పరీక్షచేసుకొన్నట్లయితే మాత్రము ఈ విషయంలో ఇంత ఆవేశ పూరితమైన వుపన్యాసములు ఇవ్వడముగాని, ఈ రూపంలో బిల్లుతీసుకురావడము కూడా చాలావిచారించవలసిన విషయమే. మనకు సాధారణముగా క్రీ. శ. 3-వ శతాబ్ధమునకు పూర్వమే కొండిల్యుడు అనే ఆయన మన దేశంలో ఉన్నభూభాగాన్ని సాగుచేయించవలెనని సంకల్పించాడు. కొంత ప్రజానీకాన్ని తీసుకొని గ్రామాలను ఉద్ధరించి, గ్రామాలలోఉన్న అడవిప్రాంతాలలోవున్న భూములనుసాగుచేస్తూ ప్రజాస్వామ్య వికాసము కావాలనిచెబితే, ఆరోజులో విజ్ఞానాన్ని కలిగినటువంటి కొంత మంది ప్రముఖులు బయలుదేరి కొంత ప్రజానీకాన్ని తీసుకొని, అక్కడక్కడ గ్రామాలుసృష్టించి ఆగ్రామాల్లోఉన్న అడవి వగైరాలను బాగుచేసి, ఆ గ్రామ సమాజాన్ని అభివృద్ధిపరుస్తూ తత్ ద్వారా మనదేశాన్ని ఈస్థితికి తీసుకువచ్చినవారు ఎవరూఅంటే యీరోజున మీరు రూపుమాపుతున్న యీనాందార్లేనని మాత్రం గుర్తించుకోవాలి. అంతేకాకుండా ఆరోజుల్లో హిందూరాజుల కాలంలో ఈనాందార్లు బయలుదేరారు. ఈనాంఅనేదానిని సంస్కృతంలో మాన్యంఅంటారు. తరువాత తురుష్కరాజులు రచియినాం అన్నారు. అది అరబ్బీపదము. దానినే గ్రాంటుఅని మన వెంకటరావుగారు చెప్పారు. కాంగ్రెసు బాధితులని, land less poor అని ఘోరాతి ఘోరమైన ఉపన్యాసములు మనము యిస్తున్నాము. వీళ్లు సమాజానికి అంతటికి త్యాగముచేస్తున్నటువంటి త్యాగశీలులు. ఆరోజుల్లో అలాంటి త్యాగాలుచేసి ప్రభువులవల్ల మెప్పుపొందిన ప్రజలే యీ యీనాములు పొందారు కాని సామాన్యంగా ఏదో నవుకరీచేసి, కాళ్లుగుద్ది, ఏడిస్తే యిచ్చినవికావు. అలాంటి బ్రహ్మాండమైన త్యాగాలు చేసినటువంటి త్యాగశీలులకు యీనాములు యిచ్చిన విషయంలో ఈరోజున మనము వాటిని రూపుమాపాలని చూస్తున్నామంటే, అది ఏరూపంలోనూ మానవసమాజానికి, ఏ పరిస్థితుల్లోను కూడనిపనిఅని మనము గుర్తించుకోవాలి. ఈబిల్లును సాంకేతికంగా, విపులంగా, సుస్పష్టంగా మన వెంకటరావుగారు వివరించారు. ప్రస్తుత వర్తమానంలో మనం amend చేసిన బిల్లువిషయంలో కొద్దిగా నేను మనవిచేస్తాను. ఇదివరలో "whole village" అంటే అది estate అయింది. రెండవది "whole village" అనేది differents grants అడిగినంతమాత్రాన estate కాదన్నారు. అందు

Sri Raja V. V. Krishnam Raju Bahadur] [5th December 1955

చేత 1945 లో దానిని amend చేశారు. అంతేకాకుండా different trades, different grants కాకుండా కండ్రిక, hamlet అనే పదములోకూడా అది పూర్తిగా village కాదు కాబట్టి, ఇదికాదుఅని కొంతమంది recent గా 1946లో జరిగినతీర్పుల్లో ఇది escape అయింది కాబట్టి వాళ్ళనుకూడా ఈరూపంలో తీసుకువచ్చి మట్టంచేయాలనే ఉద్దేశ్యంతోటే కరివెన సత్యాగ్రహము పూర్తిఅయింది. వారిఒత్తిడికారణంగా ఈరోజున యీబిల్లుపెట్టారు. ఆ పరిస్థితుల్లో కండ్రిక, hamlet ఈరోజున estatesగా భావించేవాటికి సమస్తహక్కులను రూపుమాపుతూ రైతులకు హక్కు యిస్తున్నారు గాని శిస్తును తగ్గిస్తున్నారా అంటే లేదు. అదిచాలా విచారించవలసిన విషయము. అందుచేత 1908 estate act వచ్చినప్పుడుకూడా rent equitable rent అనిచెప్పి ఒప్పుకున్నారు. 1937 వ సంవత్సరమునకు ధరలు తగ్గలేదు. social justice వన్నప్పుడు యీరోజున ధరతగ్గించామంటే శిస్తుతగ్గించామంటే ఏ రూపంలో తగ్గించాయో ఏ స్థాయిలో తగ్గించామో ఒకసారి హృదయంలో ఆత్మపరీక్ష చేసుకోనమని చెబుతున్నాను. అయినప్పటికి శిస్తుతగ్గింపు పెట్టారాఅంటే శవాన్ని ఇంట్లోపెట్టినట్లు అర్థము అవుతుంది. అట్టి పరిస్థితులలో సాధారణంగా abolish చేసి compensation ఇస్తే యింకో వృత్తో, వ్యాపారమో చేసుకొని బ్రతుకుతూ ఉంటారు. అలాంటి పరిస్థితుల్లో యీబిల్లును తీసుకువచ్చి ఒక section of people ను మానభంగము చేస్తున్నాము అన్నమాట. ఈరోజున మనం ఒకవంక land reforms పెడుతున్నాము. socialistic pattern of society అయినప్పుడు సోషలిస్టు ఉద్దేశ్యము ఏమిటి అంటే సార్వజనిక భ్రాతృత్వము అని మాట్లాడుతున్నప్పుడు ఈరోజున ఈబిల్లు ద్వారా ఎన్నో village కుటుంబాలను, land less poor చేసి మన కాందిశీకులు లాగా తయారుచేస్తున్నాము. మనహృదయం ఏరూపంలోఉన్నదో ఆలోచించుకోవాలని మనవిచేస్తున్నాను.

తునిలో సాధారణకుటుంబీకుడు బ్రాహ్మణుడు 30 ఎకరాలు ఈనాముఉంటే రాజాగారుఅయితే బాగాశిస్తు ఇస్తారని మీరేదున్నండనిచెప్పి తను ఎక్కడికో ఉద్యోగముకోసం, భుక్తికొరకు పోయాడు.ఈరోజు బిల్లుప్రకారంగా దానిని నాకు వర్తింప చేస్తున్నారు. అలా అతనిని land less poor చేస్తున్నారంటే యీబిల్లుయొక్క అర్థమేమిటో మన సొసైటీయొక్క భావి ఎలాగుఉంటుందో యోచించి మీరు చర్చసాగించాలి. సెలెక్టుకమిటీకి సెటిల్ చేయాలి, ఓటింగుకు పెట్టాలని మిమ్ములను పదే పదే కోరుతున్నాను.

అంతేకాకుండా యీరోజున అనేకమంది widowsకి ఉన్నారు, మైనరు ఉన్నారు, అంగవిహీనులు ఉన్నారు, ముసలివారు ఉన్నారు, వారు సాగుచేసుకోలేరు, అందువల్ల ఆ భూమిని ఎవరోచేస్తున్న widows వున్నారంటే వారుపోయి భూమిని సాగుచేసుకోలేరు గదా. మైనరు వున్నాడంటే తల్లిదండ్రులుపోయి చదువు కుంటుంటే ఎక్కడో అప్పుతెమ్మకొని చదువుకుంటుంటాడు. ఆరకంగా వాళ్లు ఉంటూ వారిభూమి ఏ మధ్యతరగతి రైతుకో సాగుచేసేందుకు ఇస్తుంటే ఆభూమి మీద వారికి హక్కుయిస్తున్నారు. ఈరోజున మీరుయిచ్చే compensation చూస్తే తగ్గిపోతోంది. అందువల్ల వాడికి భుక్తిగడువదు, చదువుసాగదు. జీవితము అంతాకూడా వ్యర్థము అయిపోతుంది. ఆ తనఖాతెచ్చిన డబ్బువల్ల, వాడి స్వంత ఆస్తి, ఇతరఆస్తి పోతున్నాయి. అలాంటి ఘోరాతిఘోరమైన కష్టాలు ఎవరికి కలుగుతాయి అంటే మన సోదర కుటుంబీకులకు, మానవసాటి కుటుంబీకులకు జరుగుతాయి. అటువంటప్పుడు దానివిషయంలో మాత్రము ఒకస్థాయిలో ఆవిషయా లన్నీ చూడాలనిచెప్పి సోదరసభ్యులకు, ప్రభుత్వమువారికి, అధ్యక్షులవారికి మనవి చేస్తున్నాను. విశాఖపట్టణం జిల్లాలో ఒక ఈనాము village ఉన్నది. అది వెంకటరావుగారి బిల్లుప్రకారము estate అయింది. కాని తరువాత అది కోర్టుకు వచ్చేటప్పటికి అది estate కాదు అని చెప్పారు. కాని శిస్తు తగ్గింపుచట్టము మాత్రము అమలుజరిగింది. ఆ శిస్తుచట్టముయొక్క పరిణామము ఎలావున్నదంటే ఒక విషయాన్ని మనవిచేస్తాను.

విశాఖపట్నం జిల్లాలో చింతలపాలెం అనే గ్రామముంది. దానిలో ప్రాతులు నగరాలు వుంటారు. ఆదేశ ప్రాంతములో ఉచిత వైద్యముచేసి ప్రజలకు అనేక సౌకర్యాలు కలుగజేసిన ప్రముఖ వైద్యులు. వాండ్ల నిపుణత వాండ్ల ప్రజాసేవకు మెచ్చి ఆరోజున సంస్థానాలు, యినాములు యిచ్చివుంటారు. దానికి మన వెంకటరావుగారి బిల్లు ప్రకారంగా Rent apply చేస్తే పరిణామము ఏలాగుం టుందో ఒక్కసారి హృదయములో పెట్టమని మనవిచేస్తున్నాను. ఇప్పుడు మాకిన వెంకటనరసింహం పాత్రుడువున్నాడు. ఆయనకు మొట్టమొదట శిస్తు రు. 95-8-0 వస్తూఉండేది. శిస్తు తగ్గింపు చట్ట ప్రకారం ఆయనకు రు. 33-14-0 వస్తుంది. కాని వారు 60 రూపాయలు కట్టుబడి కట్టుతూవుండగా రు. 90-8-0 రాబడివస్తూవుంటే శిస్తు తగ్గింపు చట్ట ప్రకారము రు. 33-14-0 లకు తగ్గిపోతే ఇప్పుడు వాండ్లె రు. 26-2-0 extra కట్టుకోవాలి అన్నమాట. శిస్తు తగ్గింపు చట్ట పరిణామము యీ రూపములో వస్తుంది. ఇదే రూపములో చెప్పితే ఇంకా 5-6 కుటుంబాలు వున్నాయి. మొత్తము కుటుంబానికి రాబడిచూస్తే రు. 1302-0-0

ఆ రాబడి యీ రోజున రు. 460-1-6 లకు తగ్గిపోయింది. కాని కట్టుబడి మాత్రము రు. 540 రూపాయలు కట్టారు. ఎక్కడ తెస్తారు. యీలాంటి శిస్తు తగ్గింపు చట్టము ప్రకారం అనేక కుటుంబాలు అధ్వానస్థితిలో వున్నాయి. పోని abolish చేసినా జోలెకట్టుకొని బ్రతికేవాండ్లు. యీలాగు వాండ్లను త్రిసంకు స్వర్గములో పెట్టడము చాల అన్యాయము. అలాగే చాల అన్యాయాలు జరుగుతూ వున్నాయి. Abolish చేయండి లేదు వృత్తి కల్పించండి.

SRI P. NARASIMHAPPA RAO :— శ్రీ రాజాగారు చెప్పినటువంటి వారు ఇప్పుడువేలాది రూపాయల వడ్డి వ్యాపారము చేస్తున్నారట నిజమేనా ?

SRI RAJA V. V. KRISHNAM RAJU BAHADUR :— రేపటి రోజున కాంగ్రెస్ గవర్నమెంటు ఏర్పాటుచేసే అగ్రేరియన్ రిఫార్మ్స్ కమిటీవుంది. కుమరప్ప కమిటీవుంది. అలాంటి కమిటీవారుకూడా యీరోజున ఏమి చెప్పారంటే examine చేయమని చెప్పారు. Page 7 లో ఏమి చెప్పారంటే కుమరప్ప కమిటీ report లో 'The committee is strongly of the opinion that in the agrarian economy of India, there is no place for the intermediaries and that lead must belong to the tillers subject to the conditions maintained here-after. The committee has therefore recommended that the future sub-setting of land will be prohibitted except in the case of widows, minors and other disabled persons అని చెప్పారు. అట్టి పరిస్థితులలో కమిటీవారు recommend చేస్తూవుంటే యీరోజు కనీసము మాట్లాడకుండా చూడకుండా జేస్తున్నామంటే ఇది మానవ సమాజవికాసానికి కమ్యూనిస్టు పార్టీ కానివ్వండి సోషియలిస్టు పార్టీ కానివ్వండి మరి ఏ పార్టీ కానివ్వండి, ఇది మీ దృష్టిలో పెట్టుకొని చర్చకొనసాగించాలి అనే విషయము మాత్రము విశాల హృదయముతో ఆత్మపరీక్ష చేసుకోవాలి. ఎందుచేతనంటే "లోకాఃసర్వజనో సుఖినోభవంతు" అన్నారు. కాని ఒక class of people ను పాడుచేసి ఇంకొక class of people ను పైకి తీసుకొస్తామంటే న్యాయముకాదు. Land less people కు భూములు కావాలి. భూములు యిచ్చి వేయాలని మనము బాగా మాట్లాడుతున్నాముకదా ? యీ మాదిరి లక్షలాది people ఎన్నో తరాలనుంచి భూమిని అంటబెట్టుకొని దానిలో కృషిచేసి జీవించే ఒక section ను యీరోజున land less poor చేస్తూ మరొక ప్రక్కన land less poor చెయకూడదనే దానికి దీనికి ఎంతో వైరుధ్యముంది. Land less poor కు lands చూపించాలి బ్రతికించాలని చెప్పుతున్నాము. అసలు కొన్ని సంవత్సరాలనుంచి land ను పెట్టు

కాని కృషిచేసి మానవవికాసానికి అనేక సేవచేసే కుటుంబాలను యీ రోజున land less poor చేస్తే కాందిశీకుల మాదిరి వాండ్లు అన్నమో రామచంద్రా అని వదలి వెళ్లాలా ? ఎన్ని లక్షుల ప్రజానీకాన్ని ఇది land less poor చేస్తుంది. Land less poor చేయడమే కాకుండా Rent Reduction బిల్లువల్ల ఇతీం ఆస్తులు పోయి కాందిశీకులలాగా బిక్షాందేహి అని పోవలసిన పరిస్థితులు ఏర్పడినప్పుడు మన యొక్క భారత సంస్కృతి సాంప్రదాయాన్ని తెలిసికొని వాండ్లుకూడా మన సోదరులే అనుకొని వాండ్లకు న్యాయము చేకూర్చ విషయములో మాత్రము విశాల హృదయముతో చేయాలి. అంతేకాని ఏదో ఉద్దేశము పెట్టుకొని వాండ్లు ఏదో రష్యానుంచో జపాన్ నుంచో వచ్చారు. అనుకోకూడదు. ఈనాము అనే పదవమువల్ల దోషమేమిలేదు. ఈనామ్ అంటె బహూకరణ. ఎందుకు బహూకరించారంటే వారు దేశానికి ఎంతో సేవచేశారు. రెండవ విషయమేమంటే కమిటీ అయిన తర్వాత clause వారీగా వచ్చినపుడు చాలా విషయాలు చెప్పతాను. దీనిలో మాత్రము ఒకే ఉద్దేశము పెట్టుకొకుండా మానవ సమాజవికాసము దృష్టిలో పెట్టుకొని అందరికీ సరియైనటువంటి అవకాశాలు యివ్వాలని కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

SRI S. RANGANATHA MUDALIAR :—Mr. Speaker Sir, before I submit my observations on general aspects of the Bill, I wish to mention that there is some confusion regarding the meaning of the word 'inamdar'. The word 'inam' or 'inamdar' seems to be sort of red-rag particularly to the leftist politicians. They seems to be suffering from an assumption that the inamdar is on a par with the zamindar. Whereas zamindars were farmers of revenue, these inamdars were no other than small land-owners analogous to the ryotwari pattadars, but with this difference, that in the case of the inamdars they hold lands, some free of rent and many on favourable rates of rent. Another wrong assumption about these inams is that these inam grants and these inam villages are in tact, in tact as they were at the time of the grant. It must be recognised that at the time of the grant, they formed large extents either in the shape of whole villages or khandrikas or portions thereof, but gradually they have been reduced considerably in extent owing to fragmention on account of succession and frequent

Sri S. Ranganatha Mudaliar] [5th December 1955

alienations. So much so, that in many cases, what are called inams are no more than 5 or 6 acres and most of the holders of these small fragmented inams are actual cultivators. That must not be forgotten. Most of these small inamdars are actual cultivators except widows, minors and disabled persons.

The land revenue policy of modern states is that a man to be called a 'cultivator' must be in actual possession of the land and he must be an actual cultivator. An exception must be made to this rule in regard to widows, regarding disabled persons and in regard to minors. They should not be deprived of their holdings which are their sole means of existence simply because they do not happen to be actual cultivators. Even Kumarappa report makes an exception in favour of these classes of persons. In the same report it is stated that people who have been cultivating lands continuously for 6 years must be given occupancy rights ; and so, as there are several small inamdars who have been cultivating these lands for much longer period than 6 years and as they are themselves actual cultivators, They are likely to be seriously affected by this legislation. If widows and disabled persons or minors are deprived of their holdings are taken away and given away to third parties, they will find themselves as beggars in the streets. Once he is deprived of his small holding, he will become a landless poor as much as any other. Further, an inamdar who wishes to cultivate the land personally may be given the option to retain the inam by giving to Government such revenue as a third party would give. And where the inam consists of a big area, the inamdar must be given the option to retain so much of his inam as would be an economic unit. say 25 acres as proposed by the Land Reforms Commission or such an extent in respect of which cist up to Rs. 250 is payable. What I wish to submit is that by means of this legislation, there should be no room for exploiting one class by another class. The person who was in possession of some of these inams on 7th January

1948 may be persons who in addition to these inam lands may have lands in a ryotwari area, whereas the inamdar whose lands it is sought to be taken away from him, may have no other property except this inam. Depriving him of his inam and giving away to a third party because the third party was in possession of the land on 7th January 1948 is nothing short of exploitation It is a case of plundering Peter to pay Paul. Therefore my request is that these small inamdars may be exempted from the operation of this Act and every inamdar should be permitted to retain as much land as he could personally cultivate, or as much land as would constitute an agricultural unit or such an extent in respect of which costs up to Rs. 250 may be paid.

In addition to these general observations, I request the Hon. Minister to clarify Section 3 (2) (d) and the items in clause (d). There may be hamlets or khandrikas which may be less than half the total extent of the village as recorded in the revenue accounts. If any such hamlet or khandrika is less than half the total extent of the village, it must be excluded from the operation of this Act. Further item 2, in clause (d) of Section 3 (2) must also be clarified. Clause 6 seems to contemplate compensation to be paid to inamdars. I wish to know if it is the intention that all villages and khandrikas etc., which become 'estates' by virtue of this Act, become 'estates' within the meaning of the Estates Abolition (and conversion into Ryotwari) Act XXVI of 1948. That point also has to be clarified. With these observations, I close my speech, with thanks to the Speaker.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :—అధ్యక్షా, ఇది నిజంగా వెంకట్రావుగారు చెప్పినట్టు అసలు reforms చేయడానికి కాకుండా యిదివరకు Act లో వచ్చినట్టి పొరపాటును సవరించడానికి అనేది నిజమే. ఐతే ప్రధానంగా ఆరోజున కనుక యీ amendment వచ్చినట్లయితే అనేక గ్రామాలలో రైతులు చాలా సౌకర్యం పొందివుండేవారు. కాని అప్పటినుంచి యిప్పటికి లెక్కవేసుకుంటే చాలాసంవత్సరాలు గడచినవి. 1948 నుంచి 55 వరకు 6 సంవత్సరాలు గడిచిపోయినవి. గడచిపోయిన సంవత్సరాలలో అవకాశం వున్నవాళ్లు

Sri Vavilala Gopalakrishnayya] [5th December 1955

High Court కు వెళ్ళి హైకోర్టులకు వెళ్ళి, క్రిం.ది రైతాంగం కదలలేక పోయినప్పటికీ అగ్రహారందార్లు వారియొక్క తెలివితేటలు, బలం, అవన్నీ చూసుకొని వాళ్ళకు అవకాశం లేకుండా కోర్టు డిక్రీలు పొందివున్నారు. Retrospective effect యివ్వండి అనే సమస్య వచ్చినప్పటికీ Court decree పొందినవాటికి అమలుజరిపే అవకాశం వచ్చినప్పుడే నిజమైన ప్రయోజనం వస్తుంది. కాని ఎప్పటినుంచి ఉపయోగపడుతుంది. అనేది చాలా ప్రధానంగా అవుపడుతుంది. ఇప్పటినుంచి ఉపయోగపడడం మాత్రం రైతుకు ఎక్కువ సహాయం చేసినటువంటిదికాదు. ఇంతవరకు నయమే, ఇప్పట్నుంచి మిగిలినది కొంత చేసుకోవచ్చు, కాని యిదివరకే కోర్టులకు వెళ్లడం అతిజాగ్రత్తగా వ్యవహారం చేసుకోడం కొన్నిచోట్ల నాకు తెలుసును. గరికిపాటి అగ్రహారం వున్నదంటే, రైతులకుకూడా తెలియకుండానే ఊర్లో లేనప్పుడుచూసి గోడలకు అంటించి decree అయిపోయింది అనేటటువంటి ఊర్లున్నాయి. హసనాబాదు అగ్రహారంలో అలానే జరిగింది. పేర్లున్నాయా అంటే పేర్లు లేవని తీసేసినవి చాలావున్నాయి. ఇవ్వాళ, రేపు ఎక్కడనుంచి, ఏదయినా వస్తుందేమోనని చెప్పి వారే గ్రామకరణాలయి వున్నందువల్ల లెక్కలు వ్రాసేటపుడు జిరాయితీ లేదు మనుష్యులు లేరు, అంతాకూడా అగ్రహారందారు స్వయంగా చేసుకున్నట్టు వ్రాసినటువంటివికూడా వున్నాయి. అందువల్ల వాళ్లు courts కు పోతారా, వాళ్లు prove చేసుకోవాలని చెబుతారు. కాని prove చేసుకోవాలంటే వీళ్లదగ్గర ఏమీలేవు.

Sri RAJA V. V. KRISHNAM RAJA BAHADUR :—మీరన్నది పొరపాటు, ఎందుచేతనంటే grants యిచ్చినట్టు grants లో వ్రాస్తారు. ఆ grant లలో ఫలానా గ్రామం అనిచెప్పి named village అని పేరుంటుంది. కరణాలు చేసినంత మాత్రంచేత పోదు. ఆ భయంలేదు.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :—వారి అనుభవం వేరేమో బహుశః. నా అనుభవం దానికి వ్యతిరేకంగావున్నది. దానికి కారణంవున్నది. వారు అగ్రహారం దారులకు రక్షణకావాలని పని చేస్తున్నారు. నేను యినాందారు రక్షణకోసం కాదు రైతు రక్షణకోసం పనిచేస్తున్నాను. ఇద్దరి దృక్పథంలో, అనుభవంలో, ఆలోచనలో చాలా తేడా వచ్చినమాట నిజమే. అదికాదు మీరు కూడా ఇనాంరైతు రక్షణ చేస్తున్నాం అంటే సంతోషం. ఆవిధంగానే ఆలోచించండనికూడా మళ్ళీ మనవిచేస్తున్నాను. ఐతే దీంట్లో వస్తున్నటువంటి ప్రధాన సమస్య Rent Reduction Act యిదివరకు అమలు జరిగింది కాని మనకు వచ్చి [illegible]

5th December 1955] [Sri Vavilala Gopalakrishnayya

వచ్చేది. Rent Reduction Act అమలు జరుపుతుండగా అమలు జరుపకూడదని Court decree యిస్తే మేము ఏమిచేయాలంటున్నాను, Rent Reduction Act అమలులోవుంది కావున ప్రభుత్వం శిస్తు వసూలుచేసే ట్రెజరీలో కట్టింది. తర్వాత ఈనాందారు ఇజక్షను చేశారు. అప్పుడు Rent Reduction Act క్రింద చెల్లించిన సంవత్సరాలనుకూడ తనకు యివ్వవలసిన రేటుప్రకారం తెప్పించవలెనని చెల్లించినచో రెంటు చెల్లించుటకు తప్పిపోయినాడు కనుక అతనిని ఖాళీచేయించి తనకి తనకు యిప్పించవలసిందిగ ఈనాందారు కోరుతున్నాడు. ఈవిధంగా రైతు నలిగిపోతున్నాడు. ఈ అయోమయ పరిస్థితినుండి రైతును రక్షించేందుకు తగిన సూచన బిల్లులో చేర్చాలి. వెంటనే అందుకు అధికారము యివ్వాలి. ఇంకా Contention లో వున్నామేకాని ఏమీ చేయడంలేదు కనుక పోతున్నదంటారు. అవతల వాళ్లు కోర్టుకు తీసుకోవచ్చు. Decree వచ్చింది. Decree వచ్చినదానికి ఏమిచేసినట్లు? మా తాలూకాలో 5, 6 అగ్రహారాలలో Decree అయినవి వున్నాయి. వాళ్లు చేతులు కడుక్కొని రావడమే అవకాశం యిచ్చేటటువంటి పరిస్థితులలో మనం యివ్వకపోతే ఏమీ ప్రయోజనంలేదు. ఇది Retrospective effect అన్నప్పుడు యిదివరకు జరిగిన Cases అన్నిటికీ వర్తిస్తుంది. కాలుకారుని Bill వచ్చినపుడు మనం ఒకమాట చెబుతున్నాం. Court decree యిచ్చినప్పటికీ Execution జరిగినప్పటికి వాటికి Contrary గా అమలు జరిపితే రైతాంగానికి హక్కు రావాలని చెప్పాను. అదే యిప్పుడుకూడా మనవిచేసి దాని సంగతి ఆలోచించాలని చెబుతున్నాను. ఇది Committee కి పంపిస్తాం కనుక Committee ఏమిచేస్తుందో చూడాల్సిన పనికూడావున్నది. Less than half అన్నమాట ప్రమాదంలేదన్నారు. వారి అభిప్రాయంప్రకారం జరిగితే చాలా సంతోషం. ఆ విధంగా కావాలనేకోర్తాం. కాని వచ్చిన చిక్కు వేరు. మా తాలూకాలో పాకాలపాటి అగ్రహారం, నేరీవున్నది. కాని అగ్రహారం Ayacut అంతా మొత్తం చాలక 25 ఎకరాలు మాత్రమేవున్నది. అది Whole inam క్రింద లెక్కవ్రాశారు. ఊరు మొత్తంకూడా ఖండిక క్రిందకురాదు. అటువంటప్పుడు చిక్కువస్తుంది. ఇంకోచోటికివచ్చినపుడు అపూర్లో 200 ఎకరాలపొలం వున్నది. 150 ఎకరాలు ఒకవైపు పోయింది. 50 ఒకవైపు వచ్చింది. 50 Minor inam క్రింద 150 దానిక్రిందకుపోతుంది. ఈ చిక్కుగురించి రేపు కమిటీ చాలా తీవ్రంగా ఆలోచించవలసిన అవసరంవున్నది అని నేను మనవిచేస్తున్నాను. తరువాత యీ Tribunal authorities తో "ఈ సవరణ జరుగుతున్నది కనుక ఆగండి" అని చెప్పాలి. మీరు ఎలాంటి చర్యలు తీసుకోకుండా వుండేపద్ధతి.

Sri Vavilala Gopalakrishnayya] [5th December 1955

వాళ్లకు అప్పచేప్పేబదులు ఒకమాట చెప్పాలి. వాళ్లే తేల్చుకోవాలని చెప్పారు. High court కు పోతుంది. ఇవ్వాళ విచారణలోవున్నది కనుక indemnity యిచ్చినట్టుగానే ఏకోర్టు తీసుకోకూడదని ప్రభుత్వం ఒకవిధంగాచేస్తే బాగుంటుంది. క్రిందటి తడవ మద్రాసు అసెంబ్లీ రైతులు పోయినా పాతరైతాంగానికి limitation లేకుండా బిల్లు తెచ్చింది. ఐతే దాంట్లో రాజీకుదరనందువల్ల విఫలం అయిపోయింది. మద్రాసు ఆంధ్రరాష్ట్రింవచ్చింది. అందుచేత అది రోజు వస్తున్న దేగాని అమలు జరగడంలేదు. చివరదశలోవున్నటువంటి Decree లన్నీకూడా అమలుజరిపేపరిస్థితి వెంటనేDecree కోసం వారు ప్రయత్నిస్తారు. మనం యింత చేస్తున్నప్పటికీ అగ్రహారందారులయొక్క క్షేమంచూసేటటువంటి అధికారులు లేరనిచెప్పి అనుకోడానికి వీలులేదు.

రైతులను అభిమానించే అధికారులులేరని అనుకోనడానికి వీలులేదు. అధికారులు రెండుపక్షాలకు చెందివుంటున్నారు. ఆర్డరుఇచ్చినాకూడా ఒప్పుకోనడానికి వీలులేదని ఆయనే ఖాయపరుస్తారు. మనము ఈ విధముగా తీర్మానముచేసినా ఇట్లా అనవచ్చును. అదేవిధముగా ఉన్నవారికి రక్షణఇచ్చేపద్ధతిఉన్నది. దానికి నేను మనవి చేసేదేమిటంటే ఇప్పుడు కోర్టులలో జరుగుతున్నవి అన్నీ ఆపివేసే ప్రయత్నం చెయ్యడం అవసరం ఉన్నది. వారు ఏవిధముగాపోతారో Precedent ఇక్కడ చెప్పడంకాదు. ప్రభుత్వం Executive గాఆలోచిస్తుందా? లేక ముందుగానే ఒక ఆర్డినెన్సుచెయ్యడానికి ఆలోచిస్తుందా ? ఈ ఆక్టువచ్చేలోపుగా చెయ్యవలసిఉంటుంది.

Sri N. VENKAIAH :—అధ్యక్షా, ఈ బిల్లును తీసుకువచ్చినందులకు రివెన్యూమంత్రిగారిని అభినందిస్తున్నాను. మనము నేడు యింకా మేలువరం హక్కులను గురించి ఆలోచిస్తున్నస్థితిలో ఉండడము విచారకరము. భూసంస్కరణలు కావాలంటున్నాము. కుడివరంహక్కు రైతులహక్కులుకూడా ఏ విధముగా మార్పు చెయ్యవలెనని ఆలోచిస్తున్నాము. ఇలాంటి సందర్భములో మేలువరం హక్కులను, శిస్తులను నిర్ణయముచెయ్యకుండా ఉండడము విచారకరము. మొత్తముమీద మనరాష్ట్రములో మేలువరం హక్కులు రెండుమూడు విధముగా ఉన్నాయి. (1) ప్రభుత్వంవారు. (2) జమీందార్లు. (3) యినాందార్లు

5th December 1955] [Sri N. Venkaiah

జమీందార్లు కొంతశిస్తు మూడింట రెండువంతులు తాము తీసుకొనేహక్కు సంక్రమింప చేసుకొన్నారు. ఇనాందార్లు ఏవోకొన్నిపనులు చేసినందుకు పారితోషికముగా ప్రభుత్వంవల్ల యినాములు పొందేరు. ఈ పారితోషికం పొందినవారు మామూలుగా మేలువరం పారితోషికం పొందేవారికి ఏవిధమైన హక్కులుఉన్నవో ఆ హక్కులే కాక కుడివరం హక్కులుకూడా ఉన్నవని అనిపించుకోడానికి కొంతవ్యవసాయము చేసే రైతులను దమాయించి వారిమీద కుడివరం హక్కుదార్ల లాగున అధికారం చలాయించడము ప్రారంభించడం అందరికి తెలిసినవిషయమే. అయితే 1908 Act వల్ల సరీగా వ్యవసాయము చెయ్యాజాలనివారు గ్రామాలలో ఉండజాలనివారు 1908 ఆక్టుక్రింద మేలువరంహక్కులు వదలుకొన్నారు. రెండవరకంవారు 1936 ఆక్టుక్రింద తమహక్కు ఉండే గ్రామాలలో జబర్దస్తీచేసి భూములను లాక్కొగలిగి ఆక్టునుండి తమస్వాధీనము చేసికొన్నారు. కాబట్టి అన్నిగ్రామాలలో కూడా కుడివరం హక్కుదార్లయిన రైతులు ఉన్నారు. అగ్రహారందార్లు అయినప్పటికీకూడా తాము వ్యవసాయము చేసినారని గుర్తింపబడితే వారికి కుడివరంహక్కుఉన్నది అనడానికి 1936 బొబ్బిలివారిబిల్లు అనుమతి యిచ్చింది. ఆ అవకాశాన్ని ఉపయోగించుకొని కుడివరం హక్కులకు అనేక అగ్రహారాలలో ఎక్కువభూమిని ఆక్రమించుకొన్నారు. తరువాత పరిణామాలలో ఈప్రతివిషయముకూడా తేల్చుకొనవలెనంటే కోర్టులమీద ఆధారపడవలసిన స్థితి ఏర్పడింది. తమకుఉన్నది అగ్రహారం ఔనా కాదాఅంటే కోర్టు తీర్పుచెప్పాలి. అలాగే భూమిసిస్తు Act వర్తించిందా లేదాఅంటే కోర్టు తీర్పుచెప్పాలి. భూమిలో జిరాయితీహక్కు వున్నదా లేదా అంటే కోర్టు తీర్పుచెప్పాలి. ఇలాంటిస్థితి ఎప్పుడైతే ఏర్పడిందో రైతులు ప్రతిచిన్నవిషయానికి దావాలకువెళ్లి, దుర్భరమైన బాధలకులోనై పెట్టుబడికి డబ్బుచాలక అనేకమంది విడుదలచెయ్యడం జరిగింది. అమాయకులకు ఏదోవిధముగా కొద్ది ఖరీదుల వివరాలుద్వారా, లాలింపులద్వారా భూములను స్వాధీనము చేసికొనడం జరిగింది. ఈ పరిస్థితులలో కోర్టులద్వారానే తేల్చుకొనవలెనంటే అగ్రాహారందారులుకూడా అనేకమంది విపరీతముగా నష్టపడ్డారు. అయితే నేటిబిల్లులో ఆ పరిస్థితులు ఏమైనా తప్పినవాఅంటే నాకు సంశయమే. ఈరోజైన అగ్రహారమా లేదా తేల్చుకొనడానికి కోర్టుకుపోయే అవకాశంఉంది. ఇందులో ఉన్నవని ఫలాని అగ్రహారములు, కంద్రికలు, బిల్లులోని schedule లో చేర్చడము గాని, లేక గవర్నమెంటే ఆహక్కు తీసుకొని తాము ఫలానివని నిర్ణయించి ప్రకటించడముద్వారా చేసేసవరణ ఉండడము చాలా అవసరము. లేకపోతే ముందుముందు కోర్టులమీద ఆధారపడేదశ ఏర్పడుతుంది. యినాందార్ల తరఫున మాట్లాడేవారు ఏమేమో చెప్పేరు. ఈరోజున స్వయముగా వ్యవసాయంచేసే

Sri N. Venkaiah] [5th December 1955

యినాందార్లకు కుడివరంహక్కు ఉన్నదిఅంటే అందరికీకూడా తెలిసినవిషయమే. వ్యవసాయం చెయ్యడానికి దూరంఅయినాసరే తమహక్కు పోగొట్టుకున్నారు. మేలువరంహక్కు పొందినా కుడివరంహక్కుకూడా తాము వ్యవసాయము చెయ్య గలిగినప్పుడు పొందగలుగు తున్నారు. రెండవది ఈ విధానమువల్ల ఎంత దారుణ పరిణామములు గల్గినవి జనాభా రిపోర్టునుచూస్తే మీ అందరికి స్పష్టపడుతుంది. జమీందారు గ్రామాలలో జనాభాసగటున 10 మందిఉంటే దానిలో సగభాగము మాత్రము యినాందార్లే గ్రామాలలో ఉన్నారు. ప్రతిజిల్లా జనాభారిపోర్టుచూస్తే ఎందుకు ఇంత పల్చబడింది. కొన్నిగ్రామాలలో లేకుండా ఎందుకు పోయింది. అని ఆలోచించినప్పుడు అక్కడ జిరాయితీ హక్కులు లేనందున సొష్టనంగా పెట్టుబడి పెట్టి వ్యవసాయము చెయ్యడానికి అవకాశములేకుండా ఉన్నది, గ్రామాలలో ఉందని అగ్రహారందారుల దయాదాక్షిణ్యాలకు లోనైనందువల్ల తృప్తికరమైన వ్యవ సాయం నడపనందువల్లనే అని తెలుస్తుంది. భూములను సారవంతం చేసుకోలేక పోయినారు, ఎక్కువ జనాభా నివసించడానికి ఆ గ్రామాలలో అవకాశంలేకుండా పోయింది. కాబట్టి ఆ మేలువరం విధానములోని దుష్ఫలితాలను, ప్రభుత్వము తామే నేరుగా పరిపాలన చెయ్యలేనిదశలో జమీందార్లకు ఒప్పగించిన మేలువరం హక్కును తాము దీసుకున్నారు. అలాగే అగ్రహారందార్ల హక్కులను తీసుకొన వచ్చును. ఎటువంటి దుష్ఫలితాలకు దారితీస్తుందో మనము చూస్తున్నాము. అయితే ఉచితముగా తీసుకోమనడంలేదు. ఎంతఅయితే మేలువరంహక్కు ఉంటుందో అంతకు 22 వంతులు జమీందార్లకు యిచ్చేరు. ఇదివరకు వర్తించే అగ్రహారందార్లకు ఇచ్చేరు. మరి తమకువచ్చే ఆదాయమునకు 22 వంతులు యివ్వడంఅంటే ఎంత మొత్తమో, ఎంత గొప్ప ప్రతిఫలమో ఆలోచించుకొనవలెను. వృధాగా వారికి సంక్రమించిన యినాములను ప్రతిఫలంలేకుండా ఇవ్వడంలేదు. అయితే ఈ విధా నమువల్ల హక్కులులేని రైతాంగము శాశ్వతముగా వ్యవసాయముసాగించలేదు. స్థిర ముగా నిలువలేదు, గ్రామాలు పంచబడిపోవడం జరిగింది. ఇది మనము చూస్తు న్నాము. ఇంక డబ్బువిషయములో కోర్టు బాకీలు ఎంతెంతోఉన్నవి. దావాలు వేస్తున్నారు. Decree లు అయిన మొత్తముకూడా ఉన్నవి. శిస్తుతగ్గింపు వర్తింపచేస్తే మొత్తాలు కొంతవరకు తగ్గవచ్చును. ఈలోగా జబర్దస్తీ చేసి వసూళ్ల చేసుకోవడం జరుగుతూవుంది. దానిని వెంటనే stay చెయ్యడము చాలా అవసరము. ఈబిల్లు వర్తించేవాటికి ఆబిల్లు వర్తించకుండా రక్షణయివ్వడం చాలా అవసరం. సెలక్టుకమిటీ పోయేటప్పుడు ఇనాంప్రాంతాలనుచూస్తే సక్రమ మైన [illegible] తీసుకొనివచ్చి ఇనాం రైతులు తరతరాలుగా పడుతున్న బాధలను

ఈనాడైనా నివృత్తికావడానికి తగిన విధముగా బిల్లును రూపొందిస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

Sri V. VISWESWARA RAO :—అధ్యక్షా, ఇంత క్రితమే మంత్రి గారు శ్రీ కళా వెంకట్రావుగారు మాట్లాడుతూ "ఇది గవర్నమెంటు తెచ్చిన, ఒక బిల్లుకు సవరణమాత్రమే, అందులో కొంత లోపాలు ఉండుటవలన, వాటిని అన్నింటినికూడ సవరించి కొత్తగ తీసుకొని రావడంకొరకు, తీసుకొనివచ్చిన బిల్లు, అంతకన్నా వేరేకాదు" అన్నారు. నిజమే. Estate Land Act. అందులో ఉండేటటువంటి 2-3 సెక్షనులు, ఇది అందరికికూడ, ఏ ప్రాంతాలకు వెళ్లినప్పటికి కూడ, ప్రత్యేకించి ఇనాం గ్రామాలు ఉండే ప్రాంతానికి, వెళ్ళితే, వాండ్లందరికికూడ '3 (2) d' అనేది, తెలుగువచ్చినా, ఇంగ్లీషు వచ్చినా అందరికి తెలిసిపోతుంది. ఏమిటయ్యా అంటే '3 (2) d అనేటటువంటిది వచ్చి మా ప్రాణాలు తీస్తుంది అని అంటారు, అది కోర్టులకు వెళ్లినతర్వాత, అనేక భాష్యాలు రావడం, ఆ భాష్యాలలో, కోర్టులలో, High Court లలో అనేక తీర్పులు చెప్పడం ఆ తీర్పులతో అనేకమంది రైతులు, తాము అంతకు క్రితం పాతిక 50 సంవత్సరములనుంచి సాగుచేస్తూ వందల సంవత్సరాలనుంచి సాగుచేస్తూ తమ కూతుళ్లకి, తమ కొడుకులకు మధ్య భాగాలు పంచుకొనేటటువంటి గ్రామాలలో కూడా తమ హక్కులు కోల్పోయి ఆ భూములనుంచి వెళ్లగొట్టబడుతూ ఉంటే, అప్పుడు ఈ 3 (2) d అనేటటువంటిది ఒక రామనామ స్మరణలాగా తయారై దానినుంచి తప్పుకునేందుకు, ప్రభుత్వం ఎప్పుడు ఒక సవరణను తీసుకొనివస్తుందా అని ఎదురుచూస్తూ వచ్చాము. దానికి మాత్రమే ఇది ఒక సవరణగ వచ్చింది గాని, ఈనాడు ఇనాం సమస్యను పరిష్కరించడానికి, ఇనాంరైతుల కష్టాలను, పోగొట్టడానికి ఒకమార్గంగా మాత్రము ఇది రాలేదు. అయితే మన ప్రభుత్వం చాలసార్లు, "మేము అవసరంపస్తే కేంద్ర ప్రభుత్వాన్నికూడ ఎదిరించి వారు ఇచ్చిన సలహాలనుకూడ పాటించకుండా, కొత్త మార్పులతో బిల్లు తీసుకొని రాబోతున్నాము" అని చెప్పితే, మొత్తం ఇనాము సమస్యను పరిష్కరించడానికి ఒక బిల్లు తీసుకొని వస్తున్నారని మేము ఆశించాము. కాని తీరా చూస్తే ఇది ఒక Estate Land Act లో మిగిలిపోయినటువంటి ఒక సెక్షను మాత్రం సవరించడానికి పూనుకొన్నారు. గాని అంతకన్నా వేరేకాదు. కాని అవసరణలు వచ్చేటప్పుడు కొన్ని నిర్వచనములు మాత్రం తెచ్చారు. కండ్రికలవారు, ఇటువంటివి కొన్ని తీసుకొనివచ్చి, గ్రామంలో సగముకన్నా పైన ఉంటే అనే దానిని సగము అని తీసుకొనివచ్చి పెట్టారు. పూర్వము దానికన్నా ఒక అడుగు

Sri V. Visweswara Rao] [5th December 1955

ముందుకు వేసిన ఈ సగము అనే దాంట్లో ఎన్ని అడుగులు వెనుకకు వేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నవో మాత్రం ఒకటి చూపిస్తాను. నేను ఈమధ్యనే ఒక గ్రామం వెళ్ళాను. ఆ గ్రామంలో తీరాచూస్తే 304 ఎకరాలు 44 cent లు ఇనాము ఒక ఆయనకు ఇచ్చారు. రెండో ఆయనకుకూడ 304 ఎకరాలు, 44 సెంట్లు ఇచ్చారు. సమానంగా ఇచ్చారు, ఈమధ్యన సర్వేచేసిచూస్తే ఒక ఆయనకు ఉన్న భూమి ఎంత అంటే 304 ఎకరాలు. 88 సెంట్లు, ఇంకొక ఆయనకు 304 ఎకరాలు మాత్రమే లేక 2, 3 సెంట్లు తక్కువగానో ఉంది. రేపు ప్రొద్దున ఏమి జరుగుతుంది ? ఆ ఊళ్లో ఈ చట్టమే ప్యాసై, అక్కడికి వెళ్లితే, 304 ఎకరములు ఉన్నటువంటి రైతులు ఆ ఇనాందారి భూములలో ఉండేటువంటి రైతులందరుకూడ, అది ఇనాముగ గుర్తించడానికి, ఈ చట్టం, ఈ సవరణలు దానికి వర్తించకుండా, పోతుంది. మిగిలిన 304 ఎకరాలు, 88 సెంట్లు ఉన్నటువంటి ఇనాందారు భూములకు మాత్రం ఈ ఈ చట్టం వర్తించడం అనేది జరుగుతూ ఉంది. ఒక 83 సెంట్ల భూమివల్ల ఈ వ్యత్యాసం వచ్చింది అంటే, half the village అని చెప్పేటటువంటి సవరణ ఏ రూపంలో రైతులకు సహాయకరంగా ఉంటుందో, కష్టపరుస్తుందో, లేక నష్ట పరుస్తుందో మనము స్పష్టంగా చూడగలుగుతాము. ఇది కోర్టులోకి వస్తుంది. కోర్టులో మళ్లా, భాష్యాలు చెప్పవలసినటువంటి అవసరం ఏర్పడుతుంది. సగాని కన్నా ఎక్కువగ ఉంది కాబట్టి, ఆ ఎక్కువ అనే పేరుతో, దీనిని కొట్టివేయడానికే పూనుకొంటారుగాని ఈ రైతులకుమాత్రం రక్షణ కలుగచేయటానికి పూనుకోరు. ఇన్ని సంవత్సరములనుంచి, ఇంతకాలంనుంచి, మనం ఆందోళన చేస్తున్నాము. 1948 వ సంవత్సరం ఆ ప్రాంతంలో జమీందారి రద్దుచట్టం వచ్చింది. ఆనాడే Kala Venkata Rao గారు రెవిన్యూ మంత్రిగా ఉండగా వాగ్దానంచేశారు. ఇనాం దారి రద్దుచట్టం ఆరు నెలలో తీసుకొని వస్తానని చెప్పారు. ఆరునెలలు కాదు. అటువంటి, 16 ఆరు నెలలు గడిచిపోయినవి. కాని, ఈనాటికికూడ చట్టానికి ఒక చిన్న సవరణ మాత్రం తేవడానికి పూనుకొంటున్నారుగాని మొత్తం. ఇనాందారి సమస్యను అంతాకూడ పరిష్కరించడానికి పూనుకోక పోవడం మాత్రం చాల విచారించవలసిన అవసరం ఏర్పడుతుంది. క్రిష్ణంరాజబహదూరు గారు ఇనాందార్లు చాల బాధపడుతున్నారని చెపుతున్నారు. వారు బాధలు పడుతున్నారని చెప్పడానికే మీరు Treasury Benches లో కూర్చొని ఉన్నారు అని నేను చెప్పకోవలసిన అవసరం వస్తుంది. అటువంటివారంతా treasury benches వెనకాల ఉన్నారు. కాబట్టే మొత్తం ఇనాం సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం పూనుకోవడంలేదు. అందుకనే ప్రభుత్వం, రైతుకు, [illegible] రైతుకు మధ్యని ఒక అంతస్తుంది. అలాగే కాపాడుతామని చెప్పి

ఏదో వ్యవసాయ సంస్కరణల సంఘాన్ని వేశారు. ఆ రిపోర్టు వచ్చింది. దానిని పరిశీలించినపుడు, తర్వాత శాసనము తెచ్చినపుడు ఈ విషయం ఆలోచిస్తామని చెప్తున్నారేగాని, దానికి దీనికి ముడి పెట్టడం సరియైన పద్ధతికాదు. దానిని కూడ ఈ సందర్భంలోనే పరిష్కరించవలసినటువంటి అవసరం ఉంది. అది పూనుకోనంతవరకుకూడ, దానివల్ల రైతులకు మాత్రం జరిగే ఫలితాలు చాలతక్కువ అనేది చెప్పవలసిన అవసరం వస్తుంది. అదేవిధంగా ఇంకా half the village అని అంటే ఇంకొక సమస్యకూడ చూడండి. అనేక గ్రామాలలో అడవులు ఉంటాయి, కొండలు ఉంటాయి, ఇవి అన్ని కలుపుకొని సగమా? పోరంబోకులు ఉన్నప్పుడు ఆ సగమంతా ఏమి కావలెను? దానివల్ల రైతులకు ఏమైనా ఉపయోగం ఉన్నదా అని ఆలోచించితే, రైతులకు ఉపయోగంలేకుండానే పోతుంది. ఈ బంజర్లు ఇవి అన్నికూడ వాటితో కలిపినపుడు చాల ఇబ్బందిపడవలసిన అవసరం వస్తుంది. కాబట్టి దాని విషయంకూడా దీంట్లో స్పష్టంగా చూడాల్సిన అవసరంఉంది. ఇంకొక విషయం ఏమిటంటే, అనేక సందర్భాలలో, నిన్న మొన్న ఇతర సందర్భాలలో, మనము చట్టాలు చేశాము. ప్రభుత్వానికి కావలసినటువంటి డబ్బు రూపంలో ఆలోచించవలసిన చట్టాలు వచ్చినపుడు రైతులు కోర్టుకు వెళ్లుతారేమో, రిట్లు వేస్తారేమో, అందుకు రక్షణ కలుగచేసి కోవాలని, కోర్టులకు వెళ్లడానికి వీలులేదు. అన్నికూడ Deputy Collector గారు, ఆయనపైన కలెక్టరుగారు, ఆయనపైన Revenue Board. Revenue Board పైన ప్రభుత్వం అని దాంట్లో సవరణలు పెట్టుతూ Executive powers అన్నికూడ ప్రభుత్వమే తీసుకొంటూ, Judicial power లోకి వెళ్ళటానికి అవకాశం లేకుండా చేస్తూ ఉండేవారు, కాని ఈచట్టంలో ఏమి చేస్తున్నారు? ఈ చట్టంలో అసలు, సమస్యలు త్వరగా పరిష్కరించడానికి. ప్రభుత్వం గాని, ఇనాందార్లు గాని, పరిష్కారం చేయనియ్యకుండా చేసేదానికి చూస్తున్నారన్నట్టుగా, ఇది అంతా కోర్టులద్వారా పరిష్కారం కావలెను, అని చెప్పి, ఈ చట్టంలో కోర్టుల దగ్గరకే వెళ్లమని చెప్పారు. ఈ కోర్టులద్వారా వెళ్ళితే ఇది ఎంత కష్టమైన విషయమో, తీర్చటానికి ఎంత వీలుకాని విషయమో మీకందరకు కూడా తెలుసును. ఒసారి ఇనాందార్లు కోర్టులలో 10, 12 సంవత్సరములు తిరిగి, విసిగి, వేసారి, మరి ఏమి చేయలేని పరిస్థితి ఏర్పడంకూడా అనేక సందర్భాలలో జరుగుతుంది. మా ప్రాంతంలో చూస్తే బొమ్మలూరు, కంద్రిక, ఎన్ని కోర్టులుఉన్నాయో అన్ని కోర్టులు తిరిగారు వాండ్లందరికికూడ భూములలో హక్కు పోయింది. వాండ్లందరికి అది ఇనాంకాదని చెప్పి కోర్టులు తీర్పు ఇచ్చినాయి. Eviction ఆర్డర్లు రావడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇపుడు supreme court కు వెళ్లాలి. అనివాండ్లుసిద్ధంగా కూర్చొనిఉన్నారు. అక్కడికి వెళ్ళాలంటే డబ్బు కావాలి. ఇప్పటికే వాండ్లకుఉన్నటు

వంటి లావత్తు ఆస్తిని అమ్ముకోవటం అనేది, తాకట్టు పెట్టుకోవడం అనేది, అన్ని పూర్తి అయిపోయినాయి. Supreme కోర్టుకు వెళ్ళడానికోసం డబ్బుకోసం ఎదురుచూస్తూ, యింతలో యీబిల్లు రాబోతుంది. ఈబిల్లువలన మనకు యేమైనా రక్షణ కలుగుతుందా అని ఎదురుచూడడం జరుగుతుంది. అదేవిధంగా చిరివాడ ఇటువంటి గ్రామాలు అనేకం ఎదురుచూస్తున్నాయి. కాని ఈ రైతులను తమ హక్కులను నిరూపించుకోమని చెప్పి, యీబిల్లులో చెప్పడం జరుగుతుంది గాని, గవర్నమెంటులో అన్నికూడ documents ఇనాములు, గ్రాంటులు ఉన్నటువంటి ఇనాందార్లు తమ హక్కులనుమాత్రం రుజువుపరచుకోమని చెప్పి, అదికూడ tribunal ద్వారా రుజువుపరచుకుంటే చాల తేలికఅవుతుందని, ఇంతకాలం పట్టదని, రైతు గాని, యినాందారుగాని కోర్టులో అనవసరంగా కాలయాపనగాని, డబ్బుగాని వృధాగా ఖర్చుపెట్టకుండా. సాధ్యంఅవుతుందనే రూపంలోగాని, యీబిల్లు తీసుకొని రాకపోవడం చాలా విచారకరం. ఇటువంటి విషయంలో ప్రభుత్వం చాల చులకనగచూడటం మాత్రం జరుగుతుంది. రైతులయొక్క కష్టాలవిషయం ఆలోచించేటప్పుడు, వాళ్లందరినికూడ కోర్టుకువెళ్ళండి, కోర్టులో పరిష్కరించుకోండి అని చెప్పడం, సరియైనపద్ధతికాదు అని చెప్పవలసియున్నది. వాటిని అన్నింటినికూడ మార్చవలసిన అవసరం ఈ బిల్లులో చాలవుందని చెప్పవలసి యున్నది. Select Committee కి వెళ్లివచ్చిన తర్వాత మొత్తం క్లాజువారీగా తీసుకొనేటప్పుడు, ఈ విషయాలను యోచించవలసిన అవసరం దానిని మార్చవలసినఅవసరం ఉందనిచెప్పి, వాటినిఅంతా దృష్టిలో పెట్టుకోమని కోరుతూ సెలవు తీసుకొంటూ ఉన్నాను.

Sri P. VENKATASUBBAYYA :—అధ్యక్షా, ఇప్పుడు మనం చర్చిస్తున్నటువంటి ఈనాంరైతుల రక్షణబిల్లు మనం Estate Land Act లో ఉన్నటువంటి section (3), (2) (d)కు, సవరణ ప్రస్తుతం బిల్లులో (2), (1) అనే section ద్వారా సవరణచెయ్యబోతున్నాము. ఈసవరణలో మిత్రులు చెప్పినట్లుగా సగంకంటె తక్కువగా ఉన్నటువంటి గ్రామాదులకే ఇది అన్వయం అవుతుంది. దానివల్ల ఎంతమంది ఈనామ్‌రైతులకు రక్షణకలుగుతుంది అనేటటువంటి ప్రశ్న వేసుకుంటే నిజంగా ఈనామ్‌రైతులకు రక్షణ కలుగదేమో అనిపిస్తుంది. ఇప్పుడు భూసంస్కరణాల ద్వారా రైతుకు వుండవలసిన ఏకరేజి పరిమితం చేయబోతున్నారు. పరిమితి 50 ఎకరాలు 60 ఎకరాలు లేక 70 ఎకరాలు అనుకొందాము. ఆ పరిమితి మించిగ్రామాలలో భూములు యీనామ్‌ధారులక్రింద ఉన్నట్లయితే అదిఅంతా estate గా భావిస్తూ [illegible] సవరణ తెచ్చివుంటే బాగుండేది. అప్పుడే ఈనామ్‌రైతుల

5th December 1955] [Sri P. Venkatasubbayya

కందరికికూడా సరైనటువంటి రక్షణ కలుగుతుందని నాకు అభిప్రాయం కలిగింది. కనుక ఈబిల్లు select committee కి పోయినపుడు అక్కడ ఆలోచించి అటువంటి సవరణ తేగలరని ఆశిస్తూ యీ నామ్ రైతులకు యిటువంటిసవరణ లేకపోయినట్లయితే ఇబ్బంది కలుగుతుందనేటటువంటి నమ్మకంతో ఆసూచనచేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

Sri B. SANKARAIAH :—అధ్యక్షా, ఇప్పుడు ఈ బిల్లులో ముఖ్యమైనటువంటివిషయాలు రెండు ఉన్నాయి. అందులో మొదటది ఏమిటంటే ఈ estate అనేది ఏది అని నిర్వచన చేసేటటువంటి విషయం. ఈ నిర్వచనంలో వచ్చేటటువంటి చిక్కులవల్లనే ఈ రెండుమూడువేల గ్రామాలలో ఉండి పోవలసివచ్చింది. ఈ బిల్లువల్ల ఈ 2, 3 వేల గ్రామలలో ఉండేటటువంటి రైతులకు ఎంతవరకు దీనికి ఉపయోగం ఉంటుంది అనేటటువంటి విషయం. అందువల్ల రెండో విషయంకూడా యిటువంటి బిల్లు తేనందువల్ల 1947 నుంచి ఈ హక్కులు కోల్పోయినటువంటి రైతులకు రక్షణ ఇచ్చేటటువంటి విషయం రెండో విషయం. ఈ రెండు విషయాలనుబట్టి 5, 6 లక్షల మంది రైతాంగానికి కూడా ఎంతవరకు ఈ బిల్లు న్యాయం కలుగ జేస్తుంది ? వాళ్ల హక్కులను తిరిగి పునరుద్ధరించడానికి ఎంతమట్టుకు పనికి వస్తుంది అనే విధంగానే ఈ బిల్లు విషయం అందరుకూడా పరిశీలించవలసిందని కోరుతున్నాను. ఈ బిల్లునుగురించి మాట్లాడేటప్పుడు కొంతమంది భూసంస్కరణల విషయం తీసుకువచ్చి దీనికి ముడిపెట్టాలని చూస్తున్నారు. ఇది జమీందారీ రద్దు చట్టంలో ఒక భాగంగానే ఈ బిల్లు రావలసినటువంటిది. 1947-లో Rent Reduction Act వచ్చినప్పుడుగాని, 48-లో Estate Abolition Act వచ్చినప్పుడుగాని అప్పుడే Inam Abolition Act కూడా 6 నెలలోనే తిరిగి తీసుకువస్తామని ప్రభుత్వం వాగ్దానం చేసింది. ఆ రోజునుంచి ఈ రోజువరకుకూడా యీ 5, 6 లక్షల రైతాంగంకూడా అనేక విధాలైనటువంటి చిక్కులకుకూడా లోనౌతున్నారు. అటువంటప్పుడు ఈబిల్లును ఈ జమీను రద్దు చట్టము యీ శిస్తు తగ్గింపు చట్టములలో ఒక భాగంగానే అందరుకూడా రాష్ట్రంలో ఆలోచిస్తున్నారు. తప్పితే ఇదేదో భూసంస్కరణలకు సంబంధించినటువంటి విషయంగా రాష్ట్రంలో ఎవరూకూడా ఆలోచించటంలేదు. ఇక రెండో వాదన ఏమిటంటే అసలు భూమిలో సాగుచేయకుండాకూడా కొంతమంది చిన్న చిన్న ఈనామ్ దారులుగా ఉండేటటువంటి వాళ్లు ఇప్పుడు వచ్చేటటువంటి ఆదాయంమీద జీవించేటటువంటి వాళ్లు. ఈనాములను రద్దు చేసినపుడు వీళ్ల పరిస్థితి ఏమాతుంది. లేకుంటే rent తగ్గించినపుడు వీళ్ల పరిస్థితి ఏమాతుంది.

Sri B. Sankaraiah] [5th December 1955

అని అంటున్నారు. అందువల్ల ఇప్పుడు ఈ బిల్లును అటువంటి చిన్నవాళ్లకుకూడా రక్షణ కలుగచేయకూడదని చెప్పి యీ opposition పార్టీలలో ఎవరుకూడా చెప్పడం లేదు. అటువంటప్పుడు ఈ ప్రభుత్వపక్ష సభ్యులే దానిని ఇక్కడ తీసుకువచ్చేబదులు యీ బిల్లును పార్టీలో చర్చించినపుడు ఈవిషయములను చెబితే బాగుంటుంది. అపుడు అంతాకూడా ఏమిచేస్తున్నారు. ఏ విధమైనటువంటి సలహాలు ఇచ్చారు. అటువంటి చిన్న వాళ్లకు నష్టపరిహారం ఎక్కువ ఇవ్వాలని చెప్పి ఇంతవరకు జమీందారీ రద్దు చట్టం వచ్చినపుడుగాని ఇతర అనేక చట్టాలు వచ్చినపుడుగాని అనేక సందర్భాలలోగాని ప్రతిపక్ష పార్టీ తరపున చెప్పుతున్నాము. ఎవరైతే ఇటువంటి చిన్న చిన్న ఈనాముదారులు దీనిమీద ఆధారంతో వాళ్ల జీవనం ఉందో అటువంటి వాళ్లకు ప్రభుత్వం తగినంత నష్టపరిహారం ఇచ్చి ఏదో ఒక వృత్తి చూపించి వాళ్లకు న్యాయం కలగచెయ్యాలని చెప్పి opposition పార్టీవాళ్లందరు చెబుతున్నారు. ప్రభుత్వ పక్షం ఈ బిల్లును తీసుకువచ్చేటప్పుడు ఆలోచించాల్సింది. అందులో ఈ బిల్లు విషయంలో ఒకవైపున Rent Reduction Act కొన్ని ఈనామ్‌లకు వర్తింపచేస్తాం కొన్ని ఈనామ్‌లకుమాత్రం Abolition Act వర్తింపచేస్తాం అంటున్నారు. అటువంటప్పుడు యీ చిన్న చిన్న ఈనామ్‌దారులుగా ఉన్నటువంటి వాళ్ల విషయంలో ఇప్పుడు Rent Reduction Act మాత్రం వర్తింప చేసి శిస్తు తగ్గించిన తరువాత ఇంకొకప్పుడు మళ్లీ రద్దు చేయాలన్నప్పుడు మళ్లీ నష్టపరిహారం విషయంలోగాని అనేకవిషయాలలో అనేకచిక్కులు కలిగేటటువంటిమాట వాస్తవమే. అటువంటప్పుడు ఈ రోజున ఈ రెండురకాలసవరణలు తీసుకురావలసివచ్చింది. ఈ బిల్లు తీసుకువచ్చేటప్పుడు ఇక్కడఈ రాష్ట్రప్రభుత్వం ఆలోచించాలి అన్నారు. మళ్ళీ కేంద్రప్రభుత్వానికి పరిశీలనకు పంపాము అన్నారు. ఇన్నివిషయాలనుకూడా ఆ విధంగా చిన్నచిన్న ఈనాముదారులకు ఎవరో ఇప్పుడు వ్యతిరేకం అయినట్టుగా ఇప్పుడు వాళ్ళకు రక్షణఏమీ ఇవ్వవద్దు వాళ్లకేమీ నష్టపరిహారం ఇవ్వవద్దు ఈ చిన్న చిన్న యీనాందారులను ఏదో సంవత్సరానికి 200, 300 ఆదాయం వచ్చేటటువంటి వాళ్ళకేమీ ఇవ్వవద్దు అని భావించడం పొరబాటు. అయితే యీబిల్లులో మాత్రం యీ విధంగా రైతులకు ఈ 7, 8 సంవత్సరాలుగా ఏ చిక్కులు ఎదుర్కొంటున్నారో ఇప్పుడు యీ వచ్చినటువంటి Amendment పెట్టినటువంటి రెండు Sections కూడా ఇప్పుడు ఉండేటట్లుగా చేసుకొనేటట్లు అయితే ఇంక Select committee లో దానికి తగినటువంటి మార్పులు చేయకుండా ఇప్పుడు ఉండేటటువంటి బిల్లును తీసుకొన్నట్లయితే చాలా యీ విషయంలో

5th December 1955] [Sri B. Sankaraiah

రైతులకు న్యాయం కలిగేటట్లుగాలేదు. ఇప్పుడు మా జిల్లాలోనే అనేక గ్రామాలలో పడుగుపాట అనే గ్రామం ఉంటే ఈ రోజున ఆ గ్రామాలలో గనుక చూస్తే కొన్ని భూములేమో రైతాంగంచేతులలో ఉన్నట్లు కొన్ని యీ మధ్య 47 తరువాత తొలగించినవి ఉన్నాయి. కాని ఇప్పుడు ఆ గ్రామం మొత్తంమీద చూస్తే ఇప్పుడు సగానికిపైన ఈనాము భూములుగాలేవు అందువల్ల సగానికిపైన అన్నప్పుడు ఎప్పుడు సగానికిపైనా ? ఇచ్చినరోజా లేకుంటే యీరోజా! లేకుంటే ఇవన్నీ ఎప్పుడు సర్వేచేస్తారు ? ఎప్పుడు కొలుస్తారు అని తరతరాలనుంచికూడా వాళ్లభూములను ఒకొళ్ళకొకళ్లు మార్చుకుంటూ అమ్ముకొంటూ సాగుచేసుకుంటూ ఉన్నటువంటి రైతులుఉన్నారు. యీ బిల్లువచ్చిన తరువాత వాళ్లను తొలగించమనా ? ఏమిటంటే ఈ విధంగా 7, 8 సంవత్సరాలలో ఇటువంటి అనేక తగాదాలు వచ్చినటువంటి గ్రామాలుఉన్నాయి. ఇటువంటప్పుడు 10, 12 సంవత్సరాలుగా కోర్టులకెక్కి కొంతమంది పొలాలు పోగొట్టుకొన్నటువంటి వాళ్లుఉన్నారు. మళ్లీ యీ బిల్లులో ఏమైనా Tribunals ఏర్పాటుచేసి ప్రభుత్వం ఏదైనా Settle చేసి యీ ఫలాని గ్రామాలు యీ Act క్రింద వస్తున్నాయని ఉందా ? 6 నెలల లోపల Notice ఇవ్వాలి ? సంవత్సరంలోపల దావా వెయ్యాలి. ఇదివరకు 7 కోర్టులకు తిరిగి ఇప్పుడు మళ్ళీ 7 కోర్టులు తిరిగి అంతాఅయినతరువాత డిక్రీ తెచ్చుకున్నారు. 4, 5 సంవత్సరాలకి మా స్వాధీనం అయినతరువాత మేము ఇంతఖర్చు పెట్టాం అని అడ్డంవేస్తే మళ్ళీ 7 కోర్టులు తిరగాల్సిందే, ఆ ఖర్చుపెట్టింది ఇచ్చివేయాలట. యీ 7 సంవత్సరాలనుంచి తొలగించి నష్టపరచింది కాకుండా 7 సంవత్సరాలలో మేము గట్లువేసాము. దాంట్లో బాగుచేశాము కాబట్టి మాకు నష్టపరిహారం ఇవ్వాలి అని మళ్ళీ ఇంకో Clause అదనంగా తగిలించి కోర్టులకు పోయి వచ్చిన తరువాతకూడా భూమి స్వాధీనంకాకుండాచేసి దానికి మళ్ళా కోర్టులకు తిప్పేదానికి దీంట్లో అవకాశం కలుగజేశారు. అందువల్ల యీ విధంగా ఇప్పుడు భూముల పోగొట్టుకొన్న రైతులకుగాని ఇప్పుడు తతిమ్మాకేసులలో ఉండేటటువంటి విషయాల్లోగాని వాళ్లకిప్పుడు ఉన్నట్లగా ఉండేటట్లయితే అన్యాయం కలుగడానికి అవకాశాలులేవు. పైగా యీ Rent reduction కూడా ఇప్పుడు త్వరత్వరగా వాళ్లంతా డిక్రీలు అమలు జరుపుకోవాలనికూడా చూస్తున్నారు. అటువంటప్పుడు కనీసం ఒక్క Clause అయినాలేదు. యీ Act వచ్చినరోజునుంచి వసూలుచేసుకున్నవయినా తిరిగి ఇప్పిస్తామనికూడాలేదు. అందువల్ల ఇది ఇంకా Select committee కి పోయి వచ్చేలోపల యీ రెండు మాసాలలోను లేక ఒకమాసంలోను ఇంక కొంతమందికికూడా రైతులకు అన్యాయం జరగ

Sri B. Sankarayya] [5th December 1955

వచ్చు. అందువల్ల ఇటువంటి విషయాలు సమగ్రంగా ఆలోచించి మిగిలినటువంటి 5, 6 లక్షల రైతులకు న్యాయం కలుగజేయాలని యీ బిల్లు తీసుకువచ్చామని అన్నారు వాళ్ళందరికికూడా సమగ్రమైన న్యాయం కలుగజేసేట్లుగా దీనిని Select committee లో దీనిని ఒప్పుకొని సరిగ్గా సవరించి Pass చేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

SRI B. RATNA SABAPATHI :—అధ్యక్షా, యీ బిల్లు పైన సుదీర్ఘమైన చర్చ జరిగింది. మంత్రిగారు Statement మూలకంగా బిల్లులోని కొన్ని అంశాలను చెప్పారు. తరువాత P. V. G. Rajugaru కళా వెంకటరావుగారు కొన్ని విషయాలు చర్చించారు. కాని మంత్రిగారి Statement అందరి సభ్యులకు అందజేసిఉంటే యీ బిల్లులోని కొన్ని అంశాలను Clear గా అర్థంకానటువంటివి ఇంకా అర్థం అవడానికి అవకాశంఉండేది. కాని వారు చేయకపోవడం మూలాన సభ్యులకు కొన్ని అంశాలమీద పూర్తిగా వివరంగా అరంచేసుకోవడానికి అవకాశం లేకపోయింది. అయినా ఇప్పుడు ఉన్నటువంటి బిల్లు ఎంతవరకు మనం ఆశించినటువంటి యీనాము గ్రామాలకు వర్తిస్తుందా లేదా అనేదానిపైన చాలా సంశయాలు బయలుదేరినాయి. మేముఅంటే ప్రజాసోషలిస్టుపార్టీ సత్యాగ్రహంచేసినటువంటి రోజులలో మేము ఎందుకొరకు చేసేది నిర్దిష్టంగా మాకు ఒక ఉద్దేశ్యం ఉండేది. యీనాము గ్రామాలను రద్దుచేయాలి అంటే 3, 2 d అనే Section క్రిందకు తీసుకురావాలి అనే విషయాల్లో మాకెలాంటి సంశయాలు లేకుండా స్పష్టంగా తెలియజేశాము. అంతేగాకుండా మేము సత్యాగ్రహం విరమించుకోవడానికి కారణమైనటువంటి ఆంధ్రకాంగ్రెసు కమిటీచేసినటువంటి తీర్మానంలోకూడా నిర్దిష్టంగా సంశయానికి సందేహానికి ఆస్పదంలేకుండా తీర్మానం చేశారు. అన్ని రకాలైనటువంటి యీనాములను రద్దుచేస్తున్నాం అని చెప్పారు. తరువాత కళావెంకటరావుగారు ఉపాధ్యక్షులుగా దానిని విపులీకరించి చెపుతూ 1936 సంవత్సరంనాటి యీనాములన్నిటినికికూడా రద్దు చేస్తాం ఆ రద్దుచేసిన దానికైనను మేము బిల్లును తీసుకురావడానికి ఉద్దేశించామనికూడా చెప్పారు. 1936 వ సంవత్సరం యీనాములుఅంటే ఇప్పుడు వారు విశదీకరించినట్లుగా యీ చట్టంలో యీ బిల్లులో వారు exclude చేసినరకంగా కుడివరం, మేలివరం యీ రెండు హక్కులు యీనాముదారులలో ఉంటేగాని అవి యీనాములను రద్దు చేయడానికి యీ Section క్రిందికి తీసుకురావడానికి ప్రయత్నంచేయటం అన్నమాట. యీ రెండు హక్కులు ఉన్ననాడే 1936 వ సంవత్సరం చట్టంలో ఉన్నవి. చాలా complications లో ఉన్నాయి. (Interruption)

అది Section 3 (2) (d) క్రిందకు తీసుకువస్తానని చెప్పారు. ఆ విధంగా తీసుకొనివస్తే 1948 చట్టమును అనువర్తిస్తుంది ఆ తరువాత అన్నిరద్దు అయి పోతాయి అనకొండి. 1936 చట్టంప్రకారం ఇనాములన్నీ, కుడివారం, మేలు వారం హక్కులు ఉన్నటువంటి ఇనాములకు, ఆ చట్టము అనువర్తిస్తుంది. అంతకు ముందు ఉన్నటువంటి, అనగా 1908 లో 1936 సవరణ రాకముందు ఉన్నటువంటి Section ప్రకారం కేవలం ఒక మేలువారం హక్కు ఉన్నటువంటి వాటికి మాత్రము ఆ Act అనువర్తించేది. 1936 లో ఆ చట్టము సవరణచేసి, కుడివారము, మేలువారము రెండు హక్కులు ఉండేటట్లు చేశారు. తరువాత యీ ఇనాములుకూడ మేము ఆ Section క్రిందికి తీసుకువస్తాము, వాటికికూడ యీ 1948 సంవత్సరంలో తీసుకువచ్చిన Act ను అనువర్తింపజేసేటట్లు చేస్తామని కళా వెంకటరావుగారు చెప్పారు. కాని యీ చట్టములో, యీ బిల్లులో అవి exclude చేశారు. కనుక ప్రజాసోషలిస్టుపార్టీకి, మాకు సంబంధించినంతవరకు, ఇనాము రైతుల విషయములో యీ బిల్లు చాలా నిరాశాజనకంగా ఉన్నదని మాత్రము చెప్పకతప్పదు. తరువాత 1936 సంవత్సరం దాంట్లో ఉన్నటువంటి నిర్వచనంప్రకారం ఇనాములన్నీ తీసుకొనివస్తే, చాలా ఇబ్బందులు కలుగుతాయని చెప్పారు. ఆరోజు కళా వెంకటరావుగారు చెప్పడంలో దీనివల్ల financial complications చాలా వస్తాయని, ఈ compensation ఇవ్వడంలో, ఎక్కువ ఇవ్వవలసివస్తుందనీ, అనగా సుమారు 22 కోట్లు రూపాయలు compensation ఇవ్వవలసివస్తుందని, ఇంత పెద్ద compensation ఇవ్వడానికి మనకు స్తోమతులేదని. కనుక ఇది ఇంకోరోజు విచారించి మరోవిధమైనటువంటి compensation ఇచ్చే సదుపాయాలుచూచి, ఆ రోజు తీసుకొని వస్తామని చెప్పారు. కాని ఆ రోజుకు ఈ రోజుకు 7 సంవత్సరములైనా, ఇప్పటికికూడ మంత్రిగారు అదే సమాధానము చెప్పుతున్నారు. Compensation కు మళ్ళీ legal complications తప్ప మరేమి కన్పించడంలేదు. ఇంక కొద్ది రోజులలో వాటికికూడ బిల్లు తీసుకువస్తామని చెప్పారు. కాని ఈ ఏడుయేళ్ళపాటు మీరు ఆలోచనచేసి యీ complications సరిదిద్దలేక పోయారుకదా! ఇక కొద్ది రోజులలో మీరు దీనిని తీసుకొనివస్తారంటె, ప్రజలకు ఏవిధంగా నమ్మకం చెప్పగలుగుతారో నాకు అర్థంకావడంలేదు. అందులోనే కళావెంకటరావు 1948 సంవత్సరంలో ఆ బిల్లును ప్రతిపాదించిచెప్పే రోజులలో యీ compensation

Sri B. Rathnasabhapathi] [5th December 1955

సమస్య నేవిధంగా పరిష్కారం చేయవలసిందికూడ, దాన్నిగురించి రెండు సదుపాయాలు చెప్పారు. ఆ సదుపాయాలలో ఏ సదుపాయము మీకునచ్చితే, ఆ సదుపాయము ననుసరించి, యీ రోజుకైనా అది సవరణచేసి Select Committeeలోనే ఆస్కారము తీసివేస్తే, 1936 సంవత్సరపు ఇనాములనుకూడ ఇందులో ఇమిడ్చడం బాగుంటుందని Select committee వారికి నేను సలహాఇస్తున్నాను. తరువాత మొన్న రివిన్యూమంత్రిగారు ప్రస్తాపనచేస్తూ యీ బిల్లునచ్చిన ప్రతితూరి Opposition party వాళ్లు రైతాంగము, రైతుప్రజానీకము" అంటూ ఎక్కువ ప్రచారము కొంతకు ఇవంతా చేస్తున్నారని, నిర్మాణాత్మక విమర్శలు చేయడంలేదని వాదించారు. "మేము ప్రజానీకంకొరకు, రైతాంగంకొరకు ఉంటున్నాము. మీరు మానివేసి నిర్మాణాత్మకమైనటువంటి దృష్టితో విమర్శించండి అని చెప్పారు. కాని యీ బిల్లు గురించి మీరు ఇదివరకుచెప్పిన మాటలపైనే మేము విమర్శిస్తున్నాము. మీరు ఇదివరకు యీ ఇనాములను రద్దుచేస్తామని చెప్పారు. యీ ఇనాములను యీ Section క్రింద తీసుకొనివస్తామని చెప్పారు. ఇందులో లోపాలు చూపించాము. కాని ఇదివరకు మీరు చేసినటువంటి తీర్మానాలు, మీరుచెప్పి నటువంటి మాటలు ఏవైనా ఇందులో ఉన్నాయా అని అడుగుతున్నాను. కనుక ప్రతిపక్షము చేసేవిమర్శ కేవలం ప్రచారంకొరకె అనకుండా, యీ 1·36 ఇనాములను యీ బిల్లులో ఇమిడ్చేటట్టు ప్రయత్నం చేయవలసియున్నది. Conpensation అనే కారణము అంతపెద్దదేమికాదు. కనుక కళావెంకటరావుగారు సూచించిన సదుపాయాలలోనే ఒకటి adopt చేయడానికి అవకాశమున్నది గనుక అది చేసుకొంటూ 1936 ఇనాములుకూడ అందులో చేర్చవలసిందని కోరుతున్నాను.

SRI K. PUNNAYYA :—అధ్యక్షా, ఈనాము రైతులయొక్క కష్టాలను బాగా ఆలోచించి, కోర్టులో అనేకవిధాలుగా వారికి చిక్కులు ఉన్నాయని తెలుసుకొని మంత్రివర్గంవారు ఈ Bill ను తీసుకురావడం చాలా సంతోషము. అయితే యేకారణాలచేత కోర్టులలో చిక్కుకొని అల్లకల్లోలవుతున్నారో, ఆ కారణాలను, ఆ కష్టాలను యీ Bill ఎంతవరకు తొలగిస్తుందో అని సందేహంగానే ఉన్నది. ఎందుచేతనంటె ఇందులో గ్రామంలోఉన్నటువంటి మొత్తము భూమిలో అర్థభాగముకంటే మించితే, అది Estate Land Act 3 (2) (d) section క్రింద వస్తుందని చెప్పారు. కాని సాధారణంగా, కొన్ని గ్రామాలే ఇందుకు సంబంధిస్తాయి గాని మొత్తంపైన ఇనాములన్నిటిలో సగము భాగానికి మించి ఉన్నటువంటివి చాలా తక్కువగా ఉంటున్నాయి. ఇది ఏ basis మీద చేస్తున్నారో అర్థంకావడంలేదు. ఒకగ్రామంలో మూడువెకరాలు ఉంటుందను

దనుకోండి. అందులో 60 ఎకరాలు ఒకభాగముగాను, 40 ఎకరాలు మరొకభాగముగాను ఉంటే, 60 ఎకరాలు ఈ definition క్రింద వస్తుంది. 40 ఎకరాలు రాదనిచెప్పడం శోచనీయము. 40 ఎకరాలుంటే, అది రాకుండా ఎట్లాగుఉంటుందో తెలియకుండా ఉంది. అందుచేత చిన్నయినాందార్లకు ఏదో సౌకర్యము కలుగజేయాలని ఒకవేళ ప్రభుత్వానికి అభిప్రాయముంటే, definite గా స్పష్టీకరణ ఉండడం మంచిది గాని, ఈవిధముగా సగముకంటే హెచ్చు ఉండవలెనని చెప్పడం శోచనీయము. ఇది ఎక్కువగా litigation కు అవకాశమిస్తుంది కాని, అందువల్ల రైతులకు ఎలాటి సౌకర్యము కలుగదని నా అభిప్రాయము. తరువాత pending cases విషయమై బిల్లులో చెప్పబడింది. కాని యిదివరకు decree పొందినటువంటి రైతులకు ఏ విధంగా సౌకర్యము కలిగిస్తుందో, ఆ విషయంగురించికూడ ఈబిల్లులో స్పష్టీకరణలేదు. అంచేత అవికూడ nullity అయ్యేటట్లుగా select committee వారు ఆలోచిస్తారని నా అభిప్రాయము.

ఇక burden of proof అనేది రైతులకు విడిచిపెట్టడము, అది మరింత శోచనీయమైనటువంటి విషయము. ఎందుచేతనంటే, రైతులకు యినాందారు రశీదులు యివ్వడంలేదు. అందువల్ల అనేకరకాలైన decrees in favour of inamdars ఉన్నవి. కాని రైతులకు ఇటువంటి సౌకర్యము లేనప్పుడు, తప్ప ఇది రైతులకు ఏమాత్రం ఉపయోగపడదు. ఇది రైతులయొక్క హక్కులకు నష్టము కలిగించడమే కాకుండా భంగపాటు కలుగుతుంది. తరువాత litigation కూడ పెరిగిపోతుంది. అందుచేత ఇనాందార్లపైన, ఈ burden of proof అనేది పెడితే రైతులకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. ఈ regular judiciary వ్యవహారం కాకుండా, department వ్యవహారంగానే, ఇవన్నీ చక్కపరచుకొనేందుకు రైతులకు కష్టము కలిగించకుండా అమితమైన సౌకర్యాలు కలిగించే పద్ధతిలో ఆలోచిస్తే అది రైతులయొక్క ఆశయాలకు, అభిప్రాయాలకు అనుగుణంగా ఉంటుంది. లేకపోతే ఇంతకంటె కష్టమైన చిక్కులకు వారు లోనుకావలసి యున్నది. కాబట్టి ఈ విషయాలన్నీ ప్రభుత్వమువారు select Committee వారుకూడ ఆలోచిస్తారని అభిప్రాయపడుతూ యింతటితో సెలవు తీసుకొంటున్నాను.

SRI T. VEERA RAGHAVULU :— అధ్యక్షా, ప్రభుత్వంవారు తెచ్చినటువంటి ఈసవరణ బిల్లులో, estate land act లో "estate" అనేపదమునకు, నిర్వచనములో వాడినటువంటి మాటలకు, కోర్టులో చెప్పిన తీర్పు మేరకు, అర్థంవచ్చేట్లుట చెప్పారు. అయితే యీ whole inam అనేది more than half of

Sri T. Veeraraghavulu] [5th December 1955

the village అయినట్లయితే అవి whole inam క్రింద భావించవచ్చు అని కోర్టు వారు common sense మీద ఆధారపడి తీర్పు చెప్పారు. ఆతీర్పుకు అనుగుణంగా ఉండడానికి మనము సవరణచేస్తూ ఈ definition ను విస్తృతంచేశాము. ఇందు వల్ల యినాము రైతులకు ఉపయోగము జరుగబోతుందని మనము భావిస్తున్నాము. అయితే యినాము రైతుయొక్క సమస్య అంతాకూడ ఈ చిన్న సవరణద్వారా పరిష్కారం అవుతుందని అనుకోలేము. ఇది చిన్నసవరణ మాత్రమే. ఈ విషయము కళా వెంకట్రావుగారు విశదీకరించారు. అందుచేత దాన్నిగురించి నేను నిరుత్సాహపడంలేదు. ఒకటిమాత్రము మనము స్పష్టంగా ఒప్పుకోవాలి. దున్నేవానిదే భూమి అనేటటువంటి విధానము మనము చెప్పుతూనే ఉన్నాము. అది మన ఆశయమనికూడ చెప్పుతూ ఉన్నాము. ఆ ఆశయ్యాన్ని సాధించేందుకు భూస్వామ్య సంస్కరణ త్వరగా తీసుకు రావలెనని మనం అనుకొంటున్నాము.

అందుచేత దున్నేవానికే భూమిఅనిచెప్పే ఆశయానికి దగ్గరకు పోయేటంత వరకూ మనము యీ యీనాము రైతులకు తగినరక్షణ కలిగించాలి. ఇప్పుడు సగ భాగము పైగావున్న గ్రామముమాత్రమే ఎస్టేటుఅనే నిర్వచనములోనికి వస్తుంది. అందుచేత అది ఎస్టేటుఅని చెబుతున్నాము. సగముకంటె తక్కువగావుంటే అది కూడ యీనాంగ యివ్వబడినట్లయితే, అక్కడవున్న రైతులకుమాత్రము యీ సవరణవల్ల ఏమాత్రము రాదు. అందుచేత ఒక సమగ్రమైన రూపములో ఏదైనా ఒక శాసనము తీసుకొనివస్తే బాగుంటుంది. అయితే కోర్టు తీర్పు మేరకు ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణ రెండు ఉపకారములు చేస్తున్నది. మొదటిది, ఒక గ్రామము కానిలేకపోతే గ్రామములో భాగముగాని ఎవరైనా కొందరికి మొత్తముమీద సగానికి పైగాగాని యీనాక్రింద యివ్వబడి వున్నట్లయితే, అది ఎస్టేటుగా పరిగణింపబడు తుందని, అటువంటి ఎస్టేటుకు పన్ను తగ్గింపుయాక్టు వర్తింపజేస్తామని అంటున్నారు. అందుచేత యిదిఒక చిన్నఉపకారము అని ప్రజలు అనుకుంటున్నారు. రెండవ ఉపకారము యేమిటంటే, యిదివరకు కోర్టులో తీర్పు యివ్వబడినప్పటికినీ 1948 వ సంవత్సరము జనవరి 7 వ తేదీన భూమి రైతుస్వాధీనములోవుంటే, ఆ దరిమిలాకోర్టు వల్ల వచ్చిన తీర్పువల్లకలిగిన యిబ్బందులనుండి రైతుకు రక్షణ కలిగిస్తామని ప్రభుత్వం వారు చెబుతున్నారు. కాబట్టి యీ రెండువుపకారములుగూడ రైతులకు సంబంధించి నంతమటుకు ప్రభుత్వము చేయటానికి తలపెట్టిందని చెప్పవచ్చు. అయితే యిప్పుడు యీబిల్లు Select Committee కి పంపమని అంటున్నారు గనుక, అక్కడ దీన్ని సమగ్రంగా ఆలోచించటానికి ప్రభుత్వము తెచ్చిన సవరణతోనే సంతృప్తిపడకుండా

5th December 1955] [Sri T. Veeraraghavulu

ఒకసమగ్రమైన శాసనము తీసుకొని రావటానికి మంత్రిగారినికోరుతూ, ప్రభుత్వము ప్రతిపాదించిన సవరణను select committee లో క్షుణ్ణంగా పరిశీలించాలని కోరుతున్నాను.

SRI P. SUNDARAYYA :—అధ్యక్షా, ఈ ఎస్టేటు లాండు amendment ను గురించిన చరిత్ర మంత్రి కళా వెంకట్రావుగారు చాలా చెప్పారు. గ్రామాలలో వున్న ఏ ఏ రైతుల విషయములో కోర్టులు తీర్పులు యిచ్చాయో కూడా వారు చెప్పారు. యాక్టుయొక్క ఉద్దేశ్యము భగ్నము కావిస్తూ తీర్పులపైన తీర్పులు కోర్టులు యిచ్చాయనికూడ చెప్పారు. ఆ కారణముచేత యీరోజున ప్రభుత్వం యీ సవరణ బిల్లును తీసుకుని రావలసివచ్చిందని చెప్పారు. కోర్టు తీర్పులవల్ల మనకు కనబడేది ఏమిటి ? బిల్లు తెచ్చిన ఉద్దేశ్యము ఏది అయినప్పటికిని, ఒక జడ్జి తరువాత యింకొక జడ్జి యీ యీనాందార్ల వైపునచేరి, యీ నిర్వచనాన్ని యీనాందార్లకు అనుకూలంగా తీర్పులు యిస్తూ వచ్చినట్లుగా మంత్రి కళా వెంకట్రావుగారు చెప్పిన చరిత్రవల్ల తెలుస్తున్నది. ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వము యీనాడు తెచ్చిన సవరణ బిల్లును మరల రైతులకు వ్యతిరేకముగా తీర్పుచెప్పని రీతిగా తీసుకొనిరావలసి వుంటుంది. కాని యిప్పడు యీ బిల్లులో ఏ రీతిగా వున్నదంటే, యిది రైతుకు అనుకూలముగా లేనేలేదు. అది ఎట్లాగంటే, ఒక యీనాం గ్రామములో 99 ఎకరాలు వున్నప్పటికిన్నీకూడ, ఏదో ఒక ఎకరం పోరంబోకు భూమివున్నదనో, లేకపోతే యింకా ఎవరికో Whole Inam గా యిచ్చారనో, ఆవిధంగా వుంటే, అది Estate క్రిందకు రాదు, Whole Inam Village లో యింకొకరికి వుంది కాబట్టి, అది ఎస్టేటు కాదని కోర్టు జడ్జిలు తీర్పుయిచ్చారని చెబుతున్నారు. అసలు యీనాము విలేజి అంటే పూర్తి విలేజి అని నిర్వచనము పెట్టి, యీవిధంగా చేస్తే, యిప్పుడు దానికి ప్రభుత్వము తెచ్చేది యేమిటి? ఒక గ్రామములో సగానికి మించి యీనాంగా యిస్తే, అది మాత్రము ఎస్టేటుగా పరిగణించవలసివుంటుంది, మిగిలినది అంతా ఆ మాదిరిగా పరిగణించవలసిన అవసరము లేదని చెప్పారు. సగమంటే ఎప్పుడు యీ సగము. ఈనాము యిచ్చిన రోజున సగమా ? ఈనాడు సగమా ? ఈ సగములో ఏమేమి కలుస్తాయి ? మరల రేపు ఏజడ్జిలో బయలుదేరి, దానికికూడ ఒక రకమైన భాష్యం చెప్పినట్లయితే, ఏహో సామెత చెప్పినట్లు "రెడ్డివచ్చె మొదలయ్యె" అనే రీతిగా మరల యీబిల్లు యీ శాసన సభముందుకు రావలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇదే పరిస్థితిని యీ బిల్లు కలిగిస్తున్నది తప్ప, యిది ఏ రీతిగానూ దీన్ని సవరించడము లేదు, చాలామంది సభ్యులు మాట్లాడుతూ "దున్నే వానిదే భూమి" అనే సిద్ధాంతము ప్రకారము యిప్పుడువున్న యీనాము అనిపించుకు నేవి అన్నీకూడ రద్దు

Sri P. Sundarayya] [5th December 1955

చేసి యీనాం రైతులకు భూమిమీద హక్కు ఎందుకు యివ్వకూడదు ? అని నేను అడిగితే, దానికి ఒక సమాధానము మంత్రిగారు చెప్పారు. అది యేమిటంటే, ఆ విషయమంతా భూసంస్కరణలు తెచ్చేటప్పుడు చూస్తామని సమాధానమిచ్చారు. ఈనాందార్లు అనేదాన్ని రద్దుచేసి, యీనాం రైతులకు హక్కు యివ్వమని అంటే, దానికి యీరోజున రైతువారీలోకూడా కొంతమంది పట్టాదార్లు వారు భూములు స్వంతముగా దున్నుకోకుండా, కౌలుకు యిచ్చివున్నారుకదా, అక్కడవున్న భూమి మీదవారికి హక్కు యివ్వకపోతే, యీనాందార్ల క్రింద వున్న రైతులకు మాత్రం భూమికి పట్టా హక్కు యివ్వవలసిన అవసరము యేమి వుంటుంది, అని సమాధానము చెబుతూ, అయినప్పటికినీ అది భూసంస్కరణలు తెచ్చినప్పుడు చూస్తామని అన్నారు. అయితే యీ సందర్భములో నేను వారిని ఒక విషయము అడుగదలచాను. ఏమిటంటే, యీనాందార్లు వారి జీవితములో కొనివ్వండి, లేక తరతరాలుగా కొనివ్వండి. యీనాం అనేది సంపాదించినప్పటినుంచి, వారు స్వయముగా నాగలి పెట్టి ఎప్పుడైనా సాగుచేశారా ? అని అడుగుతున్నాను. లేదని కళా వెంకట్రావు గారు చెబుతున్నారు. అది చేయనప్పుడు, యీనాము యివ్వడము అనేది ఏ జమీందారుకుగాని, ఏ రాజాకుగాని, ఏ జాగీర్దారుకుగాని, జరిగితే, ఆయనకు పన్ను వసూలు చేసుకునే హక్కు మాత్రమే వుంటుంది. దున్నుకునేహక్కు రైతుకే వుంటుంది. అది వాళ్లకు దానంక్రింద యీనాముగా యిచ్చారు కాబట్టి వాళ్లకు పన్ను వసూలుచేసుకునే హక్కు తప్ప కుడివారము, మేలువారము హక్కులు వుండవు. కుడివారము హక్కు, భూమి దున్నుకునే హక్కు యీనాందారుకు ఎప్పుడూలేదని సాధారణముగా మన చరిత్రలు అన్నీ చెబుతున్నవి. అటువంటి ఎప్పుడూ లేని హక్కు ఆ వ్యక్తికి, యీ రోజున కోర్టుల తీర్పులవల్ల వారికి భూమిమీద హక్కు యిచ్చే చట్టాన్ని ఎందువల్ల చేయవలసి వచ్చింది ? ఎప్పుడూకూడ లేని హక్కులు రద్దుచేసే సమస్య యిప్పుడు ఏమి వచ్చింది ? అలాంటి పరిస్థితులు కాకుండా యిదివరకే భూమిమీద కొంతమటుకు హకు వుంది, బాగా ఆదాయము వస్తుందని చెప్పి, సోమరితనము పెరిగి భూమిని కౌలుకు యిచ్చుకున్న మనిషి సంగతివేరు. అప్పుడుకూడా భూముల మీద హక్కులేని యీనాందార్లకు, అటువంటి హక్కు వున్నదని ఖచ్చితముగా నిర్వచించటానికి ఏవిధంగా అర్థమవుతున్నదో తెలియడంలేదు. మాటకుముందు ప్రభుత్వము భూసంస్కరణలు వస్తున్నవని చెబుతున్నప్పుడు ముందు రైతువారీ విషయములో చేస్తాము, యిప్పుడు యీనాందార్ల సంగతి ఎందుకని మంత్రిగారు అంటున్నారు. ఇదివరకు యీ జమీందారీ రద్దు చట్టాన్ని తెచ్చేటప్పుడుకూడా, జమీందార్లు అందరూ యిదేరీతిగా వాదించారు. వారు వాదించింది యేమిటంటే, ప్రత్యేకంగా మమ్మలను మాత్రం చేరుస్తారెందుకు ? పందలువేలు ఎకరాలు వున్న

5th December 1955] [Sri P. Sundarayya

పట్టాదార్లు వున్నారుగదా! మా భూములు, మా జమీను, మొకాసాలు, యిటువంటివి చిన్న చిన్నవి రద్దు చేయడమెందుకు? వేలకువేలు ఎకరాలు వున్న పట్టాదార్ల భూములు అన్నీ ముందు పంచిపెట్టండి. అవి పంచినప్పుడు మావి గూడ పంచవచ్చునని జమీందార్లు వాదించారు. అయితే వారి సంగతివచ్చినప్పుడు వారిని చూస్తాము. ముందు మీ సంగతి వచ్చింది, కాబట్టి, అది ముందు తేల్చుకోవలసి వుంటుంది. మీరు పన్నులు వసూలు చేసేవారు, మాత్రమే కాబట్టి ప్రభుత్వానికినీ, దున్నే రైతుకును మధ్య మీరు ఉండవలసిన అవసరములేదు అని చెప్పిన రీతిగా, యీనాందార్ల సంగతి యిప్పుడు కాదు, ఆ సంగతి భూసంస్కరణల తెచ్చేటప్పుడు చూస్తామని అంటున్నారు. భూసంస్కరణలు తెస్తే, అది త్వరలో తీసుకొని రమ్మనే అంటున్నాము. అయినను దానికి, దీనికి పోటీపెట్టి యీ రోజున యీనాందార్ల రద్దు సమస్యను ఎత్తుకోకుండా వాయిదా వేస్తామని చెప్పడము జరుగుతున్నది. ఈ రీతిగా యీనాందార్ల రద్దు సమస్య ప్రస్తుతము పరిష్కరించడములేదు ఈవిధంగా చేయడము వల్ల హక్కులు లేనివారికి యింకొక రీతిగా హక్కు కలుగ జేయడము తప్ప మరొకటి యేమికాదు. యీ విధంగా సగానికి తగ్గకుండా అని చెప్పడము ఏమి న్యాయం? ఒకటి రెండు ఉదహరణాలు చెప్పదలచాను. ప్రభుత్వం దీన్ని గుర్తించాలి. ఒక గ్రామములో ఒక యీనాందారుకు నూరు ఎకరాలు వుంటుంది. కాని ఆ మొత్తము గ్రామములో అందరి యీనాములు కలుపుకున్నప్పటికీకూడా, సగానికిరాదు. అటువంటప్పుడు యీ సవరణ చట్టము ప్రకారంము, యిది ఎస్టేటు క్రిందకురాదు. అక్కడ నూరు ఎకరాలు వున్న యీనాం ఎస్టేటు క్రిందకు రాదు. కాబట్టి, ఆ భూమిమీద సర్వహక్కులు ఆ యీనాందారుడు కలిగివుంటాడు. ఆయన క్రిందవున్న రైతులకు ఏమాత్రము హక్కు లేకుండా మామూలు కౌలుదార్లమాదిరిగా ఉండే పరిస్థితులు ఏర్పడుతాయి. మరొక గ్రామములో ఒకయీనాందారుడు వున్నాడు. అయినను ఆ గ్రామములో పది ఎకరాలు యీనాం మాత్రమే వున్నది. ఆ విధంగా ఆ గ్రామములో యీనాందార్లు ఎక్కువగావుండి, వారందరికివున్న భూమిఅంతా కలిపితే అప్పుడు ఆ యీనాముల మొత్తము గ్రామములో సగానికి మించివుంటే, అప్పుడు పది ఎకరాలువున్నందువల్ల ఆ గ్రామం ఎస్టేటు క్రింద నిర్వచింపబడుతుంది.

THE HON. Sri K. CHANDRAMOULI:—గ్రామములో ఏ యీనాములకు ఆయీనాము వేరువేరుగా తీసుకొంటారుగాని, అన్నిటినీ club చేయరు. ఆ విధంగా club చేసి estate క్రిందకు వస్తుందని చెప్పటానికిలేదు.

SRI P. SUNDARAYYA :—అంటే, మంత్రిగారు చెప్పింది చూస్తే, అది యింకా అన్యాయముగా వున్నదనమాట. కొంత మంది లాయర్లు ఒక Memorandum యిచ్చిన సందర్భములో యీ బిల్లులోవున్నదానిపట్టి ఏ యీనాముకు ఆ యీనాము separate గా కాకుండా, అంతాకూడా మొత్తముమీద గ్రామానికంతటికి సగానికిపైగా వున్నదా లేదా చూచి, అది ఆ విధంగా కూర్చినప్పుడు అది సగానికి పైగావుంటేనే, అది ఎస్టేటు క్రింద పరిగణింపతాము కాకపోతే పరిగణించము అని మంత్రిగారు చెప్పారు. అంటే దాని అర్ధము ఏమిటో మరల వివరిస్తాను. నేను దీనివిషయము చెబుతున్నప్పుడు మంత్రిగారు యింకులో వున్న రహస్యమంతాకూడ బద్దలు కొట్టినట్లుగా బహిరంగముగా చెప్పినందుకు (Interruption) అంటే దాచి పెట్టే అలవాటు మంత్రిగారికి లేదని మనమిత్రులు కొండయ్యగారు చెబుతున్నారుగాని కొండయ్యగారే చాలామటుకు సంగతుల దాచుకొంటూవుంటారు అనుకొండి. కాబట్టి యీబిల్లులోని రహస్యము వున్నది ఉన్నట్లుగా చెప్పాలంటే, యిది యీనాం రైతులకు ఏవిధంగా నిరుపయోగమో స్పష్టంగా కనబడుతున్నది.

ఈనాము రైతులకొరకు ఏదో ఘనకార్యము చేస్తున్నాము అనేది తీసివేసి, మేము ఈనాందారుల రక్షణకొరకు ఈబిల్లును తెచ్చామని అంటే చాలా బాగుంటుంది. కాని ఇప్పుడు మంత్రిగారు చెప్పిన నిర్వచనము అయినట్లయితే అదిమరీ అన్యాయముగా ఉంటుంది. అంటే ఏగ్రామములో అయినాకూడా ఈనాము రైతుకు ఎప్పుడు వాక్కు వస్తుంది. ఏ ఈనాము అయినాసరే మొత్తము గ్రామంలో సగానికిమించి ఉంటే, అప్పుడే అది estate క్రింద పరిగణించబడుతుంది. అంతేగాని ఒక గ్రామంలో చిన్న చిన్న ఈనాములు ఉండి, ఇవన్నీ కలిపి గ్రామంలో సగము ఉన్నాసరే, గ్రామము అంతా ఉన్నాసరే, 1,2 ఎకరాలు తప్ప మిగిలినవి అన్ని ఉన్నాసరే అది గూడా estate క్రింద రాదు. మంత్రిగారు స్పష్టముగా చెప్పారు. ఏమి చేశావయ్యా అంటే "కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లు" అన్న సామెత క్రింద తయారైంది. 1947 నుంచి ఈనాము రద్దు చట్టము తెస్తాము, తెస్తాము, అంటూ ప్రెసిడెంటు act తెచ్చారు. కరివెన సత్యాగ్రహము చేసినవాళ్ళను జైళ్లలో పెట్టారు. మళ్ల వాగ్దానాలు చేశారు. రాష్ట్ర కాంగ్రెసు తీర్మానాలు చేసింది. ఎన్నికలలో వాగ్దానము చేశారు. అన్నీకూడా చేసినా చివరకు యధాస్థితిగా ఉన్నదేతప్ప ఏరీతిగా మార్పు లేదు. అందువల్ల ఈనాముల పరిస్థితినిగురించి లెక్కలు, వివరాలు నిన్న అడిగింది వృథాగా అడిగిందికాదు. మంత్రిగారు దానికి సమాధానం చెబుతూ అకస్మికంగా అడిగితే ఎక్కడనుంచి చెబుతాము అన్నారు. అసలు ఈబిల్లు తెచ్చేటప్పుడు పెద్ద

రెవెన్యూ బోర్డు వుంది. పెద్ద ప్రభుత్వ యంత్రము ఉంటే, ఈ మాత్రము లెఖ్ఖలు వారి దగ్గర లేవంటే అదినాకు చాలా ఆశ్చర్యముగా ఉన్నది. కళా వెంకట్రావుగారు అసలు సర్వే చేయలేదుగదా "నువ్వు వివరాలు అడిగితే ఎక్కడనుంచి వస్తాయి, నీకు కాదు, నాకు కాదు, ప్రపంచము అంతటికి కూడా సర్వే చేసేదాకా తెలియదు" అని చెప్పారు. అధ్యక్షా, కొన్ని సంగతులు మీ ముందుకు తీసుకురావలుచుకున్నాను. ఈనాము లన్నీ సర్వే చేశారా లేదా అనే సంగతి కాదు. కొన్ని చేసిఉండవచ్చును. కొన్ని చేయకపోయి ఉండవచ్చును. సంయుక్త మద్రాసు రాష్ట్రములో ఉన్నప్పుడు చాలా కాలము క్రితము వాటిని సర్వే చేశారు. అందులో Whole estates క్రింద వచ్చేదాంట్లో 37 లక్షల ఎకరాలు ఉంటుందని, మైనరు ఈనాములు 35 లక్షల ఎకరాలు, మొత్తము మద్రాసు రాష్ట్రములో ఉంటుందని చెప్పారు. ఈ 37 లక్షల ఎకరాలు ఆంధ్ర రాష్ట్రములో దాదాపు సగభాగము whole estates గాని, మైనరు ఈనాములు గాని ఉంటుందని అందరూ ఉజ్జాయింపుగా అంగీకరించిన విషయమే. దాని ప్రకారము Whole estates క్రింద ఈ 18 లక్షల ఎకరాలు మైనరు ఈనాములు సగము కానీయండి, సగమునకు తక్కువ కానీయండి. estates నిర్వచనము క్రింద కానీయండి, ఇంకే నిర్వచనము క్రింద కానీయండి 17, 18 లక్షల ఎకరాలు ఉంటాయి. అయినప్పుడు ఇందులో ఎంత భూమి estates క్రిందకు వచ్చింది, అంటే whole estate లో 18 లక్షల ఎకరాలు, మైనరు ఈనాముల క్రింద 17 లక్షల ఎకరాలు మొత్తము ఈ 35 లక్షల ఎకరాలు, దానిలో ఎంతమంది ఈనాము దారులు ఉంటారు కొంతమంది ఈనాం రైతులు ఉంటారనే సంగతి అటుంచి అవి ఈనాములక్రింద ఉన్నాయంటే, వాటిపై ఈనాముదారుల స్వంతహక్కు ఏమీ లేదు. వీళ్లకు మహాఉంటే పన్నులు వసూలుచేసుకొనే హక్కుతప్ప ఇంకేరకంగా హక్కు సామాన్యంగా ఉండదు. ఉదయం మంత్రిగారికి వివరాలకోసము పంపితే వారు ఒకచిన్న చీటిపంపారు. ఆంధ్రరాష్ట్రములో 2200 ఈనాము గ్రామాలు ఈ Estates క్రింద Declare చేశాము అన్నారు. ఖండ్రికలు గ్రామములో సగభాగానికి మించిఉన్న ఈనాములను తీసుకొంటే ఇక 2,33 మాత్రమే ఈ Estates క్రింద రావలసిఉంటుంది అన్నారు. దీనినిబట్టి కొంత లెఖ్ఖవేసిచూస్తే ఈ బిల్లు ఎంత నిరుపయోగము అనేది కనబడుతుంది. పూర్తి estates క్రింద 17, 18 లక్షల ఎకరాలు ఆంధ్రరాష్ట్రములోవుంటే అవన్నికూడా estates క్రింద ప్రకటించాము అన్నారు. ఈనాం గ్రామాలో Estates క్రింద చేరిన గ్రామలలో 18 లక్షల ఎకరాలు, 2200 గ్రామాలులో ఉన్నదని వారు అంగీకరించారు. ఆంధ్ర రాష్ట్రములో ఇంకా 17 లక్షల ఎకరాలు మైనరు ఈనాములు ఉన్నాయి. అయితే యీ 17 లక్షల ఎకరాల్లో ఖండ్రికల క్రింద, శివార్లక్రింద లేకపోతే ఒకగ్రామంలో

Sri P. Sundarayya] [5th December 1955

అవేకరీతిగా కోర్టువుంది. 7 ఏండ్ల క్రితము 48 సంవత్సరము జూన్ 7-వ తారీకున భూమిమీద స్వాధీనము వున్నవానికి మళ్లీ యిస్తున్నామని చాల గొప్ప సంగతిగా చెప్పుకుంటావున్నారు. ఇన్తేసంతోషించే వాండ్లమే. నిర్వచనము లోనే 16 లక్షల ఎకరాలు సాగు చేసినవాండ్లకు లేకుండా పోతుందని ఇదివరకే చెప్పి వున్నాను. ఇప్పుడు మంత్రిగారు నిర్వచన ప్రకారము చేసుకుంటే ఇంకా ఎంత పోతుందో అసలు ఎవరికైనా లాభిస్తుందా అనికూడా సందేహాస్పదముగా వుంటుంది. ఇకపోతే నాకుగాని హక్కువుంటే 6 నెలల లోపుగా నోటీసు యివ్వకోవాలి. నోటీసు యిచ్చిన 7 రోజులలో నా భూమి కనుక నాకు స్వాధీనము చేయకపోతే నేను మళ్లీ కోర్టుకు వెళ్లి దావా వేసుకోవాలి. కోర్టుకు వెళ్లే వారు ముందు ఒకకోర్టు తర్వాత Appeal Court తర్వాత High Court తర్వాత Supreme Court కు వెళ్లాలి. యీ రీతిగాఐతే ఒక్కొక్క case కు ఎన్ని ఏండ్లుపడుతుందో అర్థముకాకుండావుంది. అందుచేత కోర్టులో వేసుకోని రుజువు చేసుకుంటేనే యిస్తామని చెప్పితే దీనిలో చాల అర్థిక బాధలు పెట్టారు. దానికి కోర్టులు అనేది తీసి పారవేసి 48 లో కనుకఅక్కడ వున్నట్లయితే వారు మామూలుగా రూపాయు పెటిషన్‌తో పెట్టుకుంటే ప్రభుత్వ ఉద్యోగస్థులు వాండ్ల దగ్గర records వున్నాయి కొబట్టి వాండ్లే చూచి ఆ భూమిని వాండ్లకే స్వాధీనము చేసేటట్లుగా పెట్టాలికాని కోర్టుకు వెళ్లే పద్ధతి పెట్టినట్లయితే యీ బిల్లు పూర్తిగా నిరుపయోగము ఔతుంది చెప్పితే ఇంకొకటేమికాదు. డబ్బుఉన్నవాండ్లకు లాభించుతుంది తప్పితే ఇంకొక టేమికాదు. అందుచేత వాండ్లు పెటిషన్ పెట్టితే ఆ భూమి వాండ్లకు దాఖలు చేసే బాధ్యత ప్రభుత్వము తీసుకోవలసివుంటుంది. ఈనామ్‌దారులువాడ్ల స్వాధీనములో వుంచని రుజువు చేసుకొనే బాధ్యత ఈనామ్ దార్ల మీదనే పెట్టవలసినదికాని రైతుమీద పెట్టడము అనేది ఏరీతిగా న్యాయము కాదు. యీ బిల్లు యొక్క ఉద్దేశములోనే అర్థములేకుండాపోతుంది. పైగా రేపు సమావేశానికి అధ్యక్షులు మనకు అప్పుడే నోటీసు యిచ్చారు. అది ఏమంటే కోర్టు ఫీజ్ enhancement 80 clause లో యింతకట్ట మని వుంది దానిని select committee కి పంపించబోతున్నామనుకొండి. అందులో ఇప్పుడున్న కోర్టు ఫీజులేకాక వాటిని పెంచడముతో ఇదికూడా అసంభవమైన విషయము క్రింద వస్తుంది. అందుచేత కోర్టు feesతో సంబంధములేకుండా మామూలు పెటిషన్ 0-12-0 stamp లేక 1-0-0 stamp పెట్టితే ప్రభుత్వమే తగు శ్రద్ధ తీసుకొని వాండ్లకు భూమి దాఖలు చేసేటట్లుగావుండాలి. తర్వాత యీ బిల్లులో ఇంకా కొన్ని విషయాలు వున్నాయి. ఇదివరకే కోర్టులు తీర్పు చెప్పివేస్తే వాటిని గురించి తిరిగి re-open చేసేది లేదు అంటారు. కోర్టులు తీర్పు చెప్పడమంటే supreme

కోర్టువరకు నేను పోకల్గివున్నట్లయితే కోర్టు తీర్పు ఇంకా ఫైనల్ కాలేదు. భూమి స్వాధీనముకాదు అంటారు. నాకు అంతడబ్బు లేదు కాబట్టి నేను High Court, Supreme Courtకు పోలేను. ఇంకా ఆ కేసులను re-open చేసేసమస్యవుంటే నా హక్కుపోయింది అన్నమాట యీ బిల్లువల్ల నాకు యిచ్చిన లాభమేమిటి? డబ్బున్నటువంటి రైతుకు లేక పెద్దవాండ్లకు ఉపయోగపడుతుంది తప్పితే మామూలు బీద ఇనామ్ రైతులకు ఈ బిల్లు ఎక్కడకూడా ఉపయోగము లేకుండా పోతుంది. అందుచేత కోర్టు డిక్రి యిచ్చినప్పటికికూడా సరే 47—48 తర్వాత డిక్రియివ్వకుండా యీ మధ్యనే డిక్రి యిచ్చినవాండ్లకు 14-వ క్లాజ్ 2—3 sub-section ప్రకారమే వారునిర్ణయము చేయాలని ఏ రీతిగా పెట్టారో అదే రీతిగా ఇదివరకు ఏ కేసు ఏ కోర్టు ద్వారా ఫైనల్ అయినా సరే యీ బిల్లు మొట్టమొదటి నుంచీ అమలులో వున్నట్లు పరిగణించి దాని ప్రకారమే ప్రతి కేసు re-open చేసి వాండ్లకు యివ్వాలని కోర్టు తీర్మానము చేసింది కాబట్టి—రివెన్యూ మంత్రి గారు తల ఊపుతూవుండారు, అది సాధ్యముకాదనేసి అందుచేత ఎపుడు కోర్టు తీర్మానముచేసినాసరే యీహక్కు న్యాయమైనదని మీరు గుర్తిస్తున్నపుడు ఈ రోజు ఎవరి స్వాధీనములోవున్నా సరే వాటిని re-open చేసి అసలు న్యాయంగా రైతుకు, దానిని దాఖలు చేసేటట్లుగా ప్రభుత్వము దీనిలో సవరణలు తీసుకురావలసి వుంటుంది. ఇంకొక విషయము ఏమిటంటే ఈ బిల్లువల్ల arrears of rent పెరిగిపోయివుంటే వారు చెల్లించుకోవలసి వస్తుంది. ఇప్పుడు భూమి ఇచ్చాము అనే పేరుతో శిస్తు బకాయీలు చాల వున్నాయి అని వాటినన్నింటిని చెల్లించాలంటే యీ భూములను అమ్ముకోవలసిన స్థితి వస్తుంది. అందుచేత ఆ శిస్తు బకాయీల విషయము మీరు చాలా ఖచ్చితముగా రద్దుచేయవలసి వుంటుంది. శిస్తు ఎంతెంత వసూలు చేసివున్నారో మనకు తెలియదు. Rent Reduction Act మొట్టమొదటినుంచి వర్తింపజేసి కాస్తా న్యాయముగా తగ్గించి వారికి అందుబాటులో వుండేటట్లు తగ్గించాలి. ఇంకా ఎక్కువ మొత్తముగా వున్నట్లయితే దీర్ఘ వాయిదాలమీద తీర్చుకొనేటట్లుగా చేయవలసివుంటుంది పూర్తిగా రద్దుచేయకపోతే రద్దుచేయాలని మా ఉద్దేశము. బకాయలను రద్దుచేయాలి. రద్దుచేయడానికి యీ ప్రభుత్వము తయారుకాకపోతే కనీసము Rent Reduction Act మొట్టమొదటినుంచీ వర్తింపజేసి దానిని పూర్తిగా తగ్గించాలి. అదికూడా ఒకే పర్యాయము కట్టమని లేకపోతే రెండు పర్యాయాలు కట్టమంటే సాధ్యముకాదు. ఎక్కువ దీర్ఘ వాయిదాలమీద చెల్లించుకొనేటట్లైనా కల్పించకపోతే దీనివల్ల ఏమి ఉపయోగము వుండదేవుండదు. ఇది ముఖ్యమైన విషయము. ఇంకా అనేక విషయాలు క్లాజ్ వారీగా వచ్చినపుడు సాక్ష్యము తీసుకొన్నపుడు ఏ ప్రాంతాలలో ఏ చిక్కు-

లతో కూడుకొనివుందో అది స్పష్టముగా తెలుస్తుంది. అసలు నేను చెప్పిన రీతిగా 16 లక్షల ఎకరాలు సాగుచేసుకొనే రైతాంగానికి లాభములేకుండా ఏదో కొండను త్రవ్వి ఎలుకనుబట్టిన సామెతగా ఇప్పుడుపెట్టితే మాత్రము ఉపయోగముండదు. ప్రతి జిల్లాలోను ప్రతి తాలూకాలోను యీనాము గ్రామాలు యీనాములు వీటి నన్నింటి గురించి కొస్తా రివెన్యూ డిపార్ట్‌మెంటు లెక్కలు తిరగవేస్తే లెక్కలేని అసంభవమైన విషయముకాదు. ఎందుకంటే శిస్తు రికార్డులు చాలకాలను క్రిందట నుంచి వున్నాయి. Quit Rent లు వున్నాయి ఇవన్నికూడా తేలికగా యిన్ని ఎకరాలని ఉజ్జాయింపుగానైనా తీయడానికి వీలువుంటుంది. అందుచేత ఎక్కువ మందికి ఉపయోగపడేటట్లుగా చూడాలి. ఆఖరుకు ఒక్క విషయము. శ్రీ కిష్ణంరాజా బహదూర్ గారు హృదయము కరిగేటట్లుగా యినాముదారుల కష్టాలనుగురించి చాలా చెప్పారు. యినాందారులకు ఏదో నష్టము కల్గుతుందని చెప్పారు, కాని ఇదివరకు అనుభవిస్తున్న యీనాందారుల హక్కులను తీసివేయాలని యీబిల్లు ఉపయోగపడడము లేదని మా బాధ తప్పితే తీసివేస్తారా ? ఐతే యీనాందారుల సంగతి ఏమి అని అడుగుతారు. యీనాందారుల సంగతి ఏమి చేయాలో నేను చెప్పేదానికి ముందు వారు ఒక్క మాటైనా యీనాం రైతులగురించి చెప్పారా ? శిస్తుల తగ్గిస్తే ఎంత కొంప మునిగిపోయిందని ఏదీ ఆ పూరు చింతలపాలెం సంగతి అంత చెప్పారే ఆ భూములను తరతరాలుగా సాగుచేస్తున్న యినాము రైతుల కథ ఏమి ఔతుంది. వాండ్లను తొలగిస్తే వాండ్ల జీవనము ఏమి ఔతుందని ఒక్కమాటైనా సూచించారా? వాండ్లను భూమినుండి తొలగిస్తే వాండ్లకు నష్ట పరిహారము యివ్వాలని ఒక్క మాటైనా చెప్పారా ?

మా యొక్క దృక్పథంలో యినాందారులకు భూమిమీద హక్కు ఏమీలేదు. ఎందుచేతనంటే తరతరాలుగా వారు సాగుచేయలేదు. సాగుచేస్తున్నటువంటి వాడు యినాంరైతు. ప్రభుత్వం తనకు రావలసినటువంటి పన్ను వాళ్ళకుయిచ్చి మీరు అనుభవించండి అని చెప్పింది, కాని అంతకన్న ఏమీలేదు. ప్రభుత్వాన్ని అడగండి ఆపన్ను శాశ్వతంగా యిచ్చేటట్టు ఆ యినాందారులను వాళ్లు మన్నించదలచుకుంటే, అంతేకాని రైతు యిచ్చుకోమని చెప్పే యీవిధానం యింకా యిదివరకు రాజులు, మహారాజులు, జాగీర్దారులు విద్యాపోషణకొరకు ధైర్యసాహసములకు, యింకోపనికి, యీరోజున మనం రాజకీయ బాధితులకు యినాంలు యిస్తున్నట్టుగా యిచ్చిన వాటిని ప్రభుత్వం పట్టుకొని అనవసరంగా గంటకూడా పనిచేయక రైతులకు హక్కు లేకుండా చేయడం యీ వాదన ఏ రీతిగాకూడా కాదు. అందుచేత 4 మొదలు 10 ఎకరాల

5th December 1955] [Sri P. Sundarayya

వరకున్న యినాందారులకుకూడా భూమిమీద హక్కు ఉండకూడదని చెబుతున్నాను. సాగుచేస్తున్న రైతులకుండాలి. ఐతే వీళ్లగతి ఏమిటి? క్రిష్ణంరాజ బహద్దూరు లాంటి వారికి ఏ నష్ట పరిహారమూ అవసరంలేదు. ఇవ్వకూడదు, ఇదివరకు యిచ్చివుంటే తీసికోమని Bill పెట్టాలని కోరుతున్నాను. ఈ చిన్న చిన్నవాళ్ళకు యివ్వాల్సి వున్నదంటే వారికివ్వండి. ఇంకా ఎక్కువ యివ్వండి. ఈ Estate Land Act చాలదు ఎక్కువ చేస్తాం అంటే బలపరుస్తాం. పోతే గోపాలరెడ్డిగారు డబ్బు ఎక్కడనుంచి వస్తుంది అంటారు. క్రిష్ణంరాజ బహదూరు వంటివాళ్లకు మానేసి ఆడబ్బును పంచితే డబ్బుకు యిబ్బందివుండదు. వారికి కష్టం ఏమీ కాదు. వారికి కావలసినటువంటి ఆస్తి వున్నది. కాబట్టి మీరు యిచ్చే నష్ట పరిహారాన్ని ఆశించాల్సిన అవసరంలేదు. కష్టపడి యినాందారుల హక్కులకోసం వారి కష్టాలను హృదయం కరిగించేటట్లు చెప్పినవారు ఆమాత్రం త్యాగంచేసి నష్టపరిహారం త్యాగంచేసి ప్రభుత్వంలో చెప్పి Inam రైతులకు భూమిపై హక్కు కలిగించాలి, Select Committee లో వారన్నప్పటికికూడా, ఈ యినాం సమస్యను వెంటనే పరిష్క-రించి Bill ను పూర్తిగా సవరించాల్సి వుంటుంది. అంతేగాని 17 లక్షల ఎకరాలు యింకా యినాం ఉంటే ఏ 1,2 లక్షల ఎకరాలకు వర్తించే యీ తెస్తే, యిది నిరుపయోగమవుతుందని జ్ఞాపకంచేస్తూ యీ విషయాలన్నీ జాగ్రత్తగా మనస్సులో పెట్టుకొని యీ Bill సవరించాలని కోరుతూ ముగిస్తున్నాను.

THE HON. Sri K. CHANDRAMOULI :—అధ్యక్షా, ఈనాముల గురించి కొన్నిటిని Estates గా Declare చేయాలనేటటువంటి సవరణమీద దీనిలో ఎక్కువగా అనుభవంవున్నటువంటి పెద్దలు బాధలు పడేటటువంటి వారు చాలమంది మాట్లాడారు. అది చాలా సంతోషకరమైన విషయం. కాని ఇప్పుడు మనం యిక్కడ తీసుకువచ్చినటువంటి సవరణ ఒక ప్రత్యేకమైనటువంటి పరిస్థితులలో చేయవలసివచ్చింది. ఎస్టేటు రద్దుచట్టములోని (3) (ii) (d) క్లాజువలన అనేక మంది చాలా కష్టాలు పడుతున్నారు. దానిని సవరణ చేయాలనేటటువంటి భావనతో సాధ్యమైనంతవరకు కష్టాలు లేకుండా తొలగించడానికి యీ 3 (2) (d) క్లాజుకు సవరణ తీసుకురాబడుతున్నది. శ్రీ సుందరయ్యగారు చెప్పినటులగాని లేక యితరులు చెప్పినటులగాని చట్టాలకుగాని కోర్టులలో అనేకరకాలుగా interpretation యిస్తారు. ఏ చట్టానికయినా interpretation లు వుండనే వుంటాయి. Court లున్నంతవరకు lawyer లున్నంతవరకు Interpretation వుంటూనే వుంటాయి. లేకుండా వుండవు. మనకుతోచిన interpretation ఎట్లా యిస్తున్నామో ఆవిధంగానే వుంటాయి.

SRI P. SUNDARAYYA :—ప్రజలకు అనుకూలంగా అయితే సంతోషిస్తాం. వ్యతిరేకంగా అయితే విమర్శిస్తాం.

THE HON. SRI K. CHANDRAMOULI :—అది ఎట్లాండీ ? మనకు వ్యతిరేకంగా ఉన్నప్పుడు Lawyers పనికిరారని, మనకు అనుకూలంగా వున్నప్పుడు పనికివస్తారంటే న్యాయంకాదు. వారు ఏదయినా Bad motive తో చేస్తుంటే విమర్శించవలసినదే. అయితే కోర్టులు ప్రభుత్వానికికూడా వ్యతిరేకంగా తీర్పుయిచ్చినా దానిని శిరసావహించాలి. కోర్టులు స్వతంత్రమయినవి. వాటిమీద పూర్ణవిశ్వాసం ఉండాలి. "Village" అంటే కోర్టులలో ఒకవిధంగా నిర్వచనం చేశారు. ఆ నిర్వచనం పనికిరాదు చిన్న ఖండ్రికవున్నా Hamlet వున్నా దానిని ఎస్టేటుగా పరిగణించాలని సవరణ చేయదలచుకొన్నాము. తరువాత ఒక గ్రామంలో సగంగాని అంతకుపైబడిగాని యినాంభూమివుంటే పట్టాఐతే ఆగ్రామం Estate క్రిందికి వస్తుందనికూడ సవరణ చేయదలచుకున్నాము. ఐతే శ్రీ విశ్వేశ్వరరావుగారు గ్రామంలో సగంగాని, అంతకు ఎక్కువగాని ఈనాంభూమి ఉన్నట్లయితే ఈ బిల్లు వర్తింస్తుందని సగానికి తక్కువఉన్నట్లయితే వర్తించదని, అది చాలా అన్యాయం అని అన్నారు. ఏ limit పెట్టినా వెంటనే యిటువంటిది వుంటుంది. ఏ limit లేకుండా నియమాలు లేకుండా చేయడానికి ప్రతిపక్షంవారికి వీలుంటుందేమోగాని మాకు వీలుండదు. ఈనాంఅనేదానికి ఏదో ఒక నిర్వచనం వుండాలి. అందువల్ల Border line మీద వుండేటటువంటి Hard cases కొన్ని ఉంటే వుండవచ్చు. Individual cases తీసుకొని Generation చేసి సవరణలను విమర్శించడం న్యాయంకాదు. మామూలుగా సగానికిపైనవుంటే పూర్ణాంకంగా పరిగణించవచ్చునని లెక్కలలో వున్నటువంటి వ్యవహారం అందరూ ఆమోదిస్తున్నారన్న వ్యవహారం ఈ బిల్లులోకూడా ఆ విధంగాచేస్తే బాగుంటుందనే దృక్పథంతో ప్రభుత్వం ఈ సవరణ తీసుకువచ్చింది. ఐతే శ్రీ రాజాగారు, Socialist Party కి చెందినటువంటి ఇతరులు కరివెనగ్రామాన్ని estate గా పరిగణించవలెనని సత్యాగ్రహంచేసి jail కు వెళ్ళాం అన్నారు. నిజమే పాపం, వారందరూకూడా కరివెనను Estate గా declare చేయాలనే ఉద్దేశంతో Jail కు వెళ్లారో లేకపోతే ఇంకా ఇంకా ఏ ఉద్దేశ్యంతో jail కు వెళ్లారో నాకు తెలియదు. కరివెన అనేది ఒక estate అనేటటువంటి ఉద్దేశంతోనే వారంతా jail కు వెళ్లారు అనుకుందాము. అదే వారి ఉద్దేశం కనుక అయితే వారి ఉద్దేశం పరిపూర్ణంగా నెంవేరుతుంది. కరివెనను Estate గా Declare చేయబోతున్నాం దాంట్లో ఏమీసందేహంలేదు. కాని ఆ Estate లో

5th December 1955] [Sri K. Chandramouli

వున్నటువంటి భూములలో కొంతభాగం రైతుల క్రిందవున్నది. కొంతభాగం మేలువరం, కుడివరం హక్కులతో ఈనాందారుల క్రిందకు వస్తుంది. ఐతే దురదృష్టం ఏమిటంటే లెక్కల ప్రకారం సుమారు 2,400 ఎకరాలు కుడివరం, మేలువరం హక్కులతో ఈనాందారుల క్రిందవున్నది. సుమారు 75 ఎకరాలు మాత్రమే రైతుల క్రిందవున్నది. ఇది కరివెన వ్యవహారం. అందువల్ల రైతుల స్వాధీనంలో లేనిదే వారికి హక్కు లేనిదే మనం ఏమీ చేయలేము. ఈ 75 ఎకరాలభూమియే రైతులకు చెందుతుంది.

SRI P. SUNDARAYYA .—మీరు చెప్పిన సూత్రం ప్రకారం 2400 ఎకరాలలో 75 ఎకరాలు రైతుల క్రింద ఉన్నప్పుడు ఆ గ్రామాలు Estates అవుతాయా ?

THE HON. SRI K. CHANDRAMOULI :—కుడివరం మేలువరం రెండు హక్కులు ఈనాందారులకున్నాయి. మేలువరం హక్కు మాత్రమే ఈనాందారులున్నప్పుడు దానినికూడా abolish చేస్తాం. Rent Reduction Act apply అవుతుంది. Abolish Act కూడా apply అవుతుంది. కుడవరం మేలువరం హక్కు ఈనాందారులకువుంటే సవరణ ప్రకారం ఈనాందారులే భూమిహక్కుదారులవుతారు. Rent Reduction Act మాత్రమే apply అవుతుంది.

SRI E. AYYAPU REDDI :—So far as Karivena is concerned the Estates Abolition Tribunal has held that the question of ryots owing kudivaram is left open. It has not declared that the inamdars have got kudiwaram rights also. Even the Government have not yet at any time stated that the inamdars have got kudiwaram rights.

MR. SPEAKER :—I am afraid that is the function of the tribunal and not that of this Assembly. Whether a certain village constitutes an estate or not is the function of the tribunal. We cannot . . .

SRI E. AYYAPU REDDI :—The Hon. Minister just now stated...

MR. SPEAKER :—By way of explanation he was giving it

SRI E. AYYAPU REDDI :—That explanation I am correcting ; I am telling, the Hon Minister's statement that "the inamdars owning about two hundred acres odd owning both warams" is not correct, because the Estates Tribunal has held otherwise.

MR. SPEAKER.—We are not deciding that question here, nor is this House competent to do it.

THE HON. SRI K. CHANDRAMOULI :—రైతుల హక్కులు భంగంచేయాలనే ఉద్దేశంతో నేను చెప్పడంలేదు. రైతులకు హక్కువుంటే వారితోపాటు నేనుకూడా సంతోషిస్తున్నాను. సుందరయ్యగారు అంకెలుకోరారు. నేను సుమారుగా చెప్పాను. Correct గా చెప్పాననడంలేదు. Correct figures కావాలంటే వున్నంతవరకు, వచ్చినంతవరకు తెప్పించయినాసరే Select Committee కి వచ్చినపుడు ఆ విషయాలన్నికూడా సాధ్యమయినంత correct గా యివ్వగలను. మామూలు ఈనాములన్నిటికీ ఒక list వున్నది.

ఆ list ప్రకారము ఏదో ఎట్లా కనుక్కోవడము అనే విషయములో చాలా మంది సభ్యులు సందేహాలు వెలిబుచ్చారు. ఈనాం పేరు రిజిస్టరు అనేది ఒకటి 1860—65 ప్రాంతంలో వేయబడిన వృత్తర్వ్యల ప్రకారం తయారుచేయబడింది. ప్రతి గ్రామములోకూడా ఇది ఈనాము, పలానివారు ఇచ్చినది, మేము confirm చేసినాము అనేవిషయాలుకూడా దానిలో ఉన్నది. ఆ list ప్రకారం చూస్తే ఏ గ్రామంలో ఎంత ఈనాముభూమి ఉన్నదో బోధపడుతుంది. ఊరిలో ఉన్న మొత్తం భూమిని లెక్కచూసి దానినిక్షపైన ఈనాము భూమివుంటే ఆ గ్రామం estate అని చెప్పి declare చెయ్యడానికి తేలికగాఉంటుందనే దృష్టితో ఈ విషయం చెబుతున్నాను. అందువల్ల ఎటువంటి సందేహాలు వస్తనని నేను అనుకొనను. ఇప్పుడు పెద్ద చిక్కు ఏమిటంటే estate అని declare చెయ్యడానికి Settlement Officer ఉంటాడు. ఆయన తీర్పులపై విచారణ చేయడానికి Tribunal ఉన్నది. Tribunal యొక్క తీర్పుతుదినిర్ణయంగా పరిగణింపవలసి యున్నది. ఇక Possession విషయం ఉన్నది. భూమి రైతుల స్వాధీనములో ఉన్నదా? ఇనాందార్ల స్వాధీనములో ఉన్నదా? అనే విషయము చాలా చిక్కులతో కూడుకున్న విషయము. ఇప్పుడు భూమి ఈనాందార్ల స్వాధీనములో ఉండి మన declarationలో కూడ అది వారి స్వాధీనములో ఉన్నది అంటే వారు కోర్టుకు వెళ్లక్కరలేదు. కాని భూమి వారి స్వాధీనములో లేదు. ప్రభుత్వము declarationలో ఈనాందారులకే హక్కు ఉన్నదని చెప్పబడినట్లయితే అప్పుడు

భూమి ఈనాందారుల స్వాధీనములో లేదు కాబట్టి స్వాధీనము కొరకు అప్పుడు కోర్టుకు వెళ్లవలసి వస్తుంది. దీనిలో ఉన్న ప్రధాన విషయము ఇది. అయితే రైతులు అసలు కోర్టులకే వెళ్లనక్కరలేదని నేను అనను. వెళ్లడానికికూడా దానిలోనే అవకాశములు ఉన్నాయి. ఆ విషయాలను ఎట్లా తగ్గించడానికి సావకాశము ఉన్నదో; వెళ్లకుండా మనమే దానిని నిర్ణయించడానికి అవకాశములు ఉంటే చూస్తామని ప్రభుత్వము తరపున నేను సభ్యులకు మనవి చేస్తున్నాను. రైతును కోర్టుకు పోకుండా ఉండే అవకాశాలు ఉంటే ఆ విషయాలను గురించి ప్రభుత్వం తప్పకుండా ఆలోచిస్తుందని, అనుకూలంగా చెయ్యడానికి ప్రభుత్వం ఎప్పుడూ వెనుకంజ వెయ్యదని మాత్రము నేను తెలియచేస్తున్నాను.

తరువాత తక్కిన విషయాలను గురించి కొంతమంది మాట్లాడారు. పోతే ఇంకొక చిన్న విషయం వున్నది. బిల్లువల్ల ఎక్కువమంది ఈనాం రైతులకు లాభమురాదు అనేమాట ఒకటి ఉన్నది. రాజాసాహెబుగారు మాట్లాడుతూ "ఒక Uniform Legislation కావలెను. సమానత్వము కావలెను. అంతా సమానంగా ఉండాల" అనే దృష్టితో మాట్లాడేరు. అయితే ఇది నాదృష్టిలో ప్రకృతి విరుద్ధమనుకుంటాను. మానవునిలో ఉండే లోపాలు అట్లా ఉంచండి. అంతా సమానం కావాలి అంటే ప్రపంచములో ఎక్కడా సాధ్యము కాదు. ఉదాహరణగా దృక్పథములో రైతులను చూడాలని అనుకోవచ్చును. ఇద్దరికే సమాధానంగా ఈరోజున డబ్బు ఇస్తారనుకోండి. తెల్లవారేసరికి ఒకరు ఎక్కువ ఇంకొకరు తక్కువ ఖర్చుపెట్టవచ్చును. సమానత్వము రావడము సాధ్యంకాక పోవచ్చునని నేను అనుకుంటున్నాను.

SRI P. SUNDARAYYA :—రాజాగారు కోరింది అసమానత్వముకాదు. సమాన అవకాశాలు ఉండాలని వారు కోరేరు.

THE HON. SRI K. CHANDRAMOULI :—రాజాగారు చెప్పినది. నేనుకూడా వ్రాసుకున్నాను. రాజాగారు ఇంకొక విషయముకూడ చెప్పారు. Both warms ఉన్న ఇనాముదారులకు పట్టాలు ఇచ్చి వేయండి. మాకు ఏమి అభ్యంతరం లేదనికూడా చెప్పేరు. అటువంటప్పుడు మనకు తగాదా ఏమి ఉంది. వారికి మాకు ఆవిషయంలో అభిప్రాయబేధము రావడానికి అవకాశముండదు. కొన్ని ఈనాములు abolish కాలేదు చిన్న చిన్న ఈనాములు చాలా ఉన్నవి. Service ఈనాముదారులు చాలా చిన్న చిన్న —10 ఎకరాలలోపు, ఈనాముదారులుకూడా యున్నారు. అటువంటివన్నీకూడా తీసుకోవాలని, చిన్న ఈనాముదారులని వెళ్ళ గొట్టి పారేయమని, వారి స్వాధీనములో భూములు లేకుండా చేయవలెనని oppo-

Sri K. Chandramouli] [5th December 1955

sition సభ్యులు కోరుతున్నారని నేను అనుకోనను. కాని రైతుల స్వాధీనములో ఉండి రైతులు వ్యవసాయము చేసుకుంటే ఆ భూములు వారికిచ్చేయాలని ప్రతిపక్షం వారు ఉన్నారు. మా ఉద్దేశముకూడా అదే. త్వరలో భూసంస్కరణలు తీసుకురాబోతూ ఉన్నాము. అయితే దీనికీ భూసంస్కరణలకు ముడిపెట్టాలనికాదు మా ఉద్దేశ్యము Land ceiling తీసుకునివచ్చి రైతులకు వారికి ఉండవలసిన relations అన్ని ఆలోచిద్దామని అనుకున్నాను. దీనినిగూర్చి Select Comittee వేస్తూ ఉన్నాము. అందులో వివరాలు ఆలోచించవచ్చును. తరువాత మళ్ళీతర్జనభర్జనలు చేయడానికి అవకాశాలు ఉన్నవి. ఏ విషయాలలో అయినా చిక్కులు కష్టాలు ఉండే ఆ కమిటీలో ఆలోచించుకోవచ్చును. సుందరయ్యగారికికూడా ఈ విషయం తెలుసును. వారు Reasonable Proposals తెచ్చినప్పుడు మేము ఎప్పుడుకూడావాటిని నిరాకరించలేదు. మేము కొన్ని నగరాలను బిల్లులో పెట్టాము కాబట్టి మార్పు చేయకూడదనే అభిప్రాయము లేదు. ఏదైనా ఒక బిల్లు పెట్టినప్పుడు అనేక దృక్పదాలతో చూడవలసి ఉంటుంది. సెలెక్ట్ కమిటీ చాలా విచారణ చేయవలసిన అవకాశము ఉంది కాబట్టి ఈబిల్లును సెలక్టు కమిటీకే పంపుటకు గౌరవనీయులయిన సభ్యులు ఏకగ్రీవంగా అంగీకరించవలెనని కోరుచున్నాను. ఇంకో విషయం చెప్పడం మరచిపోయినాను ఈ సెలక్టు కమిటీ రిపోర్టు వచ్చేస్తే మా దేశంలోగా వచ్చేటట్లు మనము ఈబిల్లును సెలక్టు కమిటీకి పంపవలెనని సభ్యులను కోరుచున్నాను.

MR. SPEAKER :—The question is :

> "That the Madras Estates Land (Andhra Amendment) Bill, 1955, be referred to a Select Committee."

The motion was carried.

MR. SPEAKER : The following are the members of the Select Commitee :—

1. The Hon. Sri K. Chandramouli.
2. The Hon. Sri K. Venkata Rao.
3. The Hon. Sri G. Latchanna.
4. Sri L. Lakshmana Das.
5. Sri Raja V. V. Krishnamraju Bahadur.
6. Sri N. P. Chengalraya Naidu.
7. Sri P. Rajagopal Naidu.
8. Sri P. Venkataswami Reddi.

9. Sri K. V. Ramanayya Naidu.
10. Sri Pillalamarri Venkateswarlu.
11. Sri B. Sankarayya.
12. Sri R. B. Ramakrishna Raju.
13. Sri P. Narasimhappa Rao.
14. Sri P. V. R. Gajapathi Raju.
15. Sri K. V. S. Padmanabha Raju.

The report shall be submitted by the 15th January next. The minister for Land Revenue will be the Chairman of the committee.

The question is :

"That the Select Committee on the Madras Estates Land (Andhra Amendment) Bill, 1955 may sit at such places as the Chairman may think necessary."

The motion was carried.

SRI C. V. SURYANARAYANA RAJU : Is the House going to sit to-morrow and the day after ?

Mr. Speaker : We hope to be able to complete the work to-morrow. I know Members are anxious to get back to their home. We shall try to finish the business to-morrow.

## (2) THE MADRAS VILLAGE PANCHAYATS (ANDHRA SECOND AMENDMENT) BILL, 1955.

THE HON. SRI A. B. NAGESWARA RAO :—Mr. Speaker, Sir, I beg to introduce the Madras Village Panchayats (Andhra Second Amendment) Bill, 1955 and move that the Bill be taken into consideration at once.

ఈ మద్రాసు గ్రామపంచాయితీచట్టం 1951 లో ఏర్పాటు కాబడింది. అప్పటి నుంచి, ఈ ప్రభుత్వం వచ్చినతర్వాత, నేను ఈ శాఖకు మంత్రిగా ఉన్న తరువాత, ఈ ఎనిమిదినెలలనుంచి తిరుగుతూవున్న దానినిబట్టి నాఅనుభవంలో ఈ పంచాయతీలు అన్నీ సక్రమంగా నడపటంలేద నే అభిప్రాయంలో ఉన్నాను. ఎందుకంటే, ఇందులో

మామూలుగా పంచాయితీలను form చేయడంలో, ఇప్పుడు Inspector general of local administration కు కొన్ని powers వున్నాయి. మామూలుగా ఒక రివిన్యూ గ్రామం 5 వందల జనాభాకంటే ఎక్కువగా ఉంటే, అట్టి గ్రామాలనే పంచాయతీలుగా చేయవలెనని, ఆ గ్రామంలో 5 వందల జనాభా లేకపోయినట్లయితే ప్రక్కనఉండే ఒక revenue గ్రామం దానికి కలుపవచ్చును, అని ఉంది. ఈ రెండు కలిపినపుడు అయినా 5 వందలకు జనాభాకంటే ఎక్కువగా ఉండవలెను. తరువాత ఒకరివిన్యూ village లో ఒకముఖ్యమైన గ్రామం ప్రక్కన శివారు గ్రామాలు కూడ ఉన్నాయి. ఈ ముఖ్యగ్రామంలోనుంచి యిది separate చేయడానికి ఆయనకు హక్కు ఏమిలేదు. 5 వందల జనాభాకంటే ఎక్కువ ఉన్నప్పుడు, తరువాత ముఖ్యమైన విలేజికిన్ని, ప్రక్కన శివారు గ్రామానికిన్ని ఒక్కొక్కచోట 2, 3 మైళ్ళుదూరము ఉంది. శివారు గ్రామం ప్రక్క ఇంకొకపంచాయతీ, 2, 3 ఫర్లాంగులలో revenue village ఉన్నాయి. అటువంటప్పుడు ఈ శివారు గ్రామానికి గనుక 5 వందలకంటే జనాభా ఎక్కువగా ఉండినట్లయితే, దానికి separateగా పంచాయతీ form చేయడానికి, లేకపోతే 5 వందల జనాభాకంటే తక్కువగా ఉండేటట్లయితే, ఆ ప్రక్కనేఉన్న 2, 3 furlong లలో గాని, ఈదూరంకంటే దగ్గరగా ఉన్న పంచాయతీలలో ఇదికూడకలిపి పంచాయతీ క్రింద ఏర్పాటుచేయడానికి, ఆహక్కు యిస్తూ కొంత చేయాల్సి వచ్చింది. తర్వాత యింకొకటిఉంది. ఇది చేసేముందు మామూలుగా ఏమిటంటే ఏ పంచాయతీలలోనుంచి ఒకభాగము తీసివేసి యింకొక పంచాయితీలతో కలుపుతున్నారో, అదికనక ప్రత్యేకంగా ఒకపంచాయితీ చేయడానికిగాని, ప్రక్కపంచాయిలో కలపడానికిగాని, మామూలుగా మొదటవున్న పంచాయితీకి సరియైన నోటీసుయిచ్చి వారియొక్క objection విని చేయవలెనని కూడాఉంది. దానికి యిపుడు ఏమిమార్పు చేయడంలేదు. ఏదైనా పంచాయతీలో మార్పు తేదలచుకొన్నప్పుడు పంచాయతీకి నోటీసుయిచ్చి సక్రమంగా వారి objection విన్నతరువాతనే అట్టి మార్పులు చేయబడతాయి. తర్వాత యిదివరకు అధ్యక్షుని ఎన్నిక direct గా చేయబడుతున్నది. సభ్యులకు ఏమి బాధ్యతలేదు. చాలాగ్రామాలలో యిటువంటి direct ఎలక్షనుఉన్నచోట, మెంబర్లకు, అధ్యక్షులవారికి సక్రమంగానడవక dead locks create అయ్యాయి. చెప్పవలసివస్తే representations లో ఎంతవరకు చెప్పారంటే అధ్యక్షులవారు dead-lock create చేయటంకొరకుగా, minutes book కూడ వారు, Class II పంచాయతీవద్ద చెప్పతున్నాను. కాగితాలమీద వ్రాసివేసి, అవసరంఅయితే చింపివేసి క్రొత్తగా సృష్టించేదానికికూడ అవకాశంఉంది, Accounts అడిగితే అవి

5th December 1955] [Sri A. B. Nageswara Rao

చూపించడంలేదు. Minutes book అడిగితే చూపించడంలేదు. ఇష్టంవచ్చినట్లు జబర్దస్తీ చేస్తున్నారని వారిమీద చెప్పుతున్నారు. వారు ఏమిచెప్పుతున్నారంటే అధ్యక్షులు direct ఎలక్షనుమూలంగా రావటంవల్ల వారికేమో పంచాయితీ బోర్డువారు majority ఉంటున్నారు. ఈ పంచాయితీ అధ్యక్షుడికి majority ఉంటేనే అది సక్రమంగా వెళ్లుతుంది. ఆ మెంబర్లకు majority ఉన్నచోట ఏమి అవుతున్నదంటే, president గారు ఏమిచెప్పుతున్నారంటే, అయ్యావారు సక్రమంగా నడవనీయటంలేదు. అయినదానికి, కాని దానికి, అడ్డంగా తీసుకొని వచ్చి పెట్టి అక్రమంగా అయ్యేపనులు కాకుండా చేస్తున్నారని చెప్పుతున్నారు. ఇటువంటి instances నా 8 నెలల అనుభవంలో నాకు చాలావచ్చినవి. అందుచేత యిపుడు మామూలుగ మునిసిపాలిటీలలో ఏ అభిప్రాయంతో ముందు అసలు Act ప్రారంభంలో చేసినపుడు పెట్టారో ఆ ఆశయంమాత్రం నెరవేర లేదు. ఇది తరువాత దుర్వినియోగం అయిందేమో అని అనుకొంటున్నాను. అంతేకాని, ఆ అభిప్రాయంతోనే ఇపుడు మెంబర్లలోనుండి కనుక, మునిసిపాలిటీలలో ఎట్లా జరుగుతుంతో మెంబర్లనుంచికూడ అధ్యక్షుని ఎన్నుకొన్నట్లయితే, ఏ పార్టీఅయినా కానియ్యండి. ఒకపార్టీ ఉండి సక్రమంగా ఊరు కొంతభాగమైనా గాని బాగుపడుతుందేమో అనే ఆశతో ఆ Direct ఎలక్షను తీసివేసి, మెంబర్ల నుండి ఎలక్షను పెట్టవలెనని ఒక సవరణ.

తర్వాత మామూలుగ ఇప్పుడు 100 కి 12½ చొప్పున Land Revenue లో నుండి ఇవ్వాలని 71 వ సెక్షనులో ఉంది. అది 1951 నుంచి పెట్టారు. Composite State లో ఉన్నప్పటినుంచి ఇప్పటివరకుకూడ Composite State లో కానియ్యండి, తరువాత మనరాష్ట్రంవచ్చిన తరువాత అంటే, 1953 నుంచి ఇంతవరకు కానియ్యండి, ఏ పంచాయితీకికూడ ఒక్కదమ్మిడీకూడ ఇవ్వలేదు. ఏమి ఇవ్వకపోవటానికి కారణం ఆర్థికపరిస్థితి అని తమకందరికి తెలిసినదే. సుమారు ఇదివరకు మనం అనుకొన్న 3½ కోట్లు దాటిపోయి 5½ కోట్లదాకా deficit రావడం తటస్థించింది. అందుకనే ఆ సెక్షను delete చేస్తున్నారు. అవసరమైనపుడు, ఆర్థికపరిస్థితులు బాగుపడినపుడు, ప్రభుత్వానికి ఎప్పుడు కావలసివస్తే మళ్లీ అప్పుడు ఆ క్లాజులు introduce చేసుకోడానికి సావకాశంఉంది. తర్వాత ఇంకొకటి ఏమంటే మామూలుగ ప్రైవేటుమార్కెట్లు ఉన్నాయి. ఒక పంచాయితీలో ఆ ప్రయివేటుమార్కెట్లను ప్రస్తుతంఉన్న పంచాయితీ Act ప్రకారం Licenses refuse చేయవచ్చును. License చేయాలనిలేదు. కాని Free గ ఇవ్వటంలేదు గనుక, ప్రవేటుమార్కెట్లవల్ల వచ్చేఆదాయం, స్కూళ్లకుగాని, దేవాలయాలకుగాని ఇస్తే వాటికి ఏదో Certificate ఉంది. కొంచెముడబ్బు పుచ్చుకోవచ్చునని ఉంది

Sri A. B. Nageswara Rao] [5th December 1955

ప్రస్తుతం. కాని ఇది కోర్టుకు వెళ్ళింది. తర్వాత Fundamental Rule 19 (1) ప్రకారం Constitution లో దీనిని High court లో కొట్టివేశారు. దానిని బట్టి మళ్లీ Municipal Act 261, 268 Section ప్రకారం ఇప్పుడు పంచాయతీలలో ఉన్న మార్కెట్లుకూడ మామూలుగ License చేయడానికి మార్కు పెట్టుతూ దానికి ఇంత Fees అని, ఆ Fees ఏమిటిఅంటే, ఆ క్రిందటి సంవత్సరం, ఆ పంచాయితీలో, ఆ ప్రైవేటుమార్కెట్లనల్ల అ యజమానికి ఆదాయం ఎంత వస్తుందో, అందులో నూటికి 15 వంతులో, 16 వంతులో ఇమ్మని ఇందులో provision చూపించారు. తర్వాత మామూలుగ ఈ పంచాయితీలలో పల్లెటూరి గ్రామాలుగా ఉన్నవి. Municipality లలో అయితే కొంతమంది చదువుకొన్న స్త్రీలు ఉంటారు. వారికేమో ఎలక్షనుకు నిలబడి రావటానికి సావకాశంఉంది. ఈ గ్రామాలలో కొంచెము చదువుకొన్న పిల్లలకన్న మామూలుగా, సంసార పక్షంగాఅన్నా ముందు ఎలక్షనుకు అంత తొందరగా రాలేదు. అందుకని ప్రతి పంచాయతీలోకూడ ఒక స్త్రీని Co-opt చేసుకోవాలని అది ఒక provision, తరువాత ఇప్పుడు పంచాయితీలలో, 2 వ తరగతి పంచాయితీలలో కానియ్యండి, లేక మొదటి తరగతి పంచాయతీలో Executive ఆఫీసర్లు కానియ్యండి, మామూలుగా ధనం దుర్వినియోగం అవుతుంది. సరియైన Accounts ఉంచడంలేదు. Deputy Panchayat ఆఫీసర్లుగ ఉన్నవాండ్లు 108 మంది. పంచాయితీలు సుమారు 4 వేలదాకా ఉన్నాయి. ఈ సంఖ్య ఇంకా ఎక్కువ కాబోతుంది. ఈ దుర్వినియోగాన్ని proper గ check చేయడానికి మామూలుగ వారు ఒకనెల రోజులు తిరగాలంటే, regular గ normal work కు కొంటికి కుదరడంలేదు. అందుచేత డబ్బు వారు కొంచెం తినివేయడంకూడ తటస్థించుచున్నది. వీరు వెళ్ళి మళ్లీ check చేసేటప్పటికి, సామాన్యంగా అంతాకూడ చేయడం తటస్థించే ఊళ్లుకొన్ని ఉన్నాయి. అందుకని Audit fees అని ఒకటిపెట్టి, వీరు ఈ పంచాయితీల దగ్గరనుంచే, ఏ కొద్దిగానో, అంటే proportionate గ ఎంత వస్తుందంటే ఒక 1000 రూపాయలు గనుక ఆదాయంవస్తే సంవత్సరానికి Audit Fees క్రింద 10 రూపాయలదాకా ఇవ్వవలసివస్తుంది. ఆ ఆదాయాన్నిబట్టి Audit fees ఇచ్చే దానిని Special Audit Staff ను వేయాలని ఇదివరకుఉన్న Act ప్రకారం provision ఉంది. ఏమి collect చేయకూడదని audit కు ఇప్పుడు audit చేయడానికి Special staff ను వేసి, దానికి అయ్యేఖర్చు దీంట్లోనుంచి రాబట్టాలి అని additional గా ఒక క్లాసు చేర్చడం అయినది.

... తరువాత మామూలుగా పంచాయితీలు notify చేసిన తరువాత election ... కొంత కాలవ్యవధి ఉంటుంది. మామూలుగా ఈ పంచాయతీకి ఒక

Special officer ను వేయాలని Special officer may be a Deputy Panchayati officer Or District Panchayat officer or any honourable gentleman who can be paid from out of the Panchayat funds అతని duty ఏమంటే Panchayat గనుక notify చేయగానే మామూలుగానైతే ఆ పంచాయతీకి రావలసిన ఆదాయంఉంది. Surcharge on transfer of property మామూలుగా వస్తుంది. లేకపోతే landless automatic గా వస్తుంది. Members ఎన్నికలు జరపడానికి వార్డు distribute చేయడానికి సావకాశం ఉంది. లేకపోతే ఇది మామూలుగా routine జంగాలనేట్లయితే ఈమధ్య కాలంఅంతా ఇవ్వాళ notify చేసిన తరువాత 4 నెలలుపోయిన తరువాత 5 నెలలుపోయిన తరువాత Elections జరిగినట్లయితే ఈ పంచాయతీకిరావలసిన ఆదాయం పోతుంది. దీనికి తద్వారాగా ఉద్యోగ్య కార్యక్రమంకూడా జరగడానికి వీలుకాదు. కాబట్టి Elections notify చేసినప్పటినుంచి members ఎన్నికలు జరిగేవరకుకూడా Special Officer ను వేయాలని తరువాత మామూలుగా పంచాయతీలు supersede చేయడం గాని dissolve చేయడంగాని కొన్నిచోట్ల జరుగుతోంది. జరిగినప్పుడు అక్కడకూడా Special Officer లను వేస్తున్నారు. ఆ Special Officer ఒక్కొక్కప్పుడు casual leave పెట్టి అవతలకు వెళ్ళినప్పుడు తరువాత ఆ ఉద్యోగికి powers delegate చెయ్యడానికి, అందులో ఆ powers delegate చెయ్యడంకూడా restricted powers. అతను ఎంతవరకు చేయడానికి సావకాశంఉందో Government direction ఇచ్చిన I. L. B. వుత్తరువుల ప్రకారం అతనికి powers ఇవ్వడానికిగాను దానికికూడా additional గా ఒక substitute clause వచ్చింది. తక్కినవన్నీ consequential గా వచ్చినవి. కాబట్టి Assembly Session వచ్చినపుడు తమరు ఏదన్నా మాట్లాడిన తరువాత ఆఖరికి ఇంకా తక్కిన వివరాలన్నీ తమకు చెబుతాను. దయచేసి ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఏ ఆశయంతో అయితే ఈ Panchayat Act తయారుకాబడిందో ఆ ఆశయంకొరకు సక్రమంగా నడవకపోవడం మూలాన కొంచెము ఈ మార్పులు చేయవలసి వచ్చింది. దయచేసి సభ్యులంతా ఏకగ్రీవంగా అంగీకరించమనికోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

Sri VAVILALA GOPALAKRISHNAYYA :—అధ్యక్షా, point of order raise చేస్తున్నాను. ఏమిటంటే ఒక బిల్లు తెచ్చేటప్పుడు ఒక particular purpose కోసం తీసుకురావచ్చుగాని అనేక purposes కోసం తీసుకురావడం అనేది జరగకూడదని ఈ విషయం discussions జరిగేటపుడు

మీకు ఉదాహరణలు చెబుతాను. మునిసిపల్ సవరణ చట్టం క్రిందటి పర్యాయం తీసుకొనివచ్చినపుడు 2,3 బిల్లులు ఎందుకు తీసుకువస్తున్నారు, ఒకేసారి తీసుకువస్తే సరిపోతుందిగదా అని అంటే అది ఒక్కొక్కటే తీసుకురావలసిన అవసరంఉంది గనుక purpose వేరే ఉంది. అందువలన తీసుకొస్తున్నాం అన్నారు. ఇదేవిధంగా Hindu Religious Endowment Bills తీసుకువచ్చినప్పుడుకూడా ఒకేరోజు రెండు మూడు సవరణ బిల్లులు ఒకే శాసనానికి తీసుకువస్తే, శ్రీ విశ్వనాథంగారిని ఇదేమిటి 2, 3 తెచ్చేటప్పుడు ఒకటే comprehensive bill తీసుకురారాదా అంటే ఒకటే purpose అయినా లేదా ఉన్నది, అందువల్ల వేరే, వేరే బిల్లులు తెస్తున్నానని వారుచెప్పారు. అందువల్ల aim ఒకటే ఉండాలి. ఒకదానికి ఇంకొకదానికి సంబంధం ఉన్నట్లయితే ఎన్ని amendments వచ్చినా ఫరవాలేదు. పంచాయతీ బోర్డులకు direct elections జరపాలా లేక indirect elections జరపాలా, President గా ఇప్పుడు ఉన్నవాళ్లు continue కావడమా కాదా, ఇట్లాంటివన్ని వేర్వేరు అంశాలున్నాయి. ఒక్కొక్క section వు ఒక్కొక్క purpose ఉన్నది. అందువల్ల ఇది విడి విడిగా ఉండాల్సిందేగాని మొత్తంగా రాకూడదని ఆ విధంగా తీసుకురావడం శాసనసభలో సాంప్రదాయం కాదని నేను Point of order ను raise చేస్తున్నాను.

THE HON. SRI K. CHANDRAMOULI :—ఒకే బిల్లులో అనేక మైనటువంటి sections కు అనేక సవరణలు తేవచ్చు. వేరువేరు బిల్లులలో పెడితే చిక్కేమోగాని ఒకే బిల్లులో ఏ sections కు అయినా సవరణలు తేవచ్చు.

Mr. SPEAKER : We generally deplore piecemeal legislation in respect of any matter. This is an amendment of a certain Act. It is always good that all the amendments which Government want to bring about in an Act should be brought at one time so that the House can consider them and have a comprehensive view of the whole thing. I do not think the precedents Sri Gopalakrishnayya has quoted are correct precedents. There is no point in your point of order; so I rule it out.

Motion moved :

"That the Madras Village Panchayats (Andhra Second Amendment) Bill, 1955 be taken into consideration at once."

The motion was carried.

Mr. Speaker : The House will now adjourn and meet again at 11 a.m. to-morrow, the 6th December 1955.

The House then adjourned.